



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


నేడు ఆపరేషన్ కగార్‌పై వామపక్షాల సదస్సుకేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్‌ను, కర్రెగుట్టల్లో నరమేధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.


సంపుటి 08, సంచిక: 152 | శుక్రవారం | 02-05-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00




## శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానే

- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్

సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండా మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతీ కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో కూనంనేని మేడే జెండాను ఆవిష్కరించారు. చికాగో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానం కోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి తరువాయి 2లో

## ఆర్‌టిసి కార్మికుల్లారా... సమ్మెలోకి వెళ్లకండి



'శ్రామికుల శ్రమశక్తి, చమట చుక్కలే ప్రపంచ అభివృద్ధికి బాటలు వేశాయి. వారి త్యాగాలు మరవలేనివి. గత 139 ఏళ్ల క్రితం చికాగోలో ప్రపంచ కార్మికులరా ఏకంకండి.... పోరాడితే పోయేది ఏమి లేదు.... బానిస సంకెళ్ళు తప్ప.... అన్న కారల్ మార్క్స్ పిలుపుతో మొదలైన కార్మికోద్యమం ప్రపంచ వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసింది.
– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సింగరేణి, ఆర్‌టిసి, విద్యుత్, అసంఘటిత కార్మికుల సంక్షేమమే ధ్యేయం
- రాష్ట్ర ఏర్పాటులో వారిపాత్ర మరువలేనిది
- త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను గడచిన పదేళ్ళలో ఓ కుటుంబం విధ్వంసం చేసింది
- మేడే ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటన
- కార్మికులకు అవార్డుల అందజేత

ప్రజాపక్షం/హైదరాబాద్

"ఆర్‌టిసి కార్మికులారా సమ్మె ఆలోచన వీడండి. ఇప్పుడిప్పుడే సంస్థ లాభాల బాట పట్టింది. ఇది మీ సంస్థ... దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే. పంతాలు, పట్టింపులకు పోవద్దు. సమస్యలుంటే మంత్రితో చర్చించాలి. ఆర్‌టిసికి వస్తున్న ఆదాయం మీ కోసం ఖర్చు చేస్తాం. అది ఎలా చేయాలో మీరే చెప్పండి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. సమ్మెపై మరోసారి ఆలోచన చేయండి. మాయ ఉచ్చులో పడొద్దు." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రవీంద్ర భారతిలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కనీస వేతనాల బోర్డు ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథులు విచ్చేశారు. మంత్రులు తరువాయి 2లో



## హక్కులు కాలరాస్తే కార్మికలోకం ఊరుకోదు

కేంద్రాన్ని హెచ్చరించిన చాడ వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి కాలరాస్తే కార్మిక లోకం చూస్తూ ఊరుకోదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 139వ మేడే దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్‌లో ఎఐటియుసి ఆధ్వర్యంలో రైల్వే హమాలీ సంఘం ఏర్పాటు చేసిన ఎఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రైల్వే గేట్ నుంచి సుభాష్‌నగర్, మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, కూరగాయల మార్కెట్, కమాన్ చౌరస్తా నుంచి బద్దం ఎల్లారెడ్డి భవన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో చాడ వెంకట్‌రెడ్డి బైక్ నడుపుతూ కార్మికులను ఉత్సాహపరిచారు. కూరగాయల మార్కెట్ వద్ద గల ఉల్లిగడ్డల హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను చాడ ఆవిష్కరించారు. బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన పతాకాన్ని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య ఆవిష్కరించారు. సిమెంట్ గోదాం, ఫర్టిలైజర్ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మేడే బహిరంగ సభకు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్‌రెడ్డి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కార్మిక హక్కులను హరించడానికి కుటిల ప్రయత్నం చేస్తోందని, కార్మిక సంస్కరణల పేరుతో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ కల్పించిన తరువాయి 2లో

## కేంద్ర మంత్రులతో కమిటీ నియమించాలి

- దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేముందు రాజకీయ పార్టీలు, ఆయా రాష్ట్రాలు, పౌర సంఘాలతో చర్చించాలి
- ఉన్నతస్థాయి అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేయాలి
- జనగణన ప్రక్రియ పూర్తిచేసేందుకు ఏడాది సరిపోతుంది
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



ప్రజాపక్షం/హైదరాబాద్

జనగణనలో కులగణన చేపట్టే విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టబోయే ముందు రాజకీయ పార్టీలు, ఆయా రాష్ట్రాలు, పౌర సంఘాలతో చర్చించేందుకు కేంద్ర మంత్రులతో తరువాయి 2లో

## ప్రతిపక్షాల ఉద్యమం వల్లే...

- కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన
- జనగణన సేకరణకు, వ్యవస్థాగతమైన సంస్కరణలకు కాల పరిమితి విధించాలి
- గడువులోపే గణాంకాలు పూర్తిచేయాలి : డి.రాజా



**న్యూఢిల్లీ:** దేశంలో ప్రతిపక్షాలు చేసిన స్థిరమైన రాజకీయ ఉద్యమం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన చేసిందని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ప్రధాన కార్యదర్శి డి.రాజా పేర్కొన్నారు. జనాభా గణాంకాల సేకరణకు, వ్యవస్థాగతమైన సంస్కరణలకు ప్రభుత్వం తప్పనిసరిగా ఒక ఖచ్చితమైన కాలపరిమితిని విధించి ఆ గడువులోపే గణాంకాల సేకరణ పూర్తిచేయాలని గురువారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో డి.రాజా డిమాండ్ చేశారు. రాజకీయ సంకల్పం, చిత్తశుద్ధి, నిష్కపటంతో కులగణనపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు మోదీ ప్రభుత్వంపైనే ఉందనీ, సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్య గణాంకాల వ్యవస్థకోసం, సమాన ప్రాతినిధ్యంకోసం భారత కమ్యూనిస్టుపార్టీ తన పోరాటాలను ఉద్ధృతం చేసి ముందుకు తీసుకువెళ్ళడాన్ని కొనసాగిస్తుందని డి.రాజా పేర్కొన్నారు. "దేశంలో కుల ప్రాతిపదికపై జనాభా లెక్కల సేకరణ చేపట్టాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌కు కట్టుబడి అగ్రభాగాన నిలబడి పోరాడుతున్న భారతకమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రతిపక్ష శక్తుల కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన చేసిందని సిపిఐ భావిస్తున్నది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య, దేశంలో రోజురోజుకూ ప్రజలనుండి పెరగుతున్న ఒత్తిడి, ప్రగతిశీలరాజకీయపార్టీల తరువాయి 2లో

## 5వ తేదీ నుంచి 28 మండలాల్లో భూభారతి చట్టం అమలు

- నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి
- 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి
- భూ సమస్యలపై 11, 630 దరఖాస్తుల స్వీకరణ
- మార్పునకు నాంది 'భూ భారతి' : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



" భూభారతిని విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళుతున్నాం. భూ భారతికి అనూహ్య స్పందన వస్తోంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేశాం. మొత్తం 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం. భూ సమస్యలపై 11,630 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 5వ తేదీ నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించాం. 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేను పాల్గొన్నాను. మార్పునకు నాంది భూ భారతి" అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. రెవెన్యూ శాఖ తరువాయి 12లో




## ఉద్రిక్తతలు వద్దు వెనక్కు తగ్గండి

భారత్–పాకిస్థాన్‌లకు అమెరికా విజ్ఞప్తి



**వాషింగ్టన్ :** నియంత్రణ రేఖవద్ద ఉద్రిక్తతలకు పాల్పడవద్దని భారత్–పాకిస్థాన్ దేశాలకు అమెరికా ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల దాడి తర్వాత భారత్ చర్యలు, అందుకు ధీటుగా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రతీకార చర్యలకు, సరిహద్దుల్లో కాల్పుల కవ్వింపులకు పాల్పడుతూ ఉండటంతో సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని అమెరికా ప్రభుత్వం కోరింది. గడచిన వారం రోజులుగా పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతూ భారత్ సైన్యాన్ని కవ్విస్తున్నది. అమెరికా విదేశాంగమంత్రి మార్కో రుబియో టెలిఫోన్ ద్వారా పాకిస్థాన్ విదేశాంగమంత్రితో మంతనాలు జరిపారు. ఉద్రిక్తతలకు దూరంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని కోరారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని చంపిన ఘటనలో పాకిస్థాన్ తరువాయి 2లో




## పాలమూరు ప్రాజెక్టులను వేగిరపరుస్తాం

- అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తిచేస్తాం
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తిచేస్తామని రాష్ట్ర నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పర్యాటకశాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రధానభాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంపుహౌస్, ప్యాకేజీ–2 ఓపెన్‌కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ లిఫ్టు–1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఏదుల రిజర్వాయర్, స్టేజ్–2 కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంపుహౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని వేగవంతంగా చేయడానికి, సమస్యల పరిష్కారం అవాంతరాలను తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS


## ధాకాలో కార్మికుల మే డే ర్యాలీ

**ధాకా :** బంగ్లాదేశ్‌లో గురువారంనాడు మే డే సందర్భంగా వేలాదిమంది కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజధాని ధాకాలోని నయాపల్టన్ వద్ద ర్యాలీ చేశారు. వేతనాలు పెంచాలని, హక్కులు కాపాడాలని, ధరలకు అనుగుణంగా వేతనాలు ఉండాలని కోరారు. 12 డిమాండ్లు పరిష్కరించాలని తాత్కాలిక ప్రభుత్వాన్ని కోరారు. జతియతబది శ్రామిక దళ్ సంస్థ ''వర్కర్స్ ర్యాలీ'' పేరుతో ఈ మహాప్రదర్శన నిర్వహించింది. మధ్యాహ్నం 2.10 గంటలకు హోలీ ఖురాన్ పఠనం ద్వారా ఈ ర్యాలీ ప్రారంభమైంది.



జతియతబది శ్రామిక దళ్ సంస్థ అధ్యక్షుడు అన్వర్ హుస్సేన్ ఈ ర్యాలీకి నాయకత్వం వహించారు.

# అమెరికా-ఉక్రేన్ మధ్య ఖనిజవనరుల ఒప్పందం




### ప్రపంచ అవసరాలన్నీ ఇక ఉక్రేన్ ఎగుమతులతోనే...?

**వాషింగ్టన్ :** అమెరికా–ఉక్రేన్ మధ్య కీలకమైన ఖనిజ వనరుల ఒప్పందం కుదిరింది! ప్రపంచంలో అత్యంత అరుదైన కీలకమైన ముడిఖనిజ వనరులు ఐదూశాతం మేరకు తమదేశంలోనే ఉన్నాయని ఉక్రేన్ అంచనావేసింది. కొత్తతరం ఎలక్ట్రానిక్ వాహనాల తయారీకి అవసరమైన కీలక ముడిపదార్థాలన్నీ ఉక్రేన్ భూగర్భంలోనే ఉన్నాయి. అందువల్ల ప్రపంచదేశాలకు సరఫరా అయ్యే కొత్త తరం వాహనాలకు, వాటి తయారీ కంపెనీలకు ఉక్రేన్ దేశమే పెద్ద దిక్కుగా మారనున్నది. దీంతో ఉక్రేన్ సంపన్న దేశంగా ఎదగనున్నది. ఈ ఒప్పందం కోసం అమెరికా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నది.వీటితోపాటు అల్యూమినియం, సహజవాయువు, గ్రాఫైట్‌లు అత్యధికంగా తవ్వితీస్తారు. సరిగ్గా రెండు నెలలక్రితం జెలెన్‌స్కీ అమెరికా పర్యటన చేసినప్పుడు ఈ ఒప్పందం జరగాల్సి ఉండగా ట్రంప్–జెలెన్‌స్కీమధ్య ''అరుపులాట'' కారణంగాఆయన ఒప్పందంపై సంతకం చేయకుండా మధ్యలోనే బయటకు వచ్చేశారు. ఇప్పుడు రెండు నెలల తర్వాత అటూఇటూగా అదే సమయంలో మళ్ళీ ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.50:50 లాభాల ప్రాతిపదికపై ఈ ఒప్పందం కుదిరింది. దీనికోసమే యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. ఈ ఒప్పందంతో అమెరికా కంపెనీలకు చేతినిండా లాభాలు దొరుకుతాయి. టైటానియం, జిర్కోనియం, గ్రాఫైట్ వంటి అత్యంత విలువైన ఖనిజవనరులు ఉక్రేన్ భూభాగంలో అపారంగాఉన్నాయి. ఈ ఒప్పందంలో ఏడు ముఖ్యాంశాలు ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం ఖనిజ వనరులకోసం ఉమ్మడి అన్వేషణ చేస్తారు. ఉక్రేన్ అభివృద్ధికి పెట్టుబడులను ప్రవహింపజేస్తారు. ఉక్రేన్‌లో శాంతికి అమెరికా కృషి చేస్తుంది. అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్, ఉక్రేన్ తరపున ఆ దేశ మొదటి ఉప ప్రధానమంత్రి యులియా సిర్దెంకోలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ విషయం చెప్పారు. పుతిన్‌పట్ల అమెరికా కఠిన వైఖరి అనుసరించాలి, అతలాకుతలమైన ఉక్రేన్‌కు ఏదైనా సహాయం చేయాలి, పాత అప్పులు గురించి అడగకూడదు వంటి అంశాలు ఈ ముసాయిదాలో ఉన్నాయి. ఉక్రేన్ పునర్నిర్మాణంవల్ల రష్యాకు సహాయం చేసినవారెవ్వరూ లాభపడకూడదనే నిబంధన కూడా ఉంది. ఉక్రేన్‌తో కొత్త చమురు, గ్యాస్ ఉమ్మబడి ఒప్పందాలు, ఖనిజ వనరుల లబ్ధి అమెరికా పొందినాగానీ యాజమాన్యం మాత్రం ఉక్రేన్ కిందే ఉండాలన్న నిబంధన జెలెన్‌స్కీ విధించారు.ఈ ఒప్పందంవల్ల యూరోపియన్ యూనియన్‌లో చేరాలన్న ఉక్రేన్ దీర్ఘకాలిక కలకు ఎంతమాత్రం ఆటంకం కూడా రాదు. ఒప్పందాన్ని అంగీకరిస్తే ఉక్రేన్‌కు యూరోపియన్ యూనియన్‌లో చేరేందుకు సమస్యలు వస్తాయని తొలుత భయపడింది. అదే విధంగా ఈ ఒప్పందం ప్రకారం పది సంవత్సరాలపాటు లాభాలను ఉక్రేన్‌లోనే తిరిగి పెట్టుబడుటుగా పెట్టి పునర్నిర్మాణానికి దోహదపడాల్సి ఉంటుంది. యుద్ధంలో మునిగి అతలాకుతలమవుతున్న ఆ దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఉన్న విలువైన, అతి కీలకమైన ఖనిజవనరులపై అమెరికాకు అధికారాలు లభిస్తాయి. బ్రిటన్ మీడియా ఈ విషయం వెల్లడించింది. ఈ ఒప్పందానికి సబంధించిన ముసాయిదా ఒప్పంద పత్రాలు తమ చేతికి వచ్చాయని, ఐతే తాము తుది ఒప్పంద పత్రాలను చూడలేదని మీడియా పేర్కొంది. ఉక్రేన్‌తో ఒప్పందం కోసం అమెరికా ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తున్నది. మూడు సంవత్సరాలుగా జరుగుతున్న యుద్ధవల్ల నేలమట్టమైన ఉక్రేన్‌లో తిరిగి పెట్టుబడులు సంపాదించుకోవడానికి ఖర్చులు గడుపుకోవడానికి ఈ ఒప్పందం సహాయకారిగా ఉంటుందని జెలెన్‌స్కీ భావిస్తున్నారు. కాగా యుద్ధ సమయంలో ఉక్రేన్‌కు అమెరికా అందించిందని చెబుతున్న 350 బిలియన్ డాలర్ల సహాయాన్ని తమకు తిరిగి చెల్లించాలని ట్రంప్‌పెట్టినషరతునుఉక్రేన్‌తిరస్కరించింది.గతంలో అలాంటి షరతులేవీ అమెరికా విధించలేదని జెలెన్‌స్కీ చెప్పారు.

### వనరుల ఒప్పందంతో ఉక్రేన్‌కు మహర్దశ,శాంతి?

అమెరికాతో ఖనిన వనరల ఒప్పందం చేసుకోవడం ద్వారా తమ దేశంలో కొంతలోకొంత శాంతి లభిస్తుందనీ, దేశ పునర్నిర్మాణనాకి పెట్టుబడులు సమకూరుతాయని ఉక్రేన్ ఆశాభావంతో ఉంది. ఐతేఈముసాయిదా ఒప్పందం ప్రకారం రష్యాపట్ల కఠిన వైఖరి అనుసరించాలని ఉక్రేన్ కోరింది. దీనిని ట్రంప్ ఎంతవరకూ నెరవేరుస్తారన్నది ప్రధానాంశం. మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అనే నినాదానికి కట్టుబడిన ట్రంప్ అమెరికా కంపెనీల ఆర్థిక ప్రయోజనాలకే ఎక్కువ విలువ ఇస్తారని, తమకు మేలు చేస్తారని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గట్టి ఆశాభావంతో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నఐదూశాతం కీలక ఖనిజ వనరులు ఉక్రేన్‌లోనే ఉన్నాయి. వీటిల్లో ప్రధానంగా 19,000 మిలియన్ టన్నుల గ్రాఫైట్ నిల్వలు ఉక్రేన్ భూభాగంలోనే ఉన్నాయి. ఈ ఖనిజ వనరులను గనుక ఎగుమతి చేసుకుంటే ఉక్రేన్‌కు లాభాలే లాభాలు వస్తాయి. లాభాల పంటతో ఆ దేశం అనతికాలంలోనే ప్రపంచంలో అత్యున్నత ఐదు సంపన్నదేశాలలో ఒకటిగా ఎదిగే అవకాశాలు ఉంటాయి. కొన్ని లక్షల బిలియన్ డాలర్ల విలువైన ఖనిజ వనరులు ఉక్రేన్‌లో ఉండటంతో ఈ ఒప్పందం ద్వారా అమెరికా ఆ ప్రాంతాన్ని తన వశం చేసుకుంది. ఈ ఒప్పందం రెండు దేశాలమధ్యా ఒక కీలకమైలురాయి వంటిదని ఉక్రేన్ విదేశాంగమంత్రి ఆండ్రీ సైబిహా వ్యాఖ్యానించారు. ఉక్రేన్–అమెరికా మధ్య ఆర్థిక భాగస్వామ్యం ఎంతో ఆహ్వానించదగిన పరిణామమని బ్రిటన్ ప్రధానమంత్రి కీవ్ స్టార్మర్ అన్నారు.

## దక్షిణకొరియా తాత్కాలిక అధ్యక్షుడు హాన్ డక్ సూ రాజీనామా



**సియోల్ :** దక్షిణ కొరియా ప్రధాన మంత్రి, ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు హాన్ డక్ సూ (70) గురువారంనాడు అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. జూన్ మూడవ తేదీన దక్షిణ కొరియాలో అధ్యక్ష పదవికిఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఆయ న రాజీనామా చేశారు. 40 సంవత్సరాలపాటు బహిరంగ రాజకీయ జీవితంలో ఉన్న సూ ఎన్నికల్లో ఆయన కూడా అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేస్తారని భావిస్తున్నారు. ''దేశంలో అధికార సంక్షోభం ఏర్పడింది, ఈ సమస్య పరిష్కారానికి నా వంతు కృషి నేను చేస్తాను, చేయగలిగినదంతా నేను చేస్తా ను, అది నా విధి, కర్తవ్యం'' అని సూ చెప్పారు. ఒకవేళ నిజంగా ఆయన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటే ఈ నెల నాలుగో తేదీనాటికి అధికారిక లాంఛనాలన్నీ పూర్తిచేసుకుని ఎన్నికల బరిలోకి దిగవలిసి ఉంటుంది. ఇప్పుడు ఆయన స్థానంలో దేశ ఉపాధ్యక్షుడు ఛోయ్ సాంగ్ మోక్ అధ్యక్ష బాధ్యతలు చేపడతారని భావిస్తున్నారు. గత ఏడాది డిసెంబరులో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ దేశంలో ప్రతిపక్షాలను వేధింపులకు గురిచేయాలనే ఉద్దేశంతో ఆకస్మికంగా మార్షల్ లా ప్రకటన చేశారు. ఆ తర్వాత వెనక్కు తగ్గి కొద్దిగంటలకే ఆ నిర్ణయం వెనక్కు తీసుకున్నారు. కానీ ఆయన ఈ చర్య ద్వారా దేశద్రోహ నేరానికి పాల్పడ్డారంటూ యూన్ సుక్ యోల్‌ను పార్లమెంటు అభిశంసన తీర్మానం ద్వారా అధ్యక్ష పదవినుండి తొలగించింది. ఆ తర్వాత ఆయన అరెస్టయ్యారు. ప్రస్తుతం కోర్టు విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో జూన్‌లో దక్షిణకొరియాలో ఎన్నికలు జరుగుతున్నాయి.

## జూన్‌లో పాలస్తినాకు ఫ్రాన్స్, సౌదీ అరేబియా గుర్తింపు

**లండన్ :** పాలస్తినాను ఒక దేశంగా గుర్తించేందుకు సంబంధించి బ్రిటన్, ఫ్రాన్స్, సౌదీ అరేబియా దేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈ చర్చలు ఒక కొలిక్కి వస్తే రాబోయే జూన్ నెలలో పాలస్తినాకు ఒక దేశంగా ఆ మూడు దేశాలు గుర్తింపు ఇస్తాయి. బ్రిటన్ విదేశాంగమంత్రి డేవిడ్ లమ్మీని ఉటంకిస్తూ ద గార్డియన్ పత్రిక ఈ విషయం ప్రకటించింది. బ్రిటన్ ఎగువసభ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లోరి ఇంటర్నేషనల్ సెలక్ట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, డేవిడ్ లమ్మీ ఈ విషయం చెప్పారు. ఫ్రెంచ్ విదేశాంగమంత్రి జీన్ నోయల్ బారెట్ ఏప్రిల్ నెలారంభంలో మాట్లాడుతూ, జూన్ నెలలో న్యూయార్క్‌లో ఫ్రాన్స్,సౌదీఅరేబియా దేశాలు పాలస్తినాను గుర్తించే విషయంపై చర్చలు జరుపుతుతాయన్నారు. ఈ పరిణామం పాలస్తినాలో ప్రస్తుత ఉన్న పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, కొంత మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయని డేవిడ్ లమ్మీ హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో చెప్పారు. ఇటీవల కొన్ని యూరప్ దేశాలు పాలస్తినాను ఒక దేశంగా గుర్తింపు ఇచ్చినప్పటికీ కూడా అంతర్జాతీయస్థాయిలో ఎలాంటి ప్రభావం కలగలేదని, పాలస్తినాకు ఎలాంటి మేలూ జరగలేదని ఆయన అన్నారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పాలస్తినాకు 135 మిలియన్ డాలర్లు సహాయంగా ఇస్తున్నట్లు ఏప్రిల్ నెలాఖరులో బ్రిటన్ విదేశాంగమంత్రి ప్రకటించింది.

## రేపు వరల్డ్ సోషలిస్టుల ఆన్‌లైన్ మేడే ర్యాలీ

**వాషింగ్టన్ :** కార్మికుల అంతర్జాతీయ పర్వదినం మే డే పురస్కరించుకుని వరల్డ్ సోషలిస్టులు మే మూడో తేదీన అంటే శనివారం నాడు ఆన్‌లైన్ ద్వారా మహా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ ఫోర్త్ ఇంటర్నేషనల్, వరల్డ్ సోషలిస్ట్ వెబ్‌సైట్‌లు సంయుక్తంగా ఈ వార్షిక మే డే ఆన్‌లైన్ మహా ప్రదర్శన నిర్వహిస్తున్నాయి. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు, నియంతృత్వానికి, ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరినీ ఏకం చేయడం కోసం శనివారంనాడు ఈ మహా ప్రదర్శనను ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేశారు. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడుగా తిరిగి పదవిని అధిష్టించడంతో ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో పెద్ద సంక్షోభం ప్రారంభమైంది. ఫాసిస్టు ఎజెండాను చాలా శరవేగంగా ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నాడు.ప్రపంచ దేశాలలో ఖనిజ వనరులను దోచుకునేందుకు అన్వేషణ ఉద్ధృతం చేశాడు. వ్యాపారపోటీ పెరిగింది. ఇది ఆర్థిక సంక్షోభ పరిస్థితులకు దారితీస్తున్నది. ట్రంప్, వారి తైనాతీయు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు, వ్యవస్థలను కూలదోస్తున్నారు.యుద్ధాలకుఆజ్యం పోస్తున్నారు, వలస ప్రజలపై దాడులను ప్రోత్సహిస్తున్నారు, గాజాలో సామూహిక ఊచకోతను ప్రతిఘటిస్తున్న విద్యార్థులను వెన్నులో వణుకుపుట్టేవిధంగా అణచివేతకు గురిచేస్తున్నారు, మహ్మద్ ఖలీల్, మహ్మద్ తాళ్, రుమేసా ఓజ్‌టుర్క్ వంటి విద్యార్థి నాయకులు అమెరికాలో ఉండి వారి విధానాలను వ్యతిరేకిస్తుంటే, వారిని బలవంతంగా స్వదేశాలకు పంపేస్తామని బెదిరిస్తున్నారు. వారిని దారుణంగా అణచివేతకు గురిచేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన ప్రదర్శనకు తావు లేకుండా హక్కులను హరించివేస్తున్నారు. ఎలాన్‌మస్క్ వంటి సంపన్న అండతో సామ్రాజ్యవాదులు తమ ఆటలు కొనసాగించడానికి దురాక్రమణ చర్యలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు, అసమానతలను పెంచిపోషిస్తున్నారు. ట్రంప్ విధానాల కారణంగా ప్రపంచ పెట్టుబడిదారీ దేశాలలో నియంతృత్వ పోకడలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పాలకులు అసంతృప్తి పెరుగుతుంటే అణచివేత చర్యలతో స్పందిస్తున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితులలో అంతర్జాతీయ కార్మికవర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యుద్ధాలకు, అణచివేతలకు, అసమానతలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులు తక్షణం ఐక్యం కావాల్సిన ఆవశ్యకత వచ్చింది. అంతర్జాతీయస్థాయిలో పెట్టుబడిదారీవ్యవస్థపై కార్మికలోకం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. సామ్రాజ్యవాద హింసకు అంతం పలకాల్సిన ఆవశ్యకత ఉంది.



## బిసి కులగణనకు చట్టరూపం కల్పించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇప్పటికే అసెంబ్లీలో ఆమోదం పొందిన బిసి కులగణనకు చట్టరూపం కల్పించాలని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్డ్‌లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని, అఖిల పక్షంతో ప్రధానమంత్రిని కలిసి, ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రివర్గం జనాభా లెక్కలతో పాటు బిసి కులాల గణన చేయాలని నిర్ణయించడాన్ని ఆహ్వానిస్తున్నామని నిరంజన్ అన్నారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని బిసి కమిషన్ కార్యాలయంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి, మొత్తం జనాభాలో 56.36 శాతం బిసిలు ఉన్నట్టు నిర్ధారించడం జరిగిందన్నారు. తదనుగుణంగా బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తూ మార్చి 17న అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదం పొందడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ బిల్లులు చట్టరూపం దాల్చటానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉన్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్‌లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలనే ఉద్దేశంతో జనవరి 2024 నుండి గ్రామ పంచాయితీ ఎన్నికలు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు నిర్వహించలేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల ద్వారా 1,12,15,134 కుటుంబాలను సర్వే చేయడం జరిగిందన్నారు.

## ఎర్ర జెండానే (మొదటి పేజీ తరువాయి)

అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెనక్కు తగ్గండి
(మొదటి పేజీ తరువాయి)

సైన్యానికి ప్రమేయం ఉందని, వారి ప్రోద్బలంతోనే ఉగ్రవాదులు దాడులకు తెగబడ్డారని భారతదేశం చేసిన ఆరోపణను పాకిస్థాన్ తిరస్కరించింది. అందుకు తగిన సాక్ష్యాధారాలు లేవని వాదించింది. అదేవిధంగా పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌తో మాటల సందర్భంగా ఈ ఘటనను ఖండించాలని మార్కో రుబియో కోరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సిసిఎస్ సమావేశం అనంతరం పాకిస్థాన్‌పై దాడి చేయడానికి త్రివిధ దళాలకు పూర్తిస్వేచ్ఛ ఇచ్చిన కొద్ది సేపటికి పాకిస్థాన్ సమాచారశాఖామంత్రి ఒక ప్రకటన చేస్తూ రాబోయే 24 లేదా 36 గంటల్లో భారతదేశం పాకిస్థాన్‌పై యుద్ధం ప్రకటించే అవకాశాలున్నాయని ప్రకటించిన నేపథ్యంలో మార్కో రుబియో రెండు దేశాలూ సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## కమిటీ నియమించాలి
(మొదటి పేజీ తరువాయి)

ఒక కమిటీని నియమించాలని, అలాగే ఉన్నత స్థాయిలో అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని,అందరీ అభిప్రాయాలను, సూచనలను స్వీకరించాలని తెలిపారు. ఏడాదిలోపు జనగణన ప్రక్రియను పూర్తి చేసేందుకు గడువు సరిపోతుందని చెప్పారు. జన గణనలో కులగణన చేపట్టేందుకు కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని,ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్, జుబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జన గణనలో కులగణన చేపట్టాలని, రిజర్వేషన్ల 50 శాతం పరిమితిని తొలగించాలని శాసనసభలో రెండు తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించామని,ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసి సంఘాలతో కలిసి ధర్నా నిర్వహించామని, దీనికి తోడు కులగణన చేపట్టాలని ప్రధానప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రలో డిమాండ్ చేశారని, ఈ ఒత్తిళ్ల మేరకే ప్రధాని మోదీ తలొగ్గి కులగణనపై నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కులగణన చేసేందుకు కేంద్రం అంగీకరించిందని, ఈ విషయంలో ముందుగా రాహుల్‌గాంధీకి అభినందనలు చెప్పాలని, ఆయన కులగణన కోరుతూ వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్రను చేపట్టారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలోనికి వస్తే కులగణన చేపడుతామని రాహుల్ హామీనిచ్చారని, ప్రధానప్రతిపక్ష పార్టీగా కులగణన విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారని గుర్తు చేశారు. కులగణన సమాజానికి ఎక్స్‌రేలాంటిదని రాహుల్ గాంధీ అన్నారన్నారు.

### రాష్ట్రాలతో కేంద్రం కలిసి పనిచేయాలి

కులగణన విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ విషయంలో స్పష్టమైన మార్గ దర్శకాలు రూపొందించాలన్నారు. కులగణన పూర్తయితే కేంద్రం చేం చేస్తుందో కూడా స్పష్టం చేయాలన్నారు. ఒబిసిలలో రాష్ట్రాల వారిగా వేర్వేరు కేటగిరీలుగా ఉన్నందున, కుల గణన విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కేంద్రానికి సిఎం సూచించారు. కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రంలో 8 పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించామని, ఎన్యు మరేటర్ నుంచి సిఎస్ వరకు పలు సార్లు సమీక్షించామని, రాజకీయ పార్టీలు, బిసి, ప్రజా సంఘాల సలహాలు తీసుకున్నామని, శాసనసభలో కూడా చర్చించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.కులగణనలోరాజకీయపార్టీల ప్రమేయం లేకుండా చేశామన్నారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచామన్నారు.



### కేంద్రం ఆహ్వానిస్తే వెళ్తాం....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుభవాలను పంచుకునేందుకు కేంద్రం తమను ఆహ్వానించినా, లేదా కేంద్ర ప్రతినిధులు ఇక్కడికి వచ్చినా, 'తెలంగాణ కుల గణన' విధివిధానాలను వివరిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ అనుభవాలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి బేషజాలు లేవని చెప్పారు. కేంద్రం ఏ ఉద్దేశాలతో, ఏ కారణాలతో కులగణన నిర్ణయం తీసుకున్నప్పటికీ అంతిమంగా బలహీనవర్గాలకు అన్ని రంగాలల్లో ఉపాధి అవకాశాలు, న్యాయం జరగాలన్నదనే తమ ఆకాంక్ష అని సిఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలను అమలు చేసేందుకు ఎవరితోనైనా కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి చూపించిందన్నారు.

### మోదీ ఎవరిని అనుకరిస్తున్నారో ఆ పిల్లలకు తెలువదు ..

ప్రధాని మోదీ ఎవరిని అనుకరిస్తున్నారో, ఏం చేస్తున్నారో కూడా తెలియకుండా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిల్లులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్(కేంద్ర మంత్రులు) గల్లీలో ఏదేదో మాట్లాడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన కుల గణనను కేంద్రం అనుకరించడం, తమ సూచనలను, సలహాలను ప్రధాని మోదీ అమలు చేయడం పట్ల రాష్ట్ర బిజెపి నాయకులలో అసూయ, అసంతృప్తి కనిపిస్తోందని, తమ విధానాలను మోదీ అనుసరిస్తున్నారనే బాధ వారిలో ఉన్నదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కులగణన ఎందుకు చేపట్టలేదని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో కులగణన ఎందుకు గుర్తుకు రాలేదని బిజెపిని సిఎం రేవంత్ నిలదీశారు. బిజెపి తమ సంకీర్ణ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలంటే కులగణన చేసి తీరాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి కోసమే తమపైన విమర్శలు చేస్తున్నారన్నారు. బిజెపికి 400 పార్లమెంట్ సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేవారని, రిజర్వేషన్లను రద్ద య్యేవని, కులగణన చేపట్టే పరిస్థితి కూడా ఉండేది కాదన్నారు. ఈ విషయాన్ని తాము ప్రజలలో తీసుకెళ్లామని, అందుకే బిజెపి సీట్లు తగ్గాయని, దీంతో కులగణన చేపట్టాల్సిన పరిస్థితి నెల కొన్నదని సిఎం అన్నారు.

### చర్చలే సమస్యకు పరిష్కార మార్గం :

ఏ సమస్యకైనా చర్చలే పరిష్కార మార్గమని, ఈ విధానాన్నే తాము పాటిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. హింసకు తాము వ్యతిరేకమన్నారు. మావోయిస్టుల అంశంపై సిఎం పై విధంగా స్పందించారు. మహాత్మా గాంధీ శాంతియుత పద్ధతిలోనే విజయాన్ని సాధించారని, అందుకే హిరోషిమాలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయనను జపానీయులు పూజిస్తున్నారని చెప్పారు. గాంధీ తరహాలోనే అనుకున్నది సాధించే వరకు రాహుల్ గాంధీ వదిలిపెట్టబోరని, ఏదో ఒక రోజు ఆయన అనుకున్నదానిని అందరూ పాటించాల్సిందేనని, ఇందుకు కులగణన ఒక్క ఉదాహరణ అని సిఎం అన్నారు.

## ప్రతిపక్షాల ఉద్యమం వల్లే...
(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలో ప్రజాశ్రేణులు సమీకృతమై చేసిన స్థిరమైన పోరాటాలకు స్పష్టమైన ప్రతిస్పందన. భారతదేశ సామాజిక వాస్తవాలను ప్రతిబింబించేందుకు శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టాలని భారతకమ్యూనిస్టుపార్టీ ఎప్పటినుండో చాలా స్థిరంగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ వచ్చింది. బీహార్‌లో బిజెపి చేసిన దాడులనుండి కులగణనను సర్వేను రక్షించడానికి సిపిఐ అగ్రభాగాన నిలబడింది, తెలంగాణరాష్ట్రంలో కూడా ఇదేవిధంగా కులగణన చేపట్టడానికి సిపిఐ బలమైన మద్దతు ఇచ్చింది. ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీలలో ఈ సర్వే నివేదికలను ఆమోదించడంలో, ప్రజలపక్షాన నిలబడి పోరాటం చేయడంలో సిపిఐ బలమైన మద్ధతుదారుగా తనవంతు పాత్ర పోషించింది. ఈ కీలకమైన సమస్యపై దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలో సిపిఐ ఎంతో క్రియాశీలపాత్ర వహించింది. అదేసమయంలో, నిర్ణీత ప్రకారం 2021లో చేపట్టవలసిన జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను క్షమించరాని రీతిలో జాప్యం చేయడంపట్ల కూడా భారత కమ్యూనిస్టుపార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గడచిన నాలుగు సంవత్సరాలుగా విధాన నిర్ణయాలు చేయడంలో కాలం చెల్లిన గణాంకాలనే ఉపయోగించారు. అందువల్ల ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఈ గణాంకాల సేకరణకు ఒక నిర్ణీ కాలపరిధిని, ఒక గడువును అనివార్యంగా ప్రకటించారు. అదేవిధంగా రిజర్వేషన్లపై ఏకపక్షంగా విధించిన యాభైశాతం పరిమితిని కూడా వెంటనే తొలగించాలనిభారత కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నది. వ్యవస్థాగతమైన ఆటంకాలను పరిష్కరించకుండా, ప్రభుత్వరంగ వ్యవస్థలో ఉద్యోగ నియామకాలకు తిరిగి ప్రాణం పోయకుండా కులగణన చేయడంవల్ల సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలనే లక్ష్యాన్ని సాధించడం కష్టం అని సిపిఐ స్పష్టం చేస్తున్నది'' అని డి.రాజా తన ప్రకటనలో పేర్కొన్నారు.

## వేగిర పరుస్తాం
(మొదటి పేజీ తరువాయి)

తొలగించడానికి తామూ ప్రాజెక్టులను సందర్శించినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తిచేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈప్రాజెక్టుల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈనాలుగు ప్రాజెక్టులన్నింటిని సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31వరకు అన్నివిధాలుగా వందశాతం పనులను పూర్తిచేయడానికి ఆదిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులోభాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టిఎంసిలనీటిని నింపడానికి ఆరునెలల సమయం పెట్టుకొని, ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకొని ప్రణాళికబద్దంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తిలిఫ్టు ఇరిగేషన్‌స్కీం మొదటిలిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండుమూడునెలల్లో మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టంచేశారు. మంత్రులవెంట ఎంపి మల్లురవి, రాష్ట్రప్రణాళికసంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డినారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్, ఇంజనీరింగ్‌శాఖ అధికారులు ఉన్నారు.

## సమ్మెలోకి వెళ్లకండి
(మొదటి పేజీ తరువాయి)

జనక్ ప్రసాద్ అధ్యక్షతన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌ఎలు రాజ్ ఠాకూర్, కాలే యాదయ్య, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణు గోపాల్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్, అసంఘటిత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి పాత్ర మరవలేనిదని పేర్కొన్నారు. అనేక మంది త్యాగాలతో సాధించుకున్న ఈ తెలంగాణను గడిచిన 10 ఏళ్లలో 4 గురితో కూడిన ఓ కుటుంబం పూర్తిగా విధ్వంసం చేసిందని విమర్శించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల ఊబిలో కి రాష్ట్రాన్ని నెట్టిశారని, ఇంతా అప్పు చేసినా రాష్ట్రంలో ఒక్కరూ బాగుపడింది లేదన్నారు. జరిగి న విధ్వంసాన్ని సరి చేసుకుంటూ ముందుకు పోతున్నామని చెప్పారు. సింగరేణి సంస్థ నుండి ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా కార్మికుల అభివృద్ధి కి ప్రత్యేక కృషి చేసిన కార్మికులు, కార్మిక నాయకులకు శ్రమ శక్తి అవార్డులు, ఉత్తమ యాజమాన్య అవార్డులు సిఎం అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కమీషనర్ ఎం. దాన కిషోర్, సంయుక్త కార్మిక కమీషనర్ జి. సునీత గోపాల్ దాస్, కార్మిక శాఖ అధికారులు, వివిధ కార్మిక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## చూస్తూ ఊరుకోదు
(మొదటి పేజీ తరువాయి)

హక్కులను చట్టాలను మార్చే కుట్రలు చేస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడానికి నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మికుల పనిదినాలు పెంచుతూ కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తూ కార్మికులకు కనీస వేతనాల చట్టం గ్రాడివిటీ చట్టంతో పాటు ఈ దేశంలోని కార్మిక వర్గ సామాజిక భద్రత, ఉద్యోగ భద్రతను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికులందరూ నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో ఎఐటియుసి అనుబంధ రైల్వే హమాలీ సంఘం అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి ప్రభాకర్, రవీందర్, బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెల్దండి దామోదర్, ఉల్లిగడ్డల హమాలీ సంఘం అధ్యక్షుడు నర్సింహులు, కొమురయ్య, సిమెంట్ గోదాం ఫర్టిలైజర్ హమాలీ సంఘం అధ్యక్షుడు జంగా తిరుపతి, నన్నవేన కొమురయ్య, కదారి బీరయ్య, మామిడిపెల్లి శంకర్, ఆకుల లచ్చన్న, ప్రకాశం గంజ్ ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, కాల్వ రాయమల్లు తదితరులున్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయండి

సిఎస్ రామకృష్ణా రావును మర్యాదపూర్వకంగా కలిసిన 'ట్రెసా'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను తిరిగి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వంగ రవీందర్‌రెడ్డి నేతృత్వంలో ట్రెసా ప్రతినిధి బృందం నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షుడు కె.నిరంజన్‌రావు, కార్యదర్శి వాణిరెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బి.సుధాకర్,కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అరుణ పతాకాల రెపరెపలు

ఘనంగా మేడే ఉత్సవాలు






**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా అరుణ పతాకాలు రెపరెపలాడాయి. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్మిక, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ జెండాలను ఎగురవేసి సంబురాలు చేసుకున్నారు. ఎఐటియుసి, సిఐటియు తదితర వామపక్ష పార్టీల అనుబంధ కార్మిక సంఘాలతో పాటు ఐఎన్‌టియుసి, టిఎన్‌టియుసి, బిఆర్‌ఎస్‌కెవి అనుబంధ సంఘాలు పండుగ వాతావరణంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎక్కడికక్కడ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించుకున్నారు. మేడే జిందాబాద్.. కార్మిక ఐక్యత వర్థిలాలి నినాదాల్లో రాష్ట్రమంతా మారుమోగింది. కార్మిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్మికులు, కార్మిక నాయకులకు శ్రమశక్తి అవార్డులు, ఉత్తమ యాజమాన్య అవార్డులు అందచేశారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యూసుఫ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. రాంకోఠిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ నిర్వహించారు. అదేవిధంగా సిఐటియు ఆధర్యంలో ఆర్‌టిసి ఎక్స్‌రోడ్‌లోని ఎంబి భవన్‌లో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అరుణ పతాకాన్ని ఎగురవేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ భవన్‌లో బిఆర్‌ఎస్‌కెవి జెండాను శాసనమండలి ప్రతిపక్షనాయకుడు మధుసూధనాచారి ఎగురవేశారు. హిమాయత్‌గనగర్‌లోని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ టూరిజం కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాంబశివరెడ్డి, సబు రాజమౌళిలు జెండాను అవిష్కరించారు. ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల ఆధర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. జిహెచ్‌ఎంసి, జలమండలిలో ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు కామ్రేడ్ పశ్య కన్నమ్మకు ఘననివాళులు



* హాజరైన సిపిఐ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్.సత్యం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** స్వాతంత్ర్య సమర యోధురాలు, కమ్యూనిస్టు, మహిళా సమాఖ్య నాయకురాలు కామ్రేడ్ పశ్య కన్నమ్మకు సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులు ఘననివాళులు అర్పించారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో గురువారం జరిగిన పశ్య కన్నమ్మ అంత్యక్రియలల్లో సిపిఐ రాష్ట్ర, జాతీయ నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్‌సి, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, మేడ్చల్ మల్కాజ్‌గిరి కార్యదర్శి డి.జి.సాయిలుగౌడ్, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు జాతీయ కార్యదర్శి డాక్టర్. రజిని, సి.ఆర్. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య, సెల్ఫ్ రాష్ట్ర సలహాదారు పరుచూరి జమున, ఎపి మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన, తెలంగాణ సాయుధ పోరాట అమరుడు, పశ్య కన్నమ్మ సోదరుడు దొంతిరెడ్డి శంభిరెడ్డి సతీమణి తిరుపతమ్మ, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సంధ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజయ్య, కొమురయ్య, ఉపేందర్ (భువనగిరి జిల్లా)లు పాల్గొని విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ధాలుగా పేద వర్గాలకు న్యాయం చేసేందుకు కన్నమ్మ ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్ర జెండా ప్రాధాన్యత ఉన్నదంటే పశ్య కన్నమ్మ లాంటి వారి త్యాగాలు, పోరాటాలు కారణమని పేర్కొన్నారు.

ఆమె సేవలు ఎంతో విలువైనవని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు. పశ్య కన్నమ్మ కుటుంబానికి సిపిఐ నేత వి.రాంనర్సింహారావు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు.

# మేడే స్ఫూర్తితో శ్రమదోపిడీపై ఉద్యమించాలి

కార్మికవర్గం బిజెపికి గుణపాఠం చెప్పాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా మేడే





**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించి, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడీ కట్టబెడుతున్నారని, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు. కార్మికులు ఉద్యమించకుండా కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను కాలరాశారని అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ శక్తుల శ్రమ దోపిడీని అరికట్టేందుకు కార్మికవర్గం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బాషబోయినసంతోష్, కొట్టేపాక రవి, కండే నర్సయ్య పాల్గొన్నారు.

**కార్మికవర్గం బిజెపికి గుణపాఠం చెప్పాలి**

**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం వరంగల్ తమ్మెర భవన్‌లో ఘనంగా మేడే సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడీ కట్టబెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్మియా, సిపిఐ జిల్లా నాయకులు దండు లక్ష్మ ణ్, జి.భద్రి, సంగి ఎలేందర్, లాయాదెల్ల శరత్ పాల్గొన్నారు.

**ఎఐటియుసి ఆధ్వర్యంలో...** మే డే స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు పనాసప్రసాద్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఎఐటియుసి అనుబంధ సిమెంట్ ఐరన్‌షాప్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో 80 ఫీట్ల రోడ్డు, హంటర్ రోడ్డు, అండర్ బ్రిడ్జి, బీట్ బజార్, బట్టుపల్లి రోడ్డు సెంటర్లలో మేడే దినోత్సవం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పనాస ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిలిపివేయాలని లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎఐటియుసి నాయకులు నగేష్, గబ్బెట వెంకన్న, సంజీవ, రమేష్, నరసింహాచారి, సోమయ్య, చంద్రమౌళి, విజయ్, రవి, సుధాకర్, రాకేష్ పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సిపిఐ కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** చికాగో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ మే డే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ విధానాల వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అరుణ పతాకాన్ని ఎమ్మెల్సీ సత్యం ఎగురవేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో చిందిన రక్తం ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలకు నాందిపలికిందని, అనేక కార్మిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కార్మికులు ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పనిభద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని, కనీస వేతనాలకు నోచుకోక వారు దుర్భర జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరస్వామి, బొల్లుగిరి నరసింహ, పట్టణ కార్యదర్శి గదేపాక రమేష్, నాయకులు కెఎస్.రెడ్డి, విశ్వానాధుల లెనిన్, ముండ్ల ముత్యాలు, నీతి యాదగిరి, మదర్, యూసుఫ్ దొన్నకొండ వెంకన్న, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాపాడేది ఎర్రజెండా మాత్రమే



సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ :** కార్మికుల హక్కులను కాపాడేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు.

గురువారం మేడే సందర్భంగా చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెంలో నిర్వహించిన మేడే వేడుకల్లో వారు మాట్లాడారు. దీనికి ముందు పన్నెండు వందల మంది కార్మికులతో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రానికి ముందే సిపిఐ, అనుబంధ సంఘం ఎఐటియుసి ఆధ్వర్యాన కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. నేడు కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోర్టులుగా విభజించి అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులంతా ఏకమై ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య, నాయకులు రేమిడాల రాజు, చేపూరు కొండలు, నారాయణ సాయి బాలిలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ జనాభాలో కుల గణనను చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో పలువురు బిసి ప్రముఖులు, నేతలు సిఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో గురువారం రేవంత్ రెడ్డిని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు డాక్టర్ కె.కేశవరావు, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, ఎం.అంజన్‌కుమార్ యాదవ్, మధుయాష్కీ గౌడ్, కాంగ్రెస్ బిసి ఎంపిలు, ఎంఎల్‌ఎలు, కార్పొరేషన్ చైర్మన్లు, బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ డాక్టర్ చిరంజీవులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పలు బిసి సంఘాల నేతలు సిఎంకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కులగణన విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేసే వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.




## కార్మికవర్గానికి తీవ్ర అన్యాయం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. యూసఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసే 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ యూసఫ్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ మోడీ ప్రభుత్వ తిరోగమన విధానాలతో కార్మికుల హక్కులు, రక్షణను హరించడంతో పాటు వారి గౌరవాన్ని కించపర్చుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారంఎఐటియుసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే డే' ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం వద్ద ఎండి.యూసఫ్ అరుణపతాకాన్ని ఆవిష్కరించి కార్మికుల ప్రదర్శనను జండా ఊపి ప్రారంభించారు. హిమాయత్‌నగర్, హైదర్ గూడా మీదుగా రామ్ కోట్ షాలిమార్ ఫంక్షన్ హాల్ వరకు కార్మికుల ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం అక్కడ ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎండి యూసఫ్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని గౌరవించడానికి, న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల కోసం వారి పోరాటాలను స్మరించుకోవడం, కార్మికుల హక్కుల పోరాటానికి చిహ్నంగా 'మే డే' జరుపుకుంటామని గుర్తుచేశారు. బడా కార్పొరేట్ సంస్థల హద్దులేని దోపిడీని సులభతరం చేసేందుకు కార్మికులు తమరక్తం చిందించి సాధించుకున్న హక్కులను తగ్గించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈనెల 20న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, సమ్మెను విజయవంతం చేయాలని యూసఫ్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రేమ్‌పావని, కార్యదర్శులు ఎన్.కరుణ కుమారి, మారగోని ప్రవీణ్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటయ్య, నేతలు ఎం.లక్ష్మి, ఎ. బిక్షపతి యాదవ్, రమేష్, రాజమౌళి, కొంరెల్లి బాబు, సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చర్చలకు ఎప్పుడు పిలిచినా వస్తాం

ఆర్‌టిసి సమ్మెపై సిఎం స్పందనకు కృతజ్ఞతలు

సమ్మెకు ఇంకా ఆరురోజుల సమయం ఉంది

టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే రోజున ముఖ్యమంత్యిర రేవంత్ రెడ్డి ఆర్‌టిసి కార్మికులు చేపట్టబోయే సమ్మె పట్ల స్పందించినందుకు టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడటానికి ఎప్పుడు పిలిచినా తాము వస్తామని, ఆయనతో చర్చించి, తమ సమస్యలు పరిష్కరించుకోవాడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సమ్మె చేపట్టేందుకు నిర్ణయించిన తేదీకి ఇంకా ఆరు రోజుల సమయం ఉందని, ఈ గడువులోగ సిఎం సూచించిన విధంగా తాము ప్రభుత్వంతో చర్చలు జరపడానికి జెఎసి సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి సూచించిన అంశాలను క్షుణ్ణంగా చర్చించడానికి అవకాశం కల్పించాలని ఈదురు వెంకన్న కోరారు. హైదరాబాద్ అజామాబాద్ పరిశ్రామిక వాడలోని ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో గురువారం జెఎసి కో ఛైర్మన్ కె. హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కన్వీనర్ ఎం.డి. మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరిలతో కలిసి ఈదురు వెంకన్న మాట్లాడారు.

**సమ్మె ఇప్పటికిప్పుడు ఆలోచనకాదు**

తాము ఇప్పటికిప్పుడు ఆలోచన చేసి సమ్మె చేద్దామని నోటీసు ఇవ్వలేదని ముఖ్యమంత్రి గుర్తించాలని ఈదురు వెంకన్న అన్నారు. గత ఏడు నెలల నుండి పలుమార్లు రవాణా శాఖమంత్రిని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, ప్రభుత్వ పెద్దలందరిని కలిసి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి ముందుకు రాకపోవడంతోనే విధిలేని పరిస్థితిలో సమ్మె నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని ఈదురు వెంకన్న స్పష్టం చేశారు. తమ సమ్మె డిమాండ్‌లలో ఆర్థిక అంశాలు లేని సమస్యలు 90 శాతం ఉన్నాయని, వాటిని కూడా బేరీజు చేసుకుని చర్చించినప్పుడే అన్ని విషయాలు స్పష్టంగా అర్థం అవుతాయని తెలిపారు. ఎందుకంటే అధికారులు తప్పుడు నివేదికల ద్వారా సిఎంకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, కాబట్టి తాము వాస్తవాలను సిఎంకు చెప్పే అవకాశం తమకు ఎవరూ ఇవ్వడం లేదని, కాబట్టి దయచేసి ఆ వాతావరణం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు.

**కార్మిక సంఘాలపై ఆంక్షల ఎత్తివేత లేకపోవడం బాధాకరం**

ముఖ్యమంత్రి కార్మిక దినోత్సవం రోజు ఆర్‌టిసి కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తారని కొండంత ఆశతో ఎదురు చూశామని, కానీ ఆ అంశాన్ని ప్రస్తావించకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. గతంలో స్వయంగా ముఖ్యమంత్రినే ఆర్‌టిసిలో సంఘాలు ఉండాలని, ఆ సంఘాలతో కార్మికులకు ఏమైనా సమస్యలు ఎదురైతే సామరస్యంగా ఆర్‌టిసి అధికారులతో మాట్లాడుకుని పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆ మాట చెప్పకపోవడం అందరికీ అసంతృప్తికి గురి చేసిందన్నారు.

**రాజకీయ పార్టీలు ఉసిగొలిపితే.. ఉద్యమాలు చేస్తున్నామనడం బాధాకరం**

ఎవరో ప్రేరేపిస్తే ఏవో రాజకీయ పార్టీలు ఉసిగొలిపితే తాము ఉద్యమాలు చేస్తున్నమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం తాము చాలా బాధపడుతున్నామని ఈదురు వెంకన్న తెలిపారు. తమ వెనుక ఎవరూ లేరూ, తాము కేవలం తమ ఆర్‌టిసి కార్మికుల ఆక్రందనలను చూసి నిత్యం అనుభవిస్తున్న ఇబ్బందులను డిపోలలో అధికారులు చేస్తున్న వేధింపులు, అధిక పని భారాలు మోయలేక అనారోగ్యాలతో కార్మికులు చనిపోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. వారు పడుతున్న నాన అవస్థలను దృష్టిలో పెట్టుకొని, వారి నుండి వచ్చిన ఆలోచనల మేరకే తాము సమ్మె వైపుకు వెళ్తున్నామని ఈ.వెంకన్న స్పష్టం చేశారు.

**ఆంక్షలతో డిపోలలో మాయమైన ప్రశాంత వాతావరణం**

ఆర్‌టిసిలో కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించడంతో డిపోలలో ప్రశాంత వాతావరణం లేదని, కార్మికులంతా అధిక పనిపారాలతో 14 గంటలు 16 గంటలు 18 గంటలు పని చేయిస్తూ, వారిని నడ్డి విరిచే పరిస్థితులు డిపోల అధికారులు చేస్తున్నారన్నారు. కనీసం పండుగలు వచ్చిన పబ్బం వచ్చిన కుటుంబ సభ్యులు చచ్చిపోయిన ఒక్కరోజు లీవ్ కూడా ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. 16,000 మంది ఆర్‌టిసిలో ఈ 10 సంవత్సరాల కాలంలో పదవీవిరమణ చేస్తే, ఒక్క నియమాకం కూడా చేపట్టలేదన్నారు.

ఆ భారం అంతా ఉన్న వాళ్ళ మీద వేసి కార్మికుల అనారోగ్యాలకు గురికావడానికి యజమాన్యం కారణమని విమర్శించారు. వేధింపులు, పనిభారాలు, బాధలు భరించలేక ఆ బాధల నుంచి వచ్చిందే ఈ సమ్మె నోటీసు అన్నారు. కార్మికుల ఇబ్బందులను ముఖ్యమంత్రి అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
మూసాపేట్ సర్కిల్-23, జిహెచ్ఎంసి. GHMC
NIT No.05/GHMC/MPT/EE/2025-26 టెండర్ నోటీసు
పని పేరు: సివిల్ పని (5), అంచనా విలువ / ఇసివి: రూ.39.65లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం: 02.05.2025న ఉ.10.30గం.ల నుండి 06.05.2025న ఉ.10.40గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా: శ్రీ ఇ.యు.రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ సర్కిల్-23, సెల్: 9849994029. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ డివిజన్-23.
DIPR R.O. No. : 1177-PP/CL/ADVT/1/2025-26, Date: 01-05-2025

ప్రజాపక్షం
శుక్రవారం, మే 02

## కెనడా : లిబరల్స్ విజయం వెనుక...

ఏప్రిల్ 28న జరిగిన కెనడా సార్వత్రిక ఎన్నికల్లో పాలక లిబరల్ పార్టీకి తిరిగి అధికారం కట్టబెట్టటం ద్వారా కెనడియన్‌లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు పరోక్షంగా చెంపపెట్టు పెట్టారు. కెనడా ఎన్నిలకు ట్రంప్‌కు ఏమిటి సంబంధం అని సందేహం తలెత్తవచ్చు. ట్రంప్ జనవరి 20 న అధికారం చేబట్టగానే కెనడా గూర్చి ఏమన్నారో గుర్తు చేసుకోవటం అవసరం. ''కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటాం. అది ఆ ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది'' అన్నారు. అదే సమయంలో అమెరికాలోకి వలస ప్రజల ప్రవేశానికి, స్మగ్లింగ్‌కు కెనడా అడ్డాగా మారిందన్నారు. కెనడాను శిక్షించే విధంగా కెనడా నుంచి దిగుమతి సుంకాలను ఇబ్బేడు ముబ్బేడు చేశారు. నాటి ప్రధాని జస్టిస్ ట్రూడో ఏ మాత్రం జంకకుండా ట్రంప్‌ను చర్యకు ప్రతి చర్యలతో ఢీ కొన్నారు. అది లిబరల్ పార్టీ విజయావకాశాలను మెరుగుపరిచింది. పాలక లిబరల్ పార్టీ 168 సీట్లు గెలుపొందగా కన్సర్వేటివ్ పార్టీకి 144 సీట్లు లభించాయి. బిక్యుకు 23 సీట్లు, రద్దయిన పార్లమెంటులో 24సీట్లున్న సిక్కుల పార్టీ ఎన్‌డిపికి కేవలం 7 సీట్లు దక్కాయి. గ్రీన్స్ ఒక సీటులో గెలిచారు. 343 మంది సభ్యులుగల పార్లమెంటులో లిబరల్ పార్టీకి కనీస మెజారిటీకి 4సీట్లు తగ్గాయి. ఏమైనా, ప్రస్తుత ప్రధాని మార్క్ కార్నీ సునాయాసంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నారు. సిక్కు తీవ్రవాది జగ్‌మీత్ సింగ్ పార్టీ ఎన్‌డిపి చిత్తుగా ఓడిపోవటం కెనడాకేగాక భారతదేశానికి కూడా పెద్ద ఉపశమనం.

లిబరల్ పార్టీ ఓటమి ఖాయమనుకున్న రాజకీయ పరిస్థితిలో ప్రజాభిప్రాయంలో ఇంత మార్పు ఎలా సాధ్యమైంది అన్నది ప్రశ్న. మితవాద నాయకుడు పీర్రీ పోయ్‌లీవ్రీకిది గట్టి ఎదురుదెబ్బ. ఆర్థిక వ్యవస్థలో క్షీణింపు, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ప్రధాని ట్రూడో మార్చినెలలో రాజీనామా చేశారు. ట్రూడో స్థానంలో రాజకీయాలకు కొత్త అయిన ఆర్థికవేత్త, ఉన్నతాధికారి మార్క్ కార్నీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ట్రంప్ కెనడా వ్యతిరేక ప్రకటనలు – కెనడియన్‌లలో జాతీయవాదం, దేశభక్తి, ఐక్యంగా ఎదుర్కోవాలన్న భావాన్ని ఉద్దీపింపజేశాయి. ట్రూడో ట్రంప్‌ను ఎదిరించిన తీరు ఈ ఐక్యతను పటిష్టం చేసింది. ఇది ఆయన వారసుని ఎన్నికల విజయానికి గట్టి పునాదిగా పనిచేసింది. అమెరికాకు దక్షిణ పొరుగుగా ఉన్న కెనడా సంపన్న జి7 దేశాల గ్రూపులో భాగస్వామి. అనేక అమెరికన్ బహుళజాతి కంపెనీలు కెనడాలో తమ పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పి, అక్కడ ఉత్పత్తి చేసిన ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేస్తూ లాభాలు గడిస్తుంటాయి. అంతేగాక శ్రామిక ప్రజలు పెద్దసంఖ్యలో అమెరికా వ్యవసాయ క్షేత్రాలు, భవన నిర్మాణాలు, గృహసేవలు, వగైరాల్లో పనులు చేస్తూ సులభంగా సరిహద్దుకు అటుఇటు ప్రయాణాలు సాగిస్తుంటారు. ట్రంప్ మొదటి టరం అధ్యక్ష పదవీకాలంలో సరిహద్దును మూసివేస్తూ కొంత దూరం గోడ కట్టించారు. ఇప్పుడు దాన్ని పూర్తి చేయాలని తలపెట్టారు. కెనడాతో వాణిజ్యలోటు తగ్గించుకునే తొలి చర్యగా దిగుమతి సుంకాలు భారీగా పెంచారు. కెనడా కూడా ప్రతిచర్య తీసుకుంది. కెనడాలో ఎన్నికల ప్రచారకాలంలో కూడా ట్రంప్ కెనడాను అమెరికాలో కలుపుకునే ప్రకటనలు చేశారు. కెనడాకు ట్రంప్ డూప్లికేట్‌గా పరిగణించబడిన మితవాది పోయ్‌లీవ్రీ పార్టీని ఈ నేపథ్యంలో తిరస్కరించారు.

ఇప్పుడు ఏమి జరగబోతుంది? అమెరికా, భారత్‌లతో కెనడా సంబంధాలు మెరుగుపడతాయా? కెనడాలో అనేక తరాలుగా సిక్కులు స్థిరపడ్డారు. ఖలిస్థానీ తీవ్రవాదులు కూడా వారిలో ఉన్నారు. సిక్కులకు రాజకీయ ప్రభావం కూడా ఉంది. ట్రూడో వారిపై ఆధారపడినందుకే భారత ప్రభుత్వంతో వైరం తెచ్చుకున్నారు. కెనడా పౌరుడైన ఒక సిక్కు తీవ్రవాది హత్య విషయంలో భారత ఇంటెలిజెన్స్ హస్తముందన్న అక్కడి సిక్కు నాయకుల ఆరోపణను ప్రధాని ట్రూడో పునశ్చరణ చేయటంతో భారత్–కెనడా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ తప్పును దిద్దుకునేందుకు ట్రూడో ప్రయత్నించినా అప్పటికే ఆలస్యమైంది. ఎన్నికల ఫలితాలు రాగానే ప్రధాని నరేంద్ర మోదీ కెనడా ప్రధాని కార్నీకి ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. త్వరలో కలుసుకుందామన్నారు. జూన్‌లో జి7 సమావేశానికి కెనడా ఆతిథ్యమిస్తున్నది. దానికి భారత్‌ను కెనడా ఆహ్వానించి విభేదాల పరిష్కారానికి, సంబంధాల మెరుగుదలకు బాట వేయవచ్చు. అలాగే సుంకాలతో దాడిచేస్తున్న ట్రంప్ విధానం స్వదేశంలో కూడా తీవ్ర నిరసనకు గురవుతున్నది. చైనా, కెనడా, మెక్సికోలతో సుంకాలపై చర్చలకు ట్రంప్ సిద్ధంగా ఉన్నారు. బెదిరించి లొంగదీసుకునే ట్రంప్ విధానం బెడిసికొడుతున్నందున, కెనడా ప్రధాని కూడా ట్రంప్‌తో సంభాషణలతో సంబంధాల మెరుగుదలకు ప్రయత్నించవచ్చు.

# వచ్చే ఎన్నికలకు రేవంత్ 'మాస్టర్ ప్లాన్'!



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

''ఎన్నికలకు ఆరు నెలల ముందు మా ప్రభుత్వం గురించి ప్రజల్లో చర్చ జరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమల్లో లేవు. వీటిపైనే వచ్చే ఎన్నికల్లో చర్చ జరుగుతుంది''అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మీడియాకు చెప్పారు. ''రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అనర్థాలకు మాజీ సిఎం కెసిఆరే కారణమని, తెలంగాణ రాష్ట్ర ఖజానా మొత్తాన్ని లూటీ చేసి ఇప్పుడు తమపై నిందలు వేస్తున్నార''ని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. నిజంగానే కెసిఆర్ హయాంలో పదేళ్ల విధ్వంసాన్ని సరిచేయడానికే రేవంత్‌కు ఏడాది పట్టింది. పథకాల ప్లానింగ్‌కు ఏడాదిన్నర సరిపోయింది. ఇక వాటి అమలుపై పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలనుకుంటున్నారు.

కెసిఆర్ పార్టీ పూర్తిగా సోషల్ మీడియాపై ఆధారపడుతున్నట్లుగా బిఆర్‌ఎస్ రజతోత్సవ వేళ జరిగిన సభలో మాటల్ని బట్టి అర్థమవుతోంది. ప్రజలతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాక, వాటిని పునరుద్ధరించడం అంత సులభం కాదు. ప్రజలపట్ల నిజమైన ప్రేమ చూపాలి. ప్రజలకోసం తాము పనిచేస్తున్నట్టుగా రుజువు చేసుకోవాలి. చేసిన తప్పులకు క్షమాపణలు చెప్పుకోవాలి. వాటిని మళ్ళీ చేయబోమన్న హామీ ఇవ్వగలగాలి. నిజాయితీగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. అటువంటిదేమీ కెసిఆర్, కెటిఆర్ లో కనిపించడం లేదు.

''తప్పులు లేకుండా ముందుకు సాగలేరు. తప్పులు చేయడం తప్పనిసరి. తప్పుల నుంచి నేర్చుకోకుండా ప్రజలకు సరైన డైరెక్షన్ ఇవ్వలేం''అని మావో అన్నాడు. కెసిఆర్, ఆయన కుటుంబం చేసిన తప్పులు అన్నీ, ఇన్నీ కావు.

తెలంగాణ మొత్తాన్ని 'ఫార్మ్ హౌజ్ సంస్కృతి'తో బంధించారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే కాదు. ఈ నడమంత్రపు విలాస సంస్కృతి జిల్లాలకూ ఎగబాకింది. బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా, నాయకులుగా పనిచేసిన, చేస్తున్న వారందరికీ ఎక్కడో ఒక చోట ఫార్మ్ హౌజ్‌లు ఉన్నట్టు ఆరోపణలున్నాయి. అంతగా వారందరికీ సంపద వచ్చి పడింది. ఏ తప్పూ చేయలేదని కెసిఆర్, కెటిఆర్ వాదన. తెలంగాణను సుభిక్ష రాష్ట్రంగా మార్చి పారేశామని అంటున్నారు. రేవంత్ రెడ్డి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నట్టు వారి ఆరోపణ.

కాగా ''కెసిఆర్ ఫార్మ్ హౌజ్‌లో ఉంటూనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 చేశారు. దేశానికి దిక్సూచిగా మార్చారు. ప్రజలు అడగని పథకాలను అమలు చేశారు. దమ్ముంటే సిఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేసి, ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలి. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని అత్యవసరంగా శిక్షించాలని ప్రజలు భావిస్తున్నారు'' అని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఏప్రిల్ 30న ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఎన్నికలు ఇప్పటికిప్పుడు జరగాలి. కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఆయన ఫార్మ్ హౌజ్ నుంచే పరిపాలిస్తారు తప్పేమిటి' అని నిరంజన్ రెడ్డి ప్రకటన సారాంశం. ఆయన ప్రకటనకు ప్రజలు కన్విన్స్ అవుతారా? అనే ప్రశ్న తలెత్తుతుంది.

'తాము మళ్ళీ అధికారంలోకి వచ్చినా దొరల పాలనే' చేస్తామని బాహాటంగా రొమ్ము విరుచుకొని మాట్లాడుతున్నారంటే తెలంగాణ ప్రజల పట్ల వాళ్లకున్న ద్వేషం, ఆగ్రహం, చులకన భావం ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేయవచ్చు. కెసిఆర్‌ను ఓడించి ప్రజలు తప్పు చేశారనో, ఏమి కోల్పోయారో వాళ్ళకిప్పుడు అర్థమవుతున్నదనో కెసిఆర్, కెటిఆర్ వ్యాఖ్యలకు నిరంజన్ రెడ్డి పత్రికా ప్రకటన కొనసాగింపుగా భావించాలి. ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి వైఖరి కనిపించదు. తెలంగాణకే ప్రత్యేకం. ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌కు రాకుండా ప్రగతి భవన్ పేరిట నిర్మించుకున్న 'గడీ' నుంచి అయినా, ఫార్మ్ హౌజ్ నుంచి అయినా పరిపాలించగలిగిన ధైర్యం కెసిఆర్‌కు మాత్రమే ఉన్నది. ప్రజలతో సంబంధాలు లేకుండా 'కటాఫ్ ఏరియా'కు వెళ్ళిపోయినా ఆయన తప్ప మరొకరు తెలంగాణకు దిక్కు లేరని చేస్తున్న ప్రచారం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పైగా బిఆర్‌ఎస్‌లో ఉంటేనో, ఆ పార్టీకి మద్దతిస్తేనో తెలంగాణ మనుషులని, ఆ పార్టీకి మద్దతివ్వని వ్యక్తులెవరైనా వారు 'తెలంగాణ ద్రోహులు', 'చంద్రబాబు బానిసలు' అని ఈ మధ్య కొందరు నకిలీ విశ్లేషకులు బిఆర్‌ఎస్ పక్షాన వకాల్తా పుచ్చుకొని చెండాడుతున్నారు. కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి రాకూడదని కోరుకునే వారంతా తెలంగాణకు చెందిన వారు కాదని బల్లగుద్ది వాదిస్తున్నారు. ఇలాంటి వాళ్ళ పట్ల బిఆర్‌ఎస్ నాయకత్వం అప్రమత్తంగా లేకపోతే జరిగే నష్టం గురించి చెప్పడం అనవసరం.

కెసిఆర్ లాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గట్టి 'పంచ్'లు విసురుతున్నారు. అందులో భాగంగానే ''కెసిఆర్ వలె లాంచింగ్, క్లోజింగ్, షోపుటప్ పథకాలు మా ప్రభుత్వంలో ఉండవు'' అని సిఎం అన్నారు. కెసిఆర్ హయాంలో డబుల్ బెడ్ రూమ్, దళితబంధు సహా పెక్కు కార్యక్రమాలు అట్టహాసంగా ప్రకటించడం, తర్వాత వాటిని అటకెక్కించడం ప్రజలకు తెలుసు.



''రేవంత్ చెప్పింది చేస్తాడనే నమ్మకం ప్రజల్లో కలిగిస్తా. నన్ను నమ్ముకున్నోళ్లను ఎన్నడూ మర్చిపోను. అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పా. ఆయన ఓపిగ్గా నన్నే నమ్ముకుని ఉన్నాడు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి వచ్చింది. అద్దంకి దయాకర్‌లాగా ఓపిగ్గా ఉంటే నాకూ బాధ్యత ఉంటుంది. అలా కాకుండా బయట ఎక్కడయినా స్వీపింగ్ రిమార్కులు చేస్తే నాకెలాంటి బాధ్యత లేదు.''

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అనర్థాలకు మాజీ సిఎం కెసిఆరే కారణమని, తెలంగాణ రాష్ట్ర ఖజానా మొత్తాన్ని లూటీ చేసిన ఆయన ఇప్పుడు తమపై నిందలు వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కెసిఆర్ చేసిన విధ్వంసాన్ని సరిదిద్దడానికి తమకు ఏడాదికి పైగా పట్టిందన్నారు. ఏడాదిన్నర కాలం పథకాలను ప్రణాళిక చేసుకోవడానికి సరిపోయిందని ఇక వాటి అమలుపై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని చెప్పారు.. తాను కక్ష సాధింపు చర్యలకు దిగబోనని స్పష్టం చేశారు. కెటిఆర్ మీద కేసు.. ఫోన్ ట్యాపింగ్ తదితర కేసులన్నింటిపైనా విచారణ చట్ట పరిధిలోనే జరుగుతుందన్నారు. తాను చట్ట ప్రచారమే పని చేస్తానని, కెసిఆర్‌లాగా చట్టాన్ని అతిక్రమించి అరెస్టులు చేయించబోనని చెప్పారు. బిఆర్‌ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చిన ప్రజలు..తమకూ పదేళ్లు ఇస్తారని అన్నారు.

'తిన్నామా.. పడుకున్నామా..తెల్లారిందా..'అనే ధోరణి కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో కనిపిస్తున్నది. 'ప్రభుత్వం మనదే కదా' అనే భావనతోనే ఉన్నారు కానీ మరలా తాము గెలవవలసి ఉందని, మెజారిటీ సీట్లు వస్తేనే తిరిగి అధికారంలోకి రాగలమని పలువురు ఎమ్మెల్యేలు అనుకోవడం లేదు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు భారమంతా రేవంత్ రెడ్డిదే అని అంటున్నట్టు సమాచారం అందుతోంది. 'ముఖ్యమంత్రిగా రేవంత్ అన్నీ చూసుకుంటారు' అనే వైఖరి ఎంత మాత్రం సబబు కాదు. రేవంత్ ప్రభుత్వం సుస్థిరంగా, పటిష్టంగా ఉండడానికి ఎమ్మెల్యేల సంపూర్ణ సహకారం సిఎంకు అవసరం. ఎమ్మెల్యేల మంచీ, చెడూ చూసుకునే బాధ్యత సిఎంపైన ఉన్నది. పలువురు అధికారపక్షం ఎమ్మెల్యేల పనితీరుపట్ల చాలాకాలంగా సిఎం అసంతృప్తిగా ఉన్నారు. సిఎల్‌పి సమావేశాల్లోనూ వాళ్ళ పనితీరు మార్చుకోవాలని, ప్రజల్లోనే ఉండాలని హితబోధ చేసినా ఎమ్మెల్యేలు ఖాతరు చేయడం లేదని పార్టీ వర్గాలలో వినిపిస్తోంది.

రేవంత్ రెడ్డి ఎన్నిసార్లు హితవు చెప్పినా చాలామంది పాత పద్ధతిని విడిచిపెట్టడం లేదు. నియోజకవర్గాల్లో తక్కువ సమయం గడుపుతూ,హైదరాబాద్‌లోనే మకాం వేయడం వల్ల పార్టీకి ఇప్పటికే చాలా డ్యామేజ్ అయిందని ఇంటెలిజెన్స్ అధికారవర్గాలు ముఖ్యమంత్రికి నివేదికలందించారని తెలుస్తోంది. బిఆర్‌ఎస్, బిజెపితో పోల్చితే సోషల్ మీడియాలో కాంగ్రెస్ చాలా వెనుకబడి ఉందన్న సంగతి కొత్తదేమీ కాదు. కొందరు మంత్రులు, నాయకులు ఎవరికివారే తమ సొంత ఇమేజ్‌ను పెంచుకునేందుకు సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. వాటిలో ఎక్కడా ప్రభుత్వ ప్రస్తావన కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావన కానీ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక మంత్రికి చెందిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పొరపాటున ఒక కార్యకర్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో జత పరచినందుకు సదరు మంత్రి, ఆ కార్యకర్తపై నిప్పులు చెరిగి అతన్ని తొలగించినట్లు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ప్రతి ఎమ్మెల్యే, మంత్రి పదవి ఆశించడం, మూడు నాలుగు సార్లు అదివరకే ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే సిఎం రేసులో ఉండడం ఆ పార్టీకి దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న సమస్య. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రు లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవికి సమర్థులని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి అంటున్నారు. రాజగోపాలరెడ్డి మంత్రిపదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. మంత్రివర్గ విస్తరణ జాప్యమవుతున్న కొద్దీ ఆయన అసహనం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరే సమయంలోనే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చినట్టు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి బలంగా వాదిస్తున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి కూడా అలాంటి వాదనే చేస్తున్నట్టు ప్రచారం.

మంత్రివర్గ విస్తరణపై పార్టీ హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. ఈ జాప్యానికి సిఎం రేవంత్ రెడ్డి కారణం కాదని తెలిసినా, ఆయనపై అసంతృప్తి, అలకలు ప్రదర్శించడానికి ఆశావహులు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నియోజక వర్గాల్లోనే ఉండి అవసరమైనప్పుడు మాత్రమే హైదరాబాద్‌కు రావాలని ఎవరూ ప్రత్యేకంగా కోరనవసరం లేదు. వారు ప్రజల్లోకి వెళితేనే పథకాలూ ప్రజల్లోకి వెళతాయి. ''ఎమ్మెల్యే అయ్యాక మనోడు, మందోడు అనేది ఉండదు'' అని సిఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 28న అన్నారు. ఆయన వ్యాఖ్యల్లో ఆవేదన ఉన్నది. కానీ కొందరు ఎమ్మెల్యేలు మినహా మెజారిటీ ఎమ్మెల్యేలు తమ 'ఫెర్ఫార్మెన్స్' మెరుగుపరచుకునే ప్రయత్నాలు చేయడం లేదని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు ఎవరు ఏం చేస్తున్నారో సిఎం రేవంత్ రెడ్డి దగ్గర పక్కా సమాచారం ఉంది. అలాంటి సమాచార వనరులు, గూఢచర్యం గురించిన మెళకువలు లేకపోతే కెసిఆర్ వంటి పర్వతాన్ని కూల్చిపారవేయడం ఆయనతో జరిగే పని కాదు.

# సింధు జలాల ఒప్పందం రద్దు... కొత్త చరిత్రకు శ్రీకారం

*'అహింస శక్తివంతమైన శస్త్రం, యుద్ధంతో శత్రువుని కాదు, శాంతితో మనిషిని గెలవాలి'.* — ఆచార్య వినోబా భావే

ఈ నెల 22న కాశ్మీర్‌లోని పహల్గాం బైసరన్ వాలీలో పాకిస్తాన్ ప్రేరేపిత టిఆర్‌ఎఫ్‌కు చెందిన ఉగ్రవాదులు 26 మంది అమాయక భారత పర్యాటకులను విచక్షణారహితంగా కాల్చి చంపిన హేయమైన చర్య పై భారత్ తీవ్రంగా స్పందించింది. దేశమంతటా ఆగ్రహ జ్వాలలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటన ఫలితంగా భారత ప్రభుత్వం 60 ఏళ్ల క్రితం పాకిస్థాన్‌తో కుదుర్చుకున్న సింధు జలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించింది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం జరిగింది. ఈ నిర్ణయంతో పాకిస్తాన్‌లో కలకలం రేగి వెన్నులో వణుకు పుట్టింది. 1960 నుండి పాకిస్తాన్ భారత్‌తో యుద్ధాలు చేసినప్పటికీ ఎంతో సంయమనంతో వ్యవహరించిన భారత్ ఇండస్ వాటర్ ట్రీటీని ఎప్పుడు భంగపరచలేదు. పాకిస్తాన్ ఈ విషయాన్ని మర్చిపోయి



విద్వేషపూరితంగా వ్యవహరించడం ద్వారా ఇప్పుడు భారీ మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒప్పందం పాకిస్తాన్ నెత్తిన పిడుగులు పడ్డ చందంగా మారింది. టెర్రరిస్టులను, ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన స్వయంకృతాపరాధ ఫలితంగా పాకిస్తాన్ తన జీవనాడులు తెగిపోయే ప్రమాదం కొని తెచ్చుకుంది.

**సింధు జలాల ఒప్పందం**

1947లో భారతదేశ విభజన తర్వాత ఇండస్ నదీ వ్యవస్థ భారత్ పాక్ మధ్య విభజింపబడింది. ఇది నేటి వివాదాలకు కారణమయ్యింది. ఇరిగేషన్ విధానాల్లో హెడ్ వర్క్స్ భారతదేశంలో ఉండగా కాల్వలు పాకిస్తాన్‌లో ఉన్నాయి. 1948లో స్టాండ్ స్టిల్ అగ్రిమెంట్ ముగిసిన తర్వాత మే 4, 1948లో ఇంటర్ డొమినియన్ ఒప్పందానికి దారితీసింది.

1951లో రెండు దేశాలు సింధు వ్యవస్థపై నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని ప్రపంచ బ్యాంకును కోరాయి. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంగా భారత్, పాక్ మధ్య సింధు జలాల ఒప్పందం జరిగింది. 1960 సెప్టెంబర్ 19న కరాచీలో ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయుబ్ ఖాన్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. ప్రపంచ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు W.A.B. ఇలిఫ్ కూడా పాల్గొన్నారు. ఇరుదేశాల మధ్య సద్భావన, స్నేహస్ఫూర్తితో నిర్ణయించి అంగీకరిస్తూ ముందు అవసరాలకు సహకార స్ఫూర్తితో పరిష్కరించుకోవడమే ధ్యేయంగా ఇరు ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందం అది.

**సింధూ జలాల వ్యవస్థ**

తూర్పు నదులైన సట్లెజ్, బియాస్, రావి నదుల పై భారతదేశానికి అనియంత్రిత వినియోగం కేటాయించింది. పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నదుల నీటి వినియోగంపై పాకిస్తాన్‌కు అపరిమిత హక్కులు ఉన్నప్పటికీ ఇండస్ వాటర్ ట్రీటీ (IWT) యొక్క అనుబంధం సి,డి ద్వారా భారత్‌కు వ్యవసాయ ఉపయోగాలకు రన్ ఆఫ్ ద రివర్ (నీటి నిలువ లేకుండా) జల విద్యుత్ ప్రాజెక్టులు నిర్మించడానికి అనుమతినిస్తుంది. సింధూ నది పాకిస్తాన్‌లో 47%, భారత్‌లో 39 శాతం, టిబెట్‌లో 8%, ఆఫ్ఘన్‌లో 6% గుండా ప్రవహించే అతి పొడవైన అంతర్జాతీయ నది. సింధూ నది వ్యవస్థ ద్వారా ప్రవహించే నీటిలో దాదాపు 70% పాకిస్తాన్ తాగునీటికి, వ్యవసాయానికి, గృహ అవసరాలకు ఇస్తుంది. 30% శాతం భారతదేశానికి లభిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత ఉదారమైన నీటి భాగస్వామ్య ఒప్పందం ఫలితంగా 70శాతం పాకిస్తాన్‌కు నీటి కేటాయింపుతో అసమాన జలాల భాగస్వామ్యం ఏర్పడింది. సింధు జలాల ఒప్పందం నుండి చట్టబద్ధంగా నిష్క్రమించే అవకాశం భారతదేశానికి ఉంది. VCLT (వియన్నా ఒప్పంద చట్టంపై సమావేశం–1969) ఆర్టికల్ 60 ఇతర పార్టీల ద్వారా ఏవైనా ముఖ్యమైన ఉల్లంఘనలు జరిగితే ఒప్పందం ఉపసంహరించుకోవడానికి, పునఃసమీక్షకు అనుమతిని ఇస్తుంది. సింధు జలాల ఒప్పందం నిష్క్రమణకు ఎటువంటి నిబంధన లేని, గడువు తేదీలేని, శాశ్వతమైన ఒప్పందం. ఒప్పందం అమలు, పునరుద్ధరణకు ఎటువంటి నిబంధన లేదు. పాకిస్తాన్ కు చట్టపరంగా వాదించే మార్గం కూడా లేదు.

**సిమ్లా ఒప్పందం**

1971 నాటి బంగ్లాదేశ్ యుద్ధంలో పాకిస్తాన్ భారత్ చేతిలో ఓడిన తర్వాత ఈ సంధి కుదిరింది. ఈ యుద్ధంలో తూర్పు పాకిస్తాన్ గా పిలవబడే విభాగం పాకిస్తాన్ నుండి వేరుపడి బంగ్లాదేశ్ గా ఏర్పడింది. భారత్–పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల కోసం సిమ్లా ఒప్పందంపై ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో 1972 జులై రెండున సిమ్లాలో సంతకం చేశా రు. ఈ ఒప్పందం 17 డిసెంబర్ 1971 నాటి కాల్పుల విరమణ రేఖను భారత్, పాక్ మధ్య(LOC) నియంత్రణ రేఖగా మార్చింది. ఐక్య రాజ్య సమితి చార్టర్ ప్రకారం ఒకరి ప్రాదేశిక స్వాతంత్రానికి, సమగ్రతకు వ్యతిరేకంగా మరొకరు పనిచేయరాదు. ఈ రేఖను ఇరువైపులా ఏకపక్షంగా మార్చకూడదని అంగీకరించబడింది. ద్వైపాక్షిక చర్చల ద్వారా శాంతియుతంగా విభేదాలు పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నాయి. పహల్గాం ఉగ్రవాద దాడుల తర్వాత భారత్ తీసుకున్న కఠినమైన నిర్ణయాలకు ప్రతిస్పందనగా పాకిస్తాన్ గురువారం 1972 సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసింది. పాక్ తన అసంబద్ధ నిర్ణయంతో తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకుంది.

**సవాళ్లు**

అణ్వాయుధ సున్నిత ప్రాంతాల్లో సమస్యలు తలెత్తవచ్చు. చైనా అఫ్ఘాన్ ల ప్రభావం కనబడుతుంది. ఏకపక్ష ఒప్పంద ఉపసంహరణల వల్ల అంతర్జాతీయంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంటుంది. కొత్త గా నిర్మిస్తున్న ఆనకట్టలు, జల విద్యుత్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రభావం చూపవచ్చు. ఒకప్పుడు సహకారానికి చిహ్నంగా ఉన్న సింధూ నదీ జలాలు ఇప్పుడు రక్తం మరియు నీరు కలిసి ప్రవహించలేవు అనే సంఘర్షణ వాతావరణానికి కేంద్రంగా నిలుస్తున్నాయి. పాకిస్తాన్ ఇకనైనా తన వక్ర రాజకీయాలను మానుకొని భారత్‌తో సత్సంబంధాలు నెలకొల్పు కోవడమే ఏకైక శరణ్య మార్గం. భారత్ – పాక్ యుద్ధాలు (1965,1971, 1999)ముఖ్యంగా ఉరి(2016) పుల్వామా(2019) పహల్గాం(2025) వంటి ఉగ్రవాదుల దాడుల తర్వాత పెరుగుతున్న ప్రజా మరియు రాజకీయ ఒత్తిళ్ల మధ్య భారత్ తన నదులపై సార్వభౌమహక్కులను నొక్కి చెప్పడాన్ని భారత్ తీసుకున్న ఈ సింధు జలాల ఒప్పందం రద్దు నిర్ణయం ప్రతిబింబిస్తుంది. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించడానికి భారత్ దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతోంది. ఇది ప్రపంచ రాజకీయాల్లో శాంతి మార్గానికి మలుపును సూచిస్తుంది.

వెంకటరమణ గిలకత్తుల.
9866 878769.

# మావోయిస్టులతో చర్చలు – ప్రజాస్వామ్యం

దేశంలోని ప్రధాన మీడియా ప్రస్తుతం రెండు అంశాలను తీవ్రంగా చర్చిస్తున్నది. ఒకటి కాశ్మీరులోని పహల్గాంలో ఉగ్రవాద హంతక ముఠా అమాయకులను అమానుషంగా చంపిన సంఘటన కాగా రెండోది మావోయిస్టులని ఏరివేయటానికి వేలాది కేంద్ర బలగాలు కర్రిగుట్టలను దిగ్బంధం చేయటం. ఈ విషయాలనే జనం కూడా చర్చించుకుంటున్నారు. రెండింటిని ఒకే గాట కట్టలేము. కాశ్మీర్లో జరిగిన కిరాతకం నిర్దాక్షిణ్యంగా అణచివేయాల్సింది. వారితో చర్చలు అంటూ ఏమీ లేవు, వారు దేశ శత్రువులు. కానీ మావోయిస్టు సమస్య అలాంటిది కాదు. మావోయిస్టులు మన పౌరులు. మన పౌర సమాజంలో వచ్చిన అసంతృప్తి, అన్యాయాలకు సంబంధించిందిన అంశాలపై వారు పోరాడుతున్నారు. వారి సమస్య మన పరిధిలో ఉన్నదే. ఈ మధ్యకాలంలో మావోయిస్టులు కూడా తమ పోరాటాన్ని ఆపి ప్రభుత్వంతో చర్చలకు రావటానికి సిద్ధపడటం అనేది ఒక మంచి పరిణా మం. దీనిని అందిపుచ్చుకొని ప్రభుత్వం సామరస్య పూర్వకంగా చర్చలు జరిపి సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచటానికి దోహదపడాలని విజ్ఞులు కోరుకుంటున్నారు.

మనకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మావోయిస్టుల ప్రధాన కేంద్రాలను వేలాది కేంద్ర బలగాలు చుట్టుముట్టాయని, వారు ప్రస్తుతం స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్న కర్రిగుట్టలను పూర్తిగా కేంద్రబలగాలు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత నాలుగు రోజుల్లోనే 40 మందికి పైగా చనిపోయినట్లు తెలుస్తుంది. మావోయిస్టు ముఖ్య నాయకత్వం అంతా దిగ్బంధంలో ఉన్నట్లు కూడా అర్థమవుతుంది. ఇప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళనతో జనాలు ఎదురుచూస్తున్నారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్నాడు. నక్సలైట్లు ఇంత క్లిష్టమైన పరిస్థితిని వారి చరిత్రలో ఎప్పుడు ఎదుర్కోలేదు. ఇంత ఆత్మ రక్షణ స్థితిలోకి నెట్టబడింది ఎప్పుడూ లేదు. అయితే ఈ పరిణామాలన్నింటితో బాగా నష్టపోతుంది మాత్రం ఆదివాసీలే. మావోయిస్టు దళాలలో ఎక్కువగా ఉన్నది ఆదివాసీలే. కాబట్టి చనిపోయిన వారిలో కూడా వారే ఎక్కువగా ఉంటున్నారు. పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారనే పేరిట మావోయిస్టులు కూడా అనేకమంది ఆదివాసులనే చంపారు. కేంద్ర బలగాల, మావోయిస్టుల రణరంగ క్షేత్రం మాత్రం దండకారణ్యమే. అక్కడి నివసించే వారిలో నూటికి 90 మంది ఆదివాసీలే. వారు అత్యంత పేదరికంతో నిరక్షరాస్యతతో అనారోగ్యాలతో అభివృద్ధి లేక అనాగరికంగా జీవిస్తున్నారు. ఎవరు గెలిచినా ఎవరు ఓడినా ఆదివాసుల జీవితాలలో పెద్ద మార్పు లేదు. పైగా ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు అన్నీ కూడా వారి జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నవి.

ఈ పరిస్థితిని గమనించి పౌర సమాజంలో ఉన్న మేధావులు, సామాజిక ఉద్యమకారులు, పౌర హక్కు ల నాయకులు, కవులు, రచయితలు ప్రభుత్వానికి మావోయిస్టు నాయకత్వానికి మధ్యవర్తిత్వం వహించి ఈపరిస్థితి మార్చాలని ప్రయత్నం చేస్తున్నారు. అందు కు జస్టిస్ చంద్ర కుమార్ నాయకత్వాన ఒక పీస్ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. మావోయిస్టులు స్పందించి తాము కాల్పులు విరమణ చేస్తామని అవసరమైతే ఆయుధాలు విసర్జనపై కూడా చర్చిస్తామని ప్రకటించడం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. కేంద్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని మావోయిస్టులతో గౌరవప్రదంగా చర్చలుచేసి వారు ప్రజాతంత్ర ఉద్యమంలోకి రావడానికి అవకాశం కల్పిస్తే బాగుండేది. కానీ కేంద్ర ప్రభుత్వం మొండిగా ఉంది.

**ఎన్నికలు – మార్క్సిస్టు మహోపాధ్యాయులు**

ఎన్నికల్లో పాల్గొనమని నేను మావోయిస్టులను అడిగినందుకు చాలామంది నాపై విమర్శలు చేస్తున్నారు. నన్ను విమర్శించే వారు ఎన్నికల గురించి మార్క్స్, ఏంగెల్స్, లెనిన్, మావో తదితర మార్క్సిస్టు మహోపాధ్యాయులు ఏం చెప్పారో ఒకసారి పరిశీలిద్దాం.

1848లో జర్మనీ చక్రవర్తి ఎన్నికల్లో కార్మిక వర్గం పాల్గొనాలా? వద్దా? అన్న సమస్య ఎదురైనప్పుడు, భూస్వామ్య ప్రతినిధులను ఓడించటానికి బూర్జువా ప్రతినిధులకే ఓటు వేయాలంటాడు మార్క్స్.

1850లో కమ్యూనిస్టు లీగ్ ఆమోదించిన పత్రాన్ని చూద్దాం:



21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఉండాలి.

ఎన్నికైన పార్లమెంటు సభ్యులకు వేతనాలు ఇవ్వాలి.

కార్మిక వర్గం ఖచ్చితంగా ఎన్నికల బరిలోకి దిగాల్సిందే అని ఆ పత్రం పేర్కొన్నది.

ఎన్నికలను బహిష్కరించమని చెప్పటం అంటే బుర్జువా రాజకీయ పార్టీల కౌగిలిలోకి కార్మిక వర్గాన్ని పంపటమే అంటారు. అన్ని దేశాలలో కార్మిక వర్గ పార్టీలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల వ్యవస్థలు వస్తున్నాయి. గెలిచినా ఓడినా అన్ని స్థానాల్లో కార్మిక వర్గం పోటీ చేయాలి అంటారు.

రష్యాలో జార రాచరిక ప్రభుత్వం ఉండేది. రాచరికం పోవాలని ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలని, ఎన్నికలు జరగాలని 'డూమా'ను ఏర్పాటు చేయాలని 1905లో రష్యాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగినాయి. పీటర్స్ బర్గులో జనవరి 9, 1905లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఒక మూల మలుపుగా చెప్పవచ్చు. ఎన్నికలు కావాలని జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికు లు ప్రాణాలు అర్పించాల్సి వచ్చింది. అనివార్య పరిస్థితులలో జారు దిగివచ్చి 1906 ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రకటించాడు. కానీ ఒక మెలిక పెట్టాడు. జరగబోయే ఎన్నికల్లో కార్మికులకు, పేద రైతులకు ఓటు హక్కు ఉండదని ప్రకటించాడు. కార్మికులకి రైతులకు ఓటు హక్కు ఉండాలని మళ్ళీ పోరాటం చేసి కార్మిక వర్గం సాధించుకోవడం జరిగిం ది. ఎన్నికలకై పోరాటం చేయటం కూడా ఒక గొప్ప విప్లవం అని అందరికీ అర్థమైంది కూడా అప్పు డే.


చైనా విప్లవం 1921ల ప్రారంభమై 1949 వరకు జరిగింది. శత్రు సైన్యంతో వేలాదిమంది చనిపోవడం జరిగింది. అనారోగ్యాలతో ప్రాణాలు కోల్పోవటం జరిగింది. లాంగ్ మార్చ్ జరుగుతున్న సందర్భంగా మావోను అమెరికా జర్నలిస్టు ఎడ్గార్ స్నో 'ఇన్ని ప్రాణాలు కోల్పోకుండా విప్లవం సాధ్యం కాదా' అని మావోని అడుగుతాడు. అప్పుడు మావో 'మీ దేశం, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ తదితర యూరప్ దేశాల్లో ఉన్నట్లుగా మాకు కూడా ఎన్నికలు ఉన్నట్లయితే ఇంత రక్తపాతం జరగాల్సిన అవసరం ఏముండేది. ఇన్ని ప్రాణాలు పోవాల్సిన అవసరం ఏముండేది'. దేశంలో ఎన్నికల వ్యవస్థ లేనందుకు ఈ పరిస్థితికి నెట్టబడ్డామని 'ఎడ్గార్ స్నో' తో చెప్పారు. 'చైనాపై అరుణతార' అనే పుస్తకంలో ఎడ్గార్ స్నో యే రాసింది గమనించవచ్చు. మార్క్సిస్టు మహోపాధ్యాయులంతా ఎన్నికల్లో పాల్గొనటాన్ని వ్యతిరేకించలేదు, పైగా పాల్గొనాలని చెప్పారు.

**మారిన ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలి**

ఎన్నికల్లో కూడా మనం ఎలా గెలవాలని మనం ఆలోచించాలి కదా!. ప్రజలందరూ ఎన్నికలను ఎందుకు ఆమోదిస్తున్నారు? అర్థం చేసుకోవాలి కదా !?. ఇంకా పాతకాలపు ఆలోచనలతోనే ఉంటే ఎలా? మారి న ప్రపంచాన్ని అర్థం చేసుకొని మనం మారకపోతే ఎలా? నేపాల్ అనుభవాలు, శ్రీలంక అనుభవాలు , లాటిన్ అమెరికా దేశాల అనుభవాలు ఏం చెప్తున్నాయో మనం నేర్చుకోవటానికి సిద్ధంగా లేకపోతే ఎలా? మావోయిస్టులను నేను పిరికివాళ్లనుకోవడం లేదు. త్యాగమూర్తులుగానే భావిస్తా. అంతకైతే వాళ్ళ ఆలోచ న విధానంలో తప్పు ఉంది. అది వాళ్ళు కూడా గుర్తిస్తున్నారు. అలా గుర్తించడం తప్పా? మార్క్సిజం అంటే నిరంతరం మార్పులకు అనుగుణంగా మార్పు చెందే సైన్స్. జడ పదార్థం కాదు. మేంపట్టిన కుందేటికి మూడే కాళ్లన్నట్టుగా ఉండకూడదు. రాచరికము, ని యంతృత్వం, ఫాసిజం ఉన్నపుడు, ఎన్నికలు లేనప్పు డు, సాయుధ పోరాటం అనివార్యమైన ఏకైక మార్గం. ఇప్పుడు ప్రజలకు ఎన్నికలనే ప్రత్యామ్నాయంగా కనబడుతుం ది. అది ఫలితం ఇవ్వని రోజున వారంతట వారే తగు నిర్ణయాలు తీసుకుంటారనే విశ్వాసం మనకు ఉండాలి.

తుపాకి పట్టిన వాడే విప్లవకారుడు, తుపాకీ పట్టటమే కాదు.. వర్గ శత్రువు కంఠాన్ని తెగ గోసి, ఆ రక్తంతో చేయి ముంచి 'మావో జిందాబాద్', 'విప్లవం వర్ధిల్లాలి' అని రాసిన వాళ్ళే విప్లవకారులు అన్న రోజులు లేవా? అవన్నీ మార్చుకుంటూ రాలేదా? ఇప్పుడు వాళ్ల మారడాన్ని ఆహ్వానిద్దాం. అందుకే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చ లు జరిపి వారు బయటికి రావడానికి తోడ్పడాల ని కోరుకుందాం. ఇది జరిగితే, ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా పేరున్న మన భారతదేశ ప్రజాస్వామ్యానికి మరింత ప్రతిష్ట పెరుగుతుంది. ప్రజాస్వామ్యం మరింతగా పటిష్టపడుతుంది. మావోయిస్టులు బయటకు వచ్చిన తర్వాత, వారు ఎన్నికల్లో పాల్గొని శ్రీలంక, నేపాల్, లాటిన్ అమెరికా దేశాల లాగా వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తారని ఆశిద్దాం.

జి.రాములు, గౌరవ అధ్యక్షులు
తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం
9490098006



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా

**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ) నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. తద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలుంటుందని పేర్కొంది. నమోదిత మరణాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్‌ఒ) సకాలంలో పొందే వీలుంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్‌జిఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారు అని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల నిబంధనలు1960, జనన, మరణాల నమోదు చట్టం1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.కాగా, ఓటరు సమాచార చీటీ (విఐఎస్) మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది.



## పహల్గామ్ మృతులకు అమరవీరుల హోదా ఇవ్వండి

### ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్‌గాంధీ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి అమరవీరుల హోదా ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు తాను అండగా నిలుస్తున్నానని, బాధితులకు అమరవీరుల హోదా ఇవ్వాలనే వారి డిమాండ్‌కు మద్దతు ఇస్తున్నానని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. పహల్గామ్ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని, వారి దుఃఖంలో పాలు పంచుకుంటానని, అమరవీరుల హోదా ఇవ్వాలనే డిమాండ్‌కు ఎప్పుడూ మద్దతు ఇస్తానన్నారు. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు గౌరవం ఇవ్వడం ద్వారా వారి మనోభావాలను గౌరవించాలని ప్రధానమంత్రిని అభ్యర్థిస్తున్నాను అని రాహుల్ గాంధీ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్‌లో హిందీలో తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాయ్‌బరేలీకి చెందిన కాంగ్రెస్ ఎంపి బుధవారం కాన్పూర్‌లో పహల్గామ్ దాడి బాధితుడి కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారు. మరణించిన వారికి అమరవీరుల హోదా కావాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నట్లు ఆయన చెప్పారు. 'నేను కాన్పూర్‌లో ఒక బాధితుడి కుటుంబాన్ని కలిశాను. వారు నరేంద్ర మోడీకి సందేశం పంపమని నన్ను అడిగారు. ఆ కుటుంబాలందరి తరపున, నేను ప్రధానమంత్రికి చెప్పాలనుకుంటున్నాను... ప్రధానమంత్రిజీ వారు మా పిల్లలు అమరవీరులయ్యారని చెప్పారు. వారికి అమరవీరుల హోదా ఇవ్వాలని, వారిని గౌరవించాలని మేము కోరుకుంటున్నాము' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు కాన్పూర్‌లోని శుభం ద్వివేది కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం జరిగేలా చూసేందుకు ప్రతిపక్షం ప్రత్యేక పార్లమెంటు సమావేశాన్ని డిమాండ్ చేస్తోందని అన్నారు.

## ట్రంప్ వ్యతిరేక నినాదాలతో ప్రపంచవ్యాప్తంగా మే డే ర్యాలీలు

### ట్రంప్ దిష్టిబొమ్మలతో ఊరేగింపులు
### సైనిక వ్యయాలు తగ్గించి కార్మిక వేతనాలు పెంచండి
### ప్రపంచ కార్మికుల నినాదాలు



**చికాగో :** కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో మే డే ఉత్సవాలు, ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రప్ విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచంలో ప్రతిచోటా కార్మికులు నినాదాలు చేశారు. కార్మికుల వేతనాలు పెంచాలని, సైనిక వ్యవయాలను గణనీయంగా తగ్గించాలని, గాజాలో తక్షణం కాల్పుల విరమణ చేయాలని, ఉక్రేన్ యుద్ధం ఆపాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు. ట్రంప్ దిష్టిబొమ్మలతో ఊరేగింపులు జరిగాయి. తమ బిడ్డలు భవిష్యత్తుపై ఆశతో బతికేందుకు తగిన వాతావరణం కల్పించాలని కార్మికులు నినదించారు. లాస్ ఏంజెల్స్‌లో అతిపెద్ద స్థాయిలో మే డే ప్రదర్శన జరిగింది. భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. భయంవ్యాప్తిచేసి అబద్ధాలతో బతుకుతున్న రాజకీయ నాయకులు, సంపన్నులకు వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని కార్మికులు ప్రకటించారు. వలస కార్మికులపై జరుగుతున్న దాడులను వారి అక్రమ తరలింపులను తీవ్రంగా ఖండించారు.

ఈ ఏడాది మే డే ఉత్సవాల్లో ట్రంప్ విధానాలను వ్యతిరేకించడమే ప్రధానాంశంగా, ప్రధాన ఎజెండాగా నిర్దేశించుకున్నట్లు నిర్వాహకులు చెప్పారు. కార్మికులు వేతనాలు పెంచాలని, మెరుగైన జీవన విధానానికి బాటలు వేయాలని ప్రభుత్వాన్ని, కర్మాగారాల యాజమానాలను డిమాండ్ చేశారు. చికాగో,ఫిలిప్పైన్స్, అర్జెంటైనా, జపాన్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా తదితర అనేక దేశాలలో మే డే ఉత్సవ వేడుకలతోపాటు వేతనాలకోసం నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఆసియావ్యాప్తంగా అనేక దేశాలలో మే డే ఉత్సవాలు, ప్రదర్శనలు జరిగాయి. లక్షలాదిమంది కార్మికులు పదర్శనల్లో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పరిస్థితులు రావడానికి ట్రంప్ కారణమని కార్మికులు నినాదాలు చేశారు. అమెరికాలోని చికాగో, కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్, న్యూయార్క్, ఫిలిడెల్ఫియా తదితర నగరాలలో భారీ ర్యాలీలు కార్మికులు నిర్వహించారు. ఇప్పటికే రెండుసార్లు ప్రజలు వీధుల్లోకి వచ్చి ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానాలను, పొదుపు విధానాలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ ప్రదర్శనలు జరిపారు. ఇప్పుడు మే డే ఉత్సవం సందర్భంగా కూడా ట్రంప్ విధానాలను వ్యతిరేకించడమే ప్రదర్శకులకు ప్రధాన ఎజెండాగా మారింది. ట్రంప్ వలస ప్రజలను లక్ష్యంగా చేసుకుని వారిని మాతృదేశాలకు తరిమికొట్టి వారి జీవనోపాధిని దెబ్బతీశారని, వారిని నేరస్థులుగా చిత్రీకరించారని ప్రదర్శకులు విమర్శించారు. అమెరికాలో ఫెడరల్ వర్కర్లను లక్ష్యంగా చేసుకుని వారిని ఉద్యోగాల్లోంచి వెళ్ళగొట్టడాన్ని విమర్శించారు. తైవాన్‌లో కూడా ప్రదర్శనలు జరిగాయి. ఫిలిప్పైన్స్‌లో కార్మిక నాయకుడు మోంగ్ పలటినో ఒక హెచ్చరిక చేస్తూ, ట్రంప్ చేస్తున్న టారిఫ్ యుద్ధంవల్ల స్థానిక పరిశ్రమలకు పెద్ద బెడదగా మారిందని, పరిశ్రమలు మూతపడే పరిస్థితి వచ్చిందని, ఈ విధానాలను వెనక్కు మళ్ళించాలని డిమాండ్ చేశారు. జపాన్‌వ్యాప్తంగా అనేకచోట్ల మే డే ర్యాలీలు జరిగాయి. ట్రంప్ దిష్టిబొమ్మలతో జపాన్‌లో ఊరేగింపులు చేశారు. ప్రధానగా వేతనాలు పెంచాలని, జీవన విధానాలను మెరుగుపరచాలని కార్మికులు డిమాండ్ చేశారు. స్త్రీ పురుష సమానత్వం పాటించాలని, ఆరోగ్య బీమా ఇవ్వాలని ప్రదర్శకులు కోరారు. జపాన్‌లో ప్రదర్శనలో పాల్గొన్న నిర్మాణరంగ కార్మికుడు తడషి ఇటో మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలు తమను భయపెడుతున్నాయన్నారు. దిగుమతి వస్తువుల ధరలు చాలా ఖరీదుగా ఉన్నాయన్నారు. ఇండోనేసియాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో జకర్తాలోని నేషనల్ మాన్యుమెంట్ పార్కులో వేలాదిమంది కార్మికులను కలిసి వారికి అభినందనలు తెలియజేశారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఆయన ఈ సందర్భంగా కార్మికులకు చెప్పారు. సుమారు రెండు లక్షలమంది ఇండోనేసియా కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఇండోనేసియా ట్రేడ్ యూనియన్స్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు సాదిక ఇగ్బాల్ మాట్లాడుతూ, దేశీయ కార్మికులకు పూర్తి రక్షణ ఇవ్వాలని కోరారు. టర్కీలో కూడా మే డే ఘనంగా జరిగింది. అనేకచోట్ల కార్మికులు ప్రదర్శనలు నిర్వహించారు.

### చైనాలో హాలిడే, ట్రావెట్ బూమ్

చైనాలో మే డే ఉత్సవం సందర్భంగా సెలవు ప్రకటించారు. దీంతో ఒకవైపు ప్రదర్శనలు జరుగుతుంటే, మరోవైపు ప్రజలు పర్యటనలకు వెళ్ళేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ఇతర రవాణి కేంద్రాలు లక్షలాదిమందితో కిటకిటలాడిపోయాయి. మార్కెట్లలో భారీగా బూమ్ వచ్చింది. గణనీయంగా కొనుగోళ్ళు జరగడంతో వ్యాపారాలు పుంజుకున్నాయి. రవాణా వ్యవస్థ కార్యకలాపాలు ముమ్మరంగా కొనసాగడంతో రెట్టింపు ఆదాయాలు అందరికీ లభించాయి. ఆర్థిక వ్యవస్థకు, మార్కెట్ కార్యకలాపాలకు ఊతం ఇచ్చేవిధంగా మే డే పర్వదినం ఎంతగానో దోహదం చేసింది. ప్రయాణికుల వ్యాల్యూమ్ 8.7 శాతం మేరకు పెరిగింది. షాంఘై రైల్వే నెట్‌వర్క్ ఒక్క గురువారంనాడే 7,70,000 మందిని తరలించింది. యాంగ్జీ నది డెల్టా ప్రాంతంలో ఒక్కరోజులోనే 40.30 లక్షలమంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. జెంగ్ఝౌ రైల్వే నెట్‌వర్క్ ఒక్క గురువారంనాడు 9.55 లక్షల మంది ప్రయాణికులను తరలించింది.

### ఇస్తాంబుల్‌లో 400 మంది అరెస్టు

గడచిన దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని రీతిలో టర్కీలో భారీ ప్రదర్శన కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు సెలవు ప్రకటించారు. ఇస్తాంబుల్‌లో తక్షిమ్ స్క్వేర్ వద్ద 400 మంది కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేసింది. ప్రతిష్ఠాత్మకమైన తక్షిమ్ స్క్వేర్ వద్ద వేలాది మంది గుమిగూడి మే డే ఉత్సవానికి సన్నద్ధం కాగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించకుండా అడ్డుకుని అరెస్టు చేశారు.


### పారిస్‌లో వేలాదిమంది ప్రదర్శనలు

పారిస్‌లో వేలాదిమంది మే డే ర్యాలీలలో పాల్గొన్నారు. సిజిటి ట్రేడ్‌య యూనియన్ ఆధ్వర్యంలో ఫ్రాన్స్‌లో లక్షలాది మంది కార్మికులు మే డే ర్యాలీలలో పాల్గొన్నారు. ఫ్రాన్స్ వ్యాప్తంగా మొత్తం 260 ప్రదర్శనలు జరిగాయి. యూరోపియన్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్తర్ లించ్ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సంభవించిన పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది మే డే ఉత్సవాలకు ఎంతో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు సమైక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్మికుల మధ్య మైత్రీభావం పెంపొందాలని, యూరప్‌లో ఉద్యోగాల రక్షణకోసం కార్మికులు చేయవలసినది ఇంకా ఎంతో ఉందని అన్నారు. కార్మికుల జీవితాలను మెరుగుపరచుకోవడానికి తమమైన సోషల్ మోడల్‌ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

### కంటెంట్ క్రియేటర్లు భారతదేశ టాలెంట్‌ను...

## సృజనాత్మకంగా ఆవిష్కరించాలి

### న్యూఢిల్లీలో జరిగిన 'వేవ్స్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ పిలుపు



**ముంబయ్ :** ప్రజల జీవితాలలో సాంకేతిక ప్రగతి ముఖ్య పాత్ర పోషించడం పెరిగిపోతున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సంగీతం, నృత్యం, కథ చెప్పడం వంటి కళారూపాలను ఉపయోగించుకోవడం ద్వారా కంటెంట్ సృష్టికర్తలు కరుణామయ భవిష్యత్తును నిర్మించుకోవాలని మోదీ కోరారు. మనుషులను రోబోలుగా మార్చకూడదు. వారు మరింత సున్నితంగా ఉంటారు అని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ఇక్కడ జరిగిన మొదటి వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృష్టికర్తలు, స్టార్టప్స్, పరిశ్రమ నాయకులు, విధాన రూపకర్తలను ఒక చోటికి చేర్చడం ద్వారా భారతదేశం మీడియా వినోద ం, డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా నిలబెట్టడానికి 'వేవ్స్' ఒక వేదికగా భావించబడుతోంది. ఆన్‌లైన్ కంటెంట్‌పై తీవ్ర చర్చ పెరిగిపోతున్న నేపథ్యానికి వ్యతిరేకంగా ప్రధానమంత్రి వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు ఆన్‌లైన్ కంటెంట్‌కు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించడం ద్వారా దానిని నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరిన దరిమిలా ప్రధానమంత్రి వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.భారతదేశ చలనచిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, సంగీతం అభివృద్ధి చెందుతున్న తరుణంలో భారతదేశం అంతర్జాతీయ హబ్‌గాఅవతరిస్తున్న సందర్భంగా ప్రపంచ టాలెంట్ ప్లాట్ ఫారమ్‌గా రూపొందడానికి 'వేవ్స్' సమర్థవంతంగా పని సామర్థ్యాలను కలిగిఉంటుందని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచం అంతా స్టోరీ టెల్లింగ్ కు కొత్త మార్గాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 'క్రియేటివ్ ఇన్ ఇండియా', 'క్రియేటివ్ ఫర్ వరల్డ్' సృష్టించేందుకు భారతదేశం వద్ద చాలా ఆఫర్లు ఉన్నాయని ప్రధానమంత్రి మోదీ చెప్పారు. మానవ కరుణను, సామాజిక చైతన్యాన్ని మరింతగా పెంపొందించడానికి సృజనాత్మక ప్రపంచం అధికార శక్తులను కలిగిఉంటుందన్నారు. మోదీ మాట్లాడుతూ రోబోలను సృష్టించడమే లక్ష్యం కారాదన్నారు. సమాచార ఓవర్ లోడ్, సాంకేతిక వేగం నుంచి మాత్రమే ఉద్భవించలేని అధిక సున్నితత్వం, భావోద్వేగ లోతు, మేధో సంపన్నత గుణాలు కలిగిన వ్యక్తులను పెంపొందించడమే లక్ష్యంగా ఉండాలన్నారు. అకాడమీ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరపరిచిన రుగ్వేదంలోని ఒక ఉత్తేజకరమైన స్తోత్రాన్ని శ్రేయా ఘోషల్ మరికొందరు గాయకులు ఆలపించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. యాక్టర్ షారుక్‌ఖాన్ అతిథులకు సాదర స్వాగతం పలకడం ద్వారా సదస్సుకు ఆహ్వానించారు. చిత్ర ప్రముఖులు అనుపమ్ ఖేర్, హేమ మాలిని, మోహన్‌లాల్, రజినీకాంత్, కార్తీక్ ఆర్యన్, ఎస్ ఎస్.రాజమౌళి, అనిల్ కపూర్ ఈ సందర్భంగా స్వల్ప వ్యవధి ప్రసంగాలు చేశారు.భారతదేశ టాలెంట్‌ను ప్రపంచవేదికపై సృజనాత్మకంగా సృష్టించాలన్న ప్రధానమంత్రి ఆలోచనా దృక్పథాన్ని వారందరూ ప్రశంసించారు.

## సైనికుల స్థైర్యాన్ని దెబ్బతీస్తారా?

### పహల్గామ్ ఘటనపై విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరణ
### పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ :** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 'ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు' అని ధర్మాసనం సూచించింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దు. ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారు అని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌కు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.




## ‘నీట్’పై అసత్యప్రచారం

### 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ చానళ్లపై ఎన్‌టిఎ చర్యలు

**న్యూఢిల్లీ :** వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (యుజి) పరీక్షకు సంబంధించి అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ఎన్‌టిఎ చర్యలు చేపట్టింది. ఈ పరీక్షపై తప్పుదారిపట్టించే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ప్రచారం చేస్తున్న దాదాపు 120కి పైగా సామాజిక మాధ్యమ ఖాతాల్ని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు సమాచారం. వీటిలో 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ చానళ్లు ఉన్నట్లు ఎన్‌టిఎ వర్గాలు పేర్కొన్నాయి. ఈ చానళ్లపై తదుపరి దర్యాప్తు కోసం కేసులను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. అలాగే, అసత్య ప్రచారాన్ని, విద్యార్థుల్లో అనవసర భయాందోళనల్ని నివారించేందుకు ఈ చానళ్లను తొలగించాలని టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలను సైతం కోరినట్లు తెలుస్తోంది. నీట్ ప్రశ్నపత్రం గురించి తప్పుడు ప్రచారం చేసే అనధికార వెబ్‌సైట్‌లు/సోషల్ మీడియా ఖాతాలు; పరీక్ష కంటెంట్ యాక్సెస్‌కు సంబంధించి క్లెయిమ్ చేసే వ్యక్తుల గురించి ఫిర్యాదు చేసేందుకు ఎన్‌టిఎ ఇటీవల కొత్త వేదికను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించి అనుమానాస్పద కంటెంట్ ప్రచారం చేసినట్లు గుర్తిస్తే ద్వారా రిపోర్టు చేయవచ్చని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు 1500కు పైగా ఫిర్యాదులు అందగా.. వీటిలో అధిక భాగం టెలిగ్రామ్ ఛానల్ లింక్‌లే ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ ఏడాది మే 4న జరగనున్న నీట్ యుజి పరీక్షకు రంగం సిద్ధం చేసింది. నీట్ అడ్మిట్ కార్డుల్ని నిన్ననే విడుదల చేసింది.

## నేడు సిడబ్ల్యుసి భేటీ


### పహల్గామ్ ఉగ్రదాడి, కులగణనపై చర్చ



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన పార్టీ వర్కింగ్ కమిటీ కీలక సమావేశం శుక్రవారం జరగనుంది. పహల్గామ్ ఉగ్రవా ద దాడి, కేంద్రం ప్రకటించిన కుల గణనపై కాం గ్రెస్ అగ్ర నాయకులు చర్చించనున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ విలేకరులతో మా ట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమై దేశం ముందున్న రెండు కీలకమైన అంశాలపై చర్చిస్తుందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌పై కచ్చితమైన చర్య తీసుకోవాలని, జాతీయ జనాభా గణనలో భాగంగా కుల గణనను త్వరగా నిర్వహించడానికి నిధులు కేటాయించాలని కోరుతూ సిడబ్ల్యుసి తీర్మానాలను ఆమోదించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. 'శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కాంగ్రెస్ వర్కింగ్ సమావేశం జరుగుతుంది. అతి ముఖ్యమైన అంశం పహల్గామ్ దాడి. దేశం ముందున్న అతిపెద్ద రాజకీయ సమస్య అయినందున దాని గురించి చర్చిస్తాము. చర్య కోసం దేశం వేచి ఉంది. కుటుంబ సభ్యులను కోల్పోయిన వారు న్యాయం కోరుతున్నారు' అని రమేష్ అన్నారు. సిడబ్ల్యుసి సమావేశం ఢిల్లీలోని 24, అక్బర్ రోడ్‌లో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతుంది. ప్రభుత్వం బుధవారం ప్రకటించిన కుల గణన అంశంపై కూడా పార్టీ నాయకత్వం చర్చిస్తుందని రమేష్ చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని తొలగించే అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతామన్నారు. స్వాతం త్ర్యం తర్వాత తొలిసారిగా కులాల వివరాలను చేర్చడంతో, కులాల గణన తదుపరి జనాభా గణనలో భాగంగా ఉంటుందని కేంద్రం బుధవారం ప్రకటించింది. 11 సంవత్సరాలుగా వ్యతిరేకిస్తూ వస్తూ తదుపరి జనాభా గణనలో కులాల గణనను చేర్చాలనే ప్రభుత్వం ఆకస్మిక నిర్ణయాన్ని ఆయన స్వాగతిస్తున్నామని జైరామ్ రమేష్ అన్నారు. కానీ కేంద్రం దాని అమలు కోసం కాల పరిమితిని నిర్ణయించాలన్నారు. ప్రభుత్వం కుల గణనను ప్రకటించడానికి కాంగ్రెస్ నిర్వహిస్తున్న నిరంతర ప్రచారాన్ని ప్రశంసిస్తూ, ఇది అమలు పరంగా మహిళా బిల్లు వైపు వెళ్ళవచ్చనేది తన తక్షణ అనుమానమని ఆయన అన్నారు. దాని కోసం నిర్దిష్ట తేదీని నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కుల గణన కోసం ప్రభుత్వంపై కాంగ్రెస్ పెట్టిన ఒత్తిడి ఫలించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

## ఆగని కవ్వింపు చర్యలు

### ఎల్‌ఒసి వద్ద వరుసగా ఏడో రోజూ పాక్ కాల్పులు
### దీటుగా ఎదుర్కొంటున్న భారత బలగాలు



**జమ్ము :** జమ్ముకశ్మీర్‌లోని మూడు సరిహద్దు జిల్లాల్లోని అనేక సెక్టార్లలో పాకిస్తాన్ దళాలు నియంత్రణ రేఖ వెంబడి వరుసగా ఏడవ రాత్రి కూడా కాల్పుల విరమణ ఉల్లంఘనలను కొనసాగించాయి. అయితే భారత సైన్యం దీటుగా స్పందించిందని అధికారులు గురువారం తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒఎస్) మంగళవారం హాట్‌లైన్‌లో మాట్లాడినప్పటికీ కాల్పులు జరిగాయని అధికారులు గురువారం తెలిపారు. ఏప్రిల్ 30–మే 1, రాత్రి, జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలోని కుప్వారా, ఉరిష అఖ్నూర్ ఎదురుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ పోస్టులు చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపాయి అని జమ్ములోని రక్షణ ప్రతినిధి ఒకరు తెలిపారు. భారత ఆర్మీ దళాలు వేగంగా స్పందించాయన్నారు. ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా జిల్లాల్లోని ఎల్‌ఓసి వెంబడి ఉన్న అనేక పోస్టులపై చిన్న ఆయుధాలతో కాల్పులు జరపగా, ఆ తర్వాత పూంచ్ సెక్టార్, అనంతరం జమ్ము ప్రాంతంలోని అఖ్నూర్ సెక్టార్‌లో కాల్పులు జరిపాయన్నారు. మంగళవారం రాత్రి రాజౌరి జిల్లాలోని సుందర్‌బాని, నౌషేరా సెక్టార్లలోని ఎల్‌ఓసి వెంబడి ఉన్న అనేక పోస్టులపై చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపింది. తదనంతరం, జమ్ము జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పర్గ్వాల్ సెక్టార్‌లోకాల్పులు జరిపింది. ఉగ్రవాద దాడిలో 26 మంది మృతి అనంతరం భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని గంటల తర్వాత, ఏప్రిల్ 24 రాత్రి నుండి, పాకిస్తాన్ దళాలు కాశ్మీర్ లోయ నుండి ప్రారంభించి జమ్ముకశ్మీర్‌లోని ఎల్‌ఓసి వెంబడి వివిధ ప్రదేశాలలో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాయి. ఏప్రిల్ 24న, పాకిస్తాన్–భారత విమానయాన సంస్థలకు తన గగనతలాన్ని మూసివేసింది. వాఘా – సరిహద్దు క్రాసింగ్‌ను మూసివేసింది। భారతదేశంతో అన్ని వాణిజ్యాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు ఉద్దేశించిన నీటిని మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నమైనా 'యుద్ధ చర్య'గా పరిగణించబడుతుందని పేర్కొంది. భారతదేశం, పాకిస్తాన్ ఫిబ్రవరి 2021లో జమ్ముకశ్మీర్ సరిహద్దుల వెంబడి పునరుద్ధరించబడిన కాల్పుల విరమణకు అంగీకరించాయి.


IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT BHUPLAPALLY.

O.S. NO. 75 of 2025

Between:
1. Gujja Vanamala, W/o Late Bheema Rao, Age: 56 yrs, Occ: Household, R/o. H.No. 6-10, Shyamnagar village, Bhupalpally mandal, Jayashankar Bhupalpally District.
2. Gujja Rajeshwar Rao, S/o Late Bheema Rao, Age: 37 yrs, Occu: Business, R/o. H.No. 6-10, Shyamnagar village, Bhupalpally mandal, Jayashankar Bhupalpally District.
3. Kasanagottu Ramya, D/o Late Bheema Rao, Age: 33 yrs, Occu: Housewife, R/o H.No: 7-80/2/1, Ambetkar colony, Rekurthy, Karimnagar District.

...Plaintiffs

Vs

1. The Tahsildar Bhupalpally mandal, Jayashankar Bhupalpally District.
2. The Birth and deaths registrar or Panchayathi Secretary Shamnagar village, Bhupalpally mandal, Jayashankar Bhupalpally district.
3. The District Collector Jayashankar Bhupalpally.
4. Whom so ever it may concern.

...Defendants

Notice

To
Whom so ever it may concern
Whereas above named Plaintiffs filed above suit to declare that they are legal heirs of late Sri Gujja Bheema Rao, S/o. late Gujja Kantha Rao and the above suit is posted on **05.05.2025.** Any person or persons who have any objection or claim to be the legal heirs of late Sri Gujja Bheema Rao, S/o. late Gujja Kantha Rao appear before the above said Prl. Junior Civil Judge Court at Bhupalpally on **05-05-2025 at 10.30 am.** in person or through a counsel, else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)

Date : 1-05-2025

REGULA RAKESH
Advocate,
Bhupalapally



# జనరల్
STATE & REGIONAL NEWS

## నేడు గవర్నర్‌ను కలవనున్న.. కాంగ్రెస్ బిసి నేతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నేడు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్‌భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ బిసి నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మధుయాష్కీ గౌడ్ కలవనున్నారు. ఉదయం 10:30 గంటలకు రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలవాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్‌లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం పొంది, రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి ధన్యవాదాలు తెలుపనున్నారు. గవర్నర్‌ను కలిసే బృందంలో మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎంఎల్‌సిలు బస్వారాజ్ సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు తదితరులు కలవనున్నారు.

## ఈటల రాజేందర్‌కు చుక్కెదురు
### పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పోచారం పోలీసు స్టేషన్‌లో రాజేందర్‌పై నమోదైన కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరించింది. రియల్ ఎస్టేట్‌దారుల ఆక్రమణలపై ఘట్‌కేసరిలో కొర్రేములలో ఏకశిలా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ నిరసన కార్యక్రమంలో భాగంగా తనపై దాడి చేశారంటూ శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్స్ సెక్యూరిటీ గార్డు గ్యారా ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. రాజకీయ కక్షలతో నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ ఈటల రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మ ణ్ విచారణ చేపట్టి ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో మినీ ట్రయల్ నిర్వహించలేదని, కింది కోర్టులో తేల్చుకోవాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులో ప్రాథమిక ఆధారాలున్నందునే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఈ దశలో కేసును కొట్టివేయడం సరికాదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనతో ఏకీభవిస్తూ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు, ఉత్తమ ఎస్‌టిపి లాంటి వాటిని గెలుచుకోగా.. తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది. తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ప్రకటించింది. ఈ అవార్డును జలమండలి ఎండి అశోక్ రెడ్డి రవీంద్ర భారతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం.

**కార్మికుల భద్రతకు పెద్దపీట:** బోర్డు పరిధిలో పనిచేసే కార్మికుల భద్రతకు జలమండలి పెద్దపీట వేస్తోం ది. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూస్తోం ది. విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన క ల్పించేందుకు అన్ని డివిజన్లలో భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహిస్తోం ది. పారిశుధ్య పనుల్లో ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) గైడ్ లైన్స్ అమలుపై, భద్రతా పరికరాల పనితీరు, వాటిని ఉపయోగించే విధానం, మురుగు నీటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు చేసే ప్రథమ చికిత్స వంటి అంశాలపై కార్మికులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను సైతం జారీ చేసి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుంది.

## కులగణనకు కేంద్రం ఆమోదం బిసిల తొలి విజయం
### త్వరలోనే బిసి కేంద్రమంత్రిత్వశాఖ ఏర్పాటు : ఆర్.కృష్ణయ్య



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా జన గణనలో కులగణనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం బిసి ప్రజల తొలి విజయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వంటి ప్రధానుల హయాంలో బిసి మేధావులు, రాజకీయ నేతలు ఎంత పోరాడినా సాధ్యంకాని బిసిల కుల గణనపై ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. బిసిలకు మంచి రోజులు రానున్నాయని, త్వరలోనే కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు కానున్నట్టు తెలిపారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో గురువారం బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చట్టసభల్లో 50 శాతం బిసి రిజర్వేషన్లు సాధించేవరకు విశ్రమించబోనన్నారు. బిసి సంఘాలు, బిసి ప్రజల మనోభావాల మేరకు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు. వివిధ బిసి సంఘాల నేతలు ఆర్.కృష్ణయ్య, జాతీయ ఒబిసి ఇంటెలెక్చువల్ ఫోరం ఛైర్మన్ ఆళ్ల రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్, బిసి ఫ్రంట్ ఛైర్మన్ గొరిగె మల్లేశ్ యాదవ్, సంఘం నేతలు బత్తుల సిద్దేశ్వర్, వేముల రామకృష్ణ, రాజేందర్, అంజి, మోదీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 రోజుల్లో 21 ఎసిబి కేసులు
### ఎసిబి డిజి విజయ్‌కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) గడిచిన 30 రోజుల్లో 21 కేసులు నమోదు చేసినట్లు ఎసిబి డిజి విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో 13 ట్రాప్ కేసులు, 2 అసమాన ఆస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 సాధారణ విచారణలు, 2 ఆశ్చర్యకరమైన తనిఖీల కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడి, జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్‌కు వెళ్లారు. వారి నుంచి రూ. 5,02,000 నగదు స్వాధీ నం చేసుకున్నామని తెలిపారు. ఆధాయానికి మించి ఆస్తుల కేసులో రూ. 3,51,06,759 విలువైన ఆస్తులను సీజ్ చేశబూరు.ఇదే రకమైన మరో కేసులో రూ. 13,50,00,000/ సీజ్ చేశారు. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది.

**టోల్‌ఫ్రీ నెంబర్ –1064 ..**

ఏదైనా పబ్లిక్ సర్వెంట్ లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని ఎసిబి డిజి విజయ్‌కుమార్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఎసిబి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్లు వాట్సాప్9440446106, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా సంప్రదించాలని కోరారు. బాధితురాలు,ఫిర్యాదుదారు పేరు, వివరాలు రహస్యంగా పెడతామన్నారు.

## ఎసిబి వలలో హోంగార్డు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలో హోంగార్డు ఏరికోటి సం తోష్ కుమార్ నిందితుల నుండి రూ. 10 వేలు తీసుకొని ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ప్రమాదం చేసిన వాహనాన్ని విడుదల చేసినందుకు, ఏటువంటి కేసు నమోదు చేయనందుకు వారినుండి రూ.10 వేల ముడుపులు స్వీకరిస్తుంగా ఏసిబి అధికారులు రెడ్‌హండైడ్‌గా పట్టుబడ్డారు.

# తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఎలా కేటాయించారు?
### గ్రూప్-1 పరీక్షలపై వాదనలు
### హైకోర్టు విచారణ నేటికి వాయిదా

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** గ్రూప్–1 నియామకాలు చేపట్టొద్దంటూ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని టిజిపిఎస్‌సి పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల వల్ల గ్రూప్1 నియామక ప్రక్రియ ఆలస్యమవుతోందని, దీనివల్ల అర్హులైన అభ్యర్థులు అన్యాయానికి గురవుతున్నారని మధ్యంతర పిటిషన్‌లో టిజిపిఎస్‌సి పేర్కొంది. మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లతో పాటు టిజిపిఎస్‌సి దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పైనా ఈరోజు హైకోర్టులో వాదనలు జరిగాయి. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో టిజిపిఎస్‌సి అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనా రెడ్డి వాదించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఒకే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, హాల్ టికెట్లు మాత్రం వేర్వేరుగా జారీ చేశారని ఆమె కోర్టుకు తెలిపారు. ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు వరుసగా నెంబర్లు కేటాయించడం కోసమే ఈ విధంగా మెయిన్స్ కోసం మరోసారి హాల్‌టికెట్లు జారీ చేశారని ఆమె వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు ఉల్లంఘించారన్నారు. కోటి మహిళా విశ్వవిద్యాలయంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో కేవలం మహిళా అభ్యర్థులను మాత్రమే కేటాయించారని, అంతకంటే ఆర్నెళ్ల ముందు జరిగిన ప్రిలిమ్స్‌లో పురుష అభ్యర్థులను కేటాయించిన అధికారులు, మెయిన్స్ విషయంలో వ్యవహరించిన తీరు సరిగ్గా లేదని రచనా రెడ్డి వాదించారు. మెయిన్స్ పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలోనూ గందరగోళం ఏర్పడిందని, అధికారులు తుది మార్కులు ప్రకటించే సమయానికి పది మంది అభ్యర్థులను ఎక్కువగా చూపారని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కపక్కన లేదా ఒకరి వెనుక మరొకరు కూర్చున్న అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం అక్రమాలు జరిగాయనడానికి ఊతమిస్తోందన్నారు. మూల్యాంకనంలోనూ నిబంధనలు పాటించలేదన్నారు. దాదాపు రెండున్నర గంటలపాటు రచనా రెడ్డి వాదనలు వినిపించారు. కోర్టు సమయం ముగిసినా సాయంత్రం 6 గంటల వరకు ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు చెప్పిన అంశాలనే పదే పదే చెబుతున్నారని టిజిపిఎస్‌సి తరఫు న్యాయవాది రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రూప్1పై వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయని అన్నారు. ఒక పిటిషన్ తరఫు న్యాయవాది వినిపించిన వాదనల్ని, మరో పిటిషనర్ తరఫు న్యాయవాది వినిపిస్తున్నారని టిజిపిఎస్‌సి న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఒకే అంశంపై పదే పదే వాదించకుండా ఇతర అంశాలేవైనా ఉంటే వాదించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని,ఇక్కడ మాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. ఇది నా స్వీయ అనుభవం కూడా.

## త్వరలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ నోటిఫికేషన్లు
### మంత్రి దామోదర రాజనర్సింహ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** త్వరలోనే వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ నోటిఫికేషన్లను విడుదల చేయబోతున్నామని, యూనివర్సిటీలలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులందరూ అందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. సుదీర్ఘ పోరాటం, సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణను అమలు చేస్తున్నామని, వర్గీకరణ పట్ల రాష్ట్ర వ్యాప్తంగా సామాన్యులకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని విద్యార్థి సంఘం నాయకులకు ఆయన సూచించారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థి నాయకులతో రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్‌లోని తన అధికారిక నివాసంలో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఎస్‌సి వర్గీకరణ, భూభారతి, కుల గణనలతో పాటు ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ అమలు, యూనివర్సిటీలలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వర్గీకరణ ఫలితాలను ఆయా వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతులను చేయాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి సామాజిక వర్గాలలోని మహిళలు తమ సాధికారత సాధించుకునేలా ముందుకు రావాలన్నారు. వివిధ యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు.నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యాన్ని సామాన్యులకు చేరువయ్యేలా ప్రజా ప్రభుత్వం గణనీయమైన చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు భూమిపై ఉన్న తమ హక్కులను సులువుగా తెలుసుకునేలా చట్టంలో మార్పులను తీసుకొచ్చామని, పారదర్శకంగా భూ భారతి చట్టాన్ని అమలు చేయబోతున్నామని వివరించారు. విద్యార్థులు తమ తమ యూనివర్సిటీలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చేరేలా విద్యార్థి నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు జి.మల్లేశం, సామాజికవేత్త, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబాదత్ ఖాన్ కమిటీ వద్దు
### సింగిల్ జడ్జి తీర్పు నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దారుల్‌షిఫా ఇబాదత్‌ఖానా నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయరాదంటూ గురువారం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకుని అన్ని ముస్లింలోని ఇరు వర్గాల వారితో కమిటీ ఏర్పాటు చేయాలన్న సింగిల్ జడ్జి తీర్పుపై స్టే మంజూరు చేసింది. ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకుని షియా, ఇమామియా, అషరీ, అక్బరీ, ఉసులీలు అందరికీ సమాన ప్రాతినిధ్య కల్పిస్తూ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలంటూ సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ గత కమిటీ సభ్యుల్లో ఒకరైన మీర్ హస్నయిన్ అలీఖాన్, మరొకరు వేర్వేరుగా రెండు అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన బెంచ్ గురువారం విచారణ చేపట్టింది. అప్పీలులో జాప్యాన్ని మన్నించడంతోపాటు అదనపు పత్రాలు దాఖలు చేయడానికి అప్పీలుదారులకు అనుమతించింది. పిటిషనర్ అభ్యర్థనకు మించి సింగిల్ జడ్జి తీర్పు వెలువరించారన్న అప్పీలుదారుల ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నందున సింగిల్ జడ్జి తీర్పు అమలును నిలిపివేస్తున్నామంది. తదుపరి ఉత్తర్వులు జారీచేసేదాకా కమిటీని ఏర్పాటు చేయరాదంది. ఇందులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను జులై 3కు వాయిదా వేసింది.

## జిఒ 111పై కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలపై హైకోర్టు నోటీసులు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ పరీవాహక ప్రాంతాల్లో జిఒ 111కు విరుద్ధంగా చేపట్టిన కన్వెన్షన్ సెంటర్ల అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ అధికారులతోపాటు కన్వెన్షన్ సెంటర్లకు నోటీసులు జారీ చేసింది. జిఒ 111కు విరుద్ధంగా నీటి పరీవాహక ప్రాంతాల్లో పెద్దపెద్ద కన్వెన్షన్ సెంటర్లను అక్రమంగా నిర్మిస్తున్నా చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలానికి చెందిన మందాడి మాధవరెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది పి.శశిధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ జిఒ111కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చర్యలు చేపట్టడంలేదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో వ్యవస్థలు వైఫల్యం చెందడంతో ఇటీవల ప్రభుత్వం హైడ్రాను తీసుకువచ్చిందన్నారు. శంకర్‌పల్లి మెయిన్‌రోడ్డులోని జన్వాడ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధహాలో వెలిసిన పెద్ద పెద్ద కన్వెన్షన్ సెంటర్లలో రోజుకు 3 నుంచి 5 వేల మందికి ఆతిథ్యం ఇస్తున్నాయన్నారు. ఈ పంక్షన్‌ల సందర్భంగా ఘన, ద్రవ, ఆహార వ్యర్థాలను నేరుగా చెరువుల్లోకి వదులుతుండటంతో కలుషితమవుతున్నాయన్నారు. కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలు తెలంగాణ బిల్డింగ్ నిబంధనలు, వాల్టా, నాలా చట్టాలకు విరుద్ధంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శులు, హెచ్‌ఎండీయే, జలమండలి, జిహెచ్‌ఎంసి, లేక్ ప్రొటెక్షన్ కమిటీ, ఆనంద కన్వెన్షన్, నియో కన్వెన్షన్, ఆర్య కన్వెన్షన్, కెఎల్‌ఎన్ ఉత్సవ్, కె కన్వెన్షన్‌లకు నోటీసులు జారీ చేస్తూ. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వేసవి సెలవుల అనంతరం వాయిదా వేసింది.

## స్లాట్ బుకింగ్ విధానానికి మంచి స్పందన
### 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
### మంత్రి పొంగులేటి వెల్లడి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ఈ నెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జూన్ మూడవ వా రం నాటికి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా ల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, సచివాలయంలోని తమ ఛాంబర్‌లో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ విభాగంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం సుదీర్ఘంగా సమీక్షించారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని 30వ తేదీ నాటికి 22 కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెండవ దశలో రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్ , షాద్‌నగర్, మహేశ్వరం, వ నస్థలిపురం, శేరిలింగంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ని ఉప్పల్, ఘట్‌కేసర్, నారపల్లి, మల్కాజిగిరి, జనగాం, ఘన్‌పూర్, నర్సంపేట, బీబీనగర్, అదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల,పెద్దపల్లి, కల్వకుర్తి , వనపర్తి, గద్వాల్, గజ్వే ల్ మెదక్ జిల్లాలో సిద్దిపేట అర్బన్,రూరల్, రంగారెడ్డి వర ంగల్ హైదరాబాద్,హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో అమలు చేస్తామని వివరించారు. 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను మంత్రిపొంగులేటి అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్ విధానం అమలవుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుం చి పోస్ట్ కార్డుల ద్వారా అభిప్రాయాలను సేకరించగా, 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని అధికారు లు మంత్రికి వివరించారు. పోస్ట్ కార్డులలో అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన వ్యక్తులలో చంపాపేట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విష్ణుగౌడ్‌కు మంత్రి పొంగులేటి స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. వచ్చే నెల 3వ వారం నాటికి రాష్ట్రంలో ని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడాని కి ఆధార్ ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని, వీలైనంత త్వరితగతిన దీనిని అమలులోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. స్లాట్‌బుకింగ్ విధానం విజయవం తం కావడంలో అధికారుల పాత్ర ప్రశంసనీయమని, ఇం దుకు కృషి చేసిన అధికారులందరినీ మంత్రి పొంగులేటి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహా పనిచేసి స్టాంప్స్,రిజిస్ట్రేషన్ శాఖకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా, అధికారులు ఏ పనిచేసినా, ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించడమే లక్ష్యంగా ఉండాలని మంత్రి అభిలాషించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్‌ఎ కార్యదర్శి మకరంద్, మీసేవ డైరెక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛ పల్లెలు...
### స్వచ్ఛ పల్లెల కోసం ప్రత్యేక 'యాప్ '
### పారిశుద్ధ్య నిర్వహణపై అధికారుల కసరత్తు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. చెత్త సేకరణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక 'యాప్'ను అందుబాటులోనికి తీసుకురానున్నారు. మరో వారం, పది రోజుల్లో యాప్ అందుబాటులోకి రానుంది. స్వచ్ఛ పల్లెలే లక్ష్యంగా ఈ సరికొత్త 'యాప్'ను రూపొందించారు. ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పంచాయతీల్లో చెత్త సేకరణ సక్రమంగా ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సేకరించిన చెత్తను ఎక్కడ, పడితే డంప్ చేయడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో 'చెత్త' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించగా చెత్త నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా యాప్‌ను రూపొందించారు. ఈ యాప్‌లో పంచాయతీల నిర్వహణకు సంబంధించిన సమాచారంతో పాటు, ప్రతి రోజు కాలువలు, వీధులు, శుభ్రపరిచే సమాచారం, ఫోటోలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. కాగా యాప్‌లో మరో ఆప్షన్‌ను చేర్చారు. ఆ ఆప్షన్ ద్వారా ప్రతి రోజు గ్రామంలో ఎన్ని నివాసాల నుంచి చెత్త సేకరించారు?, ఎంత మేర చెత్త పోగయింది.?, అందులో తడి, పొడి చెత్త ఎంత ?, తదితర సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు అప్ లోడ్ చేయనున్నారు. ఈ యాప్‌లో అప్ లోడ్ చేసిన సమాచారాన్ని అధికారులు పర్యవేక్షిస్తారు. పంచాయతీ కార్యదర్శి మొబైల్ యాప్‌లో 'వేస్ట్ కలెక్షన్ మేనేజ్‌మెంట్' కోసం అదనంగా ఒక ఆప్షనను చేర్చారు.. ఆ ఆప్షన్‌కు ప్రస్తుతానికి 'స్వచ్ఛదనం' అనే పేరు పెట్టారు. యాప్ సహాయంతో సేకరించిన చెత్తను ఎక్కడో ఒక చోట పడేయకుండా చర్యలు తీసుకనేందుకు ప్రణాళికను రూపొందించారు. తడి చెత్తను 60 రోజులో ఎరువుగా మార్చాలని తద్వారా కెజి పొడి చెత్త 60 రోజుల్లో 150 గ్రాముల ఎరువుగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్లాస్టిక్, సీసాలు వంటి పొడి చెత్తను ప్లాస్టిక్ డిస్ పోస్ కేంద్రాలకు తరలించాలి లేదా. వాటిని విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో వాటిని గ్రామాల్లో డంప్ చేయకూడదని అధికార యంత్రాంగం నిర్ణయించింది. గ్రామాల్లో ఒక్కో వ్యక్తి ద్వారా కనీసం 100 గ్రాముల చెత్త వస్తుందని అంచనా వేశారు. అందుకు అనుగుణంగా ఆయా గ్రామాల్లో అంత మేర చెత్త సేకరణ జరగకపోతే పారిశుధ్య నిర్వహణ సరిగా లేనట్టుగా భావించి, వెంటనే పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేసి, ఆ చేత్త సేకరణ ప్రక్రియను మెరుగు పరిచేలా అధికారులు తగిన ఆదేశాలు జారీ చేయాలని నిర్ణయించారు. 'యాప్' ద్వారా నిత్యం చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛదనం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## సరుకు రవాణాలో ఎస్‌సిఆర్ రికార్డు
### ఏప్రిల్ నెలలో 12.363 మిలియన్ టన్నుల సరుకు రవాణా
### అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్‌సిఆర్ జిఎం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సరుకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) మరో రికార్డును నమోదు చేసింది. సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును తదుపరి స్థాయికి చేరుస్తూ 2025 ఏప్రిల్ నెలలో 12.363 మిలియన్ టన్నులను నమోదు చేసింది. ఇది గడచిన ఏ సంవత్సరంలోనైనా ఏప్రిల్ నెలలో నమోదుచేసిన సరకు రవాణాలో అత్యధికం. ఇంతకు మునుపు అత్యుత్తమ సరుకు రవాణా 11.640 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ లోడింగ్ ఏప్రిల్ 2024లో నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే సరుకు రవాణా లోడింగ్ 6 శాతం వృద్ధిని సాధించిందినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఎస్‌సిఆర్ తెలియజేసిన వివరాల ప్రకారం ఇనుప ఖనిజం, సిమెంట్ వస్తువుల లోడింగ్‌లో గణనీయమైన పెరుగుదల కారణంగా పెరుగుతున్న లోడింగ్ ప్రధానంగా సాధ్యమైంది. సిమెంట్ లోడింగ్ 3.243 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 2.740 మిలియన్ టన్నులతో పోలిస్తే 18 శాతం ఎక్కువ. ఇనుప ఖనిజ లోడింగ్ 0.765 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 0.550 మిలియన్ టన్నులతో పోలిస్తే 39 శాతం ఎక్కువ. జోన్ ప్రధాన లోడింగ్ వస్తువు అయిన బొగ్గు ఈ నెలలో 6.100 మిలియన్ టన్నుల లోడింగ్‌తో అత్యుత్తమంగా దోహదపడింది. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 6.150 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఎస్‌సిఆర్ మొత్తం ఆహార ధాన్యాలు 0.502 మిలియన్ టన్నులు, ఎరువులు 0.507 మిలియన్ టన్నులు, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు 0.430 మిలియన్ టన్నులు, కంటైనర్లు 0.185 మిలియన్ టన్నులు, ఇతర వస్తువులు 0.631 మిలియన్ టన్నులు రవాణా చేసింది. విస్తృతస్థాయిలో అధికారులు, సిబ్బంది చొరవ, ప్రత్యేక చర్యలను అమలు చేయడం ద్వారా జోన్ తన సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. వ్యాగన్ల సరఫరాను క్రమబద్ధీకరించడానికి, సరుకు రవాణా రైళ్ల కదలికను పర్యవేక్షించడానికి జోన్ చురుకైన రీతిలో ముందుకు సాగుతోందని ఎస్‌సిఆర్ వెల్లడించింది.

**అధికారులు, సిబ్బందికి ఎస్‌సిఆర్ జిఎం అభినందనలు**

సరుకు రవాణాలో అద్భుతమైన విజయానికి అన్ని విభాగాలు చేసిన సమన్వయ కృషిని ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రశంసించారు. జోన్ ప్రధాన మౌలిక సదుపాయాల పనులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రత్యేక రైళ్లను నడుపుతున్నప్పటికీ, ప్రయాణీకుల, సరుకు రవాణా కార్యకలాపాలను జాగ్రత్తగా ప్రణాళిక వేయడం వల్లే ఈ అద్భుతమైన విజయం సాధించామని ఆయన పేర్కొన్నారు. ఈ విజయానికి దోహదపడిన అధికారులు, సిబ్బంది కృషిని ఆయన ప్రశంసించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా విభాగంలో రికార్డు వార్షిక పనితీరును సాధించడానికి అదే వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

## అటారీ–వాఘా సరిహద్దు మూసివేత

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ జాతీయులు స్వదేశానికి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందుకోసం వివిధ వీసాదారులకు విధించిన గడువు ఏప్రిల్ 30తో ముగిసింది. ఈ క్రమంలోనే వాఘా అటారీ సరిహద్దును తాజాగా పూర్తిగా మూసేసినట్లు సంబంధిత వర్గాల వెల్లడించాయి. అయితే, అంతకుముందు ఈ గడువును ప్రభుత్వం సవరించిందనే వార్తలు వచ్చినప్పటికీ దీనిపై స్పష్టత లేదు. అటారీ–వాఘా సరిహద్దు ప్రస్తుతం పూర్తిగా మూసివేశారు. ఇరు దేశాల ప్రజలు రాకపోకలు సాగించే వీలులేదు అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో ఉన్న 125 మంది పాకిస్థానీలు బుధవారం స్వదేశానికి వెళ్లిపోయారు. దీంతో గడిచిన ఏడు రోజుల్లో భారత్‌ను వీడినవారి సంఖ్య 911కు చేరినట్లు సమాచారం. మరోవైపు పాకిస్థాన్‌లో ఉన్న 15 మంది భారతీయులు సరిహద్దు దాటి స్వదేశానికి చేరుకున్నట్లు తెలిసింది.



## విద్యుదాఘాతానికి ఆవు మృతి

### అధికారుల నిర్లక్ష్యం కారణమని బాధితుడి ఆరోపణ

### రూ. 2 లక్షల వరకు నష్టమని ఆవేదన

**ప్రజాపక్షం/షాబాద్ :** మల్లారెడ్డి గూడలో విద్యుత్ ఘాతానికి పాడి ఆవు మృతి చెందింది. బాధితుడు రైతు మీసాల వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తన పొలంలో ఉన్న స్తంభానికి సపోర్ట్ వైరు ఉంది, దానికి విద్యుత్ సరఫర అవుతుందని వైరును తొలంగించాలని ఎన్ని సార్లు చెప్పిన విద్యుత్ అధికారులు నిర్లలక్ష్యం చేయడంతో నా ఆవు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని ఆవేధన వ్యక్తం చేశారు. సుమారుగా రూ. 2 లక్షల వరకు నష్టం కల్గిందని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి నాకు న్యాయం జరిగేలా చూడలని రైతు వెంకటయ్య కోరుతున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే వచ్చి సపోట్ వైరు తొలగించాలని వేడుకుంటున్నాడు.



## పోస్టాఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**ప్రజాపక్షం/గండిపేట :** నార్సిగి మున్సిపాలిటీ పరిదిలోని మంచిరేవులలో ఓల్డ్ గ్రామపంచాయతి కార్యాలయం వద్ద నూతన పోస్ట్ ఆఫీస్ ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిరేవులలో పోస్ట్ ఆఫీస్ శాఖను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం వృద్ధులకు, వితంతులకు, సామాజిక పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేష్, నార్సింగి మార్కెట్ చైర్మన్ వేణు గౌడ్, నార్సింగి మున్సిపల్ మాజీ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకతీతంగా అభివృద్ధి : ఎంపి ఈటల



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** పార్టీల అతీతంగా అభివృద్ధి కోసం పాటు పడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధులకు ఉంటుందని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయం భవనం శంకుస్థానను ఎల్‌బి నగర్ ఎంఎల్‌ఎ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీకార్పొరేటర్లు ముద్దగోని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సామ రంగారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్‌గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు నరసింహయాదవ్, సదాశివుడు, చింత రవికుమార్‌గుప్తా, శశిధర్‌రెడ్డి, కాలనీ వాసులు జైపాల్‌రెడ్డి, పంపన వెంకటేశ్వర రావు, చందర్ రావు, పేరంటాలయ్య, విశ్వనాథం, ఎయల్ యన్ శాస్త్రి, సిద్దా సాహేబ్ పాల్గొన్నారు.

## 'పది' ఫలితాల్లో 'సిద్దార్థ' ప్రభంజనం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వనస్థలిపురంలోని సిద్దార్థ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని 582 మార్కులు సాధించగా, 500 మార్కులకు పైగా 95 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం పాఠశాల చైర్మన్ కంచర్ల ఇంద్రారెడ్డి, కరస్పాండెంట్ కె.నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## 'శ్రీఆదిత్య' విజయకేతనం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో 572/600 మార్కులతో యశ్వంత్, 563 మార్కులతో ప్రజ్వల్, 562 మార్కులతో అమృత, 560 మార్కులతో హన్సిక, వాగిస్ లు అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన మొత్తం 41 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. గురువారం విద్యాసంస్థల చైర్మన్ కెఎస్‌వి సుధాకర్ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినంధించారు. నిరంతరం కృషి చేసిన ఆధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## 'లయోలా' హైస్కూల్ ప్రతిభ



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** పదవ తరగతి ఫలితాల్లో లయోలా హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని లయోలా విద్యాసంస్థల చైర్మన్ రంగినేని వెంకట్‌రావు తెలిపారు. సిహెచ్.నిత్య 580 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని వెల్లడించారు. 8మంది విద్యార్థులు గణితంలో నూరు శాతం మార్కులు సాధించగా, 560పైగా 18 మంది, 550పైగా 43 మంది విద్యార్థులు సాధించారన్నారు. గురువారం విద్యార్థులను అభినందించారు.

## ఉదయం శంకుస్థాపన..సాయంత్రం ధ్వంసం

### ప్రోటోకాల్ పాటించలేదని కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆరోపణ

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీలో గ్రంథాలయం భవనం శంకుస్థాపన గురువారం ఉదయం ఎంపి ఈటెల



రాజేందర్, ఎంఎల్‌ఎ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డి నగర్ డివిజన కార్పొరేటర్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం శిలాఫలకంను బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు ధ్వంసం చేశారు. అధికారుల తప్పిదాలతో శిలాఫలకం ఏర్పాటు చేశారని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ లచ్చిరెడ్డి కోరారు. దీనిపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వనస్థలిపురం సిఐ శ్రీనివాస్ తెలిపారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై కాంగ్రెస్ నేత గోపిరెడ్డి ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పై కాంగ్రెస్ నేత గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువారం బిఎన్



రెడ్డి నగర్ డివిజన్లోని ఎన్జీవోస్ కాలనీలో గ్రంథాలయ భవన నిర్మాణ భూమి పూజ సందర్భంగా హాజరైన ఎంఎల్‌ఎ సుధీర్‌రెడ్డి.. వెళ్ళిపోతూ చంద్రశేఖర్ రెడ్డి ఎక్కడా..? అతని సంగతి చూస్తానంటూ కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడినట్లు చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై బెదిరింపులకు పాల్పడిన సుధీర్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదులో కోరారు

## వర్షకాలంలోపు వరద నీటి

# డ్రెయిన్ పనులు పూర్తి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రానున్న వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ పనులు, అసంపూర్తిగా ఉన్న నాలా అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగోల్ సాయి నగర్ నుండి ఆర్‌టిఓ కార్యాలయం సుమారు 350 మీటర్ల వర్షపు నీటి పారుదల బాక్స్ డ్రెయిన్ పనులు, ఉప్పల్ ఎస్‌ఆర్‌డిపి నేషనల్ హైవే ఫ్లైఓవర్ పనులు, బైరామల్ గూడ ఫ్లైఓవర్ కింద బ్లాక్‌లో వివిధ క్రీడలను ప్రోత్సహించేందకు చేపట్టిన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్‌బినగర్ జోన్‌లో లోతట్టు ప్రాంతాల్లో వరదముంపు నివారణకు చేపట్టిన వర్షపు నీటి పారుదల డ్రెయిన్లు, ఎస్ఎన్‌డిపి ద్వారా చేపట్టిన నాలా అసంపూర్తి పనులన్నింటిని వచ్చే వర్షాకాలంలోపు పూర్తి చేసేందుకు తగిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉన్న నేపథ్యంలో తనకు తెలిపాలన్నారు. బైరామల్ గూడ ఫ్లైఓవర్ కింద బ్లాక్‌లో క్రీడలను ప్రోత్సహించేందుకు 6 బ్లాక్‌లలో చేపట్టనున్న పనులను పరిశీలించి, క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట హాయత్‌నగర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్లు తిప్పర్తి యాదయ్య, ఆంజనేయులు, ఇంజనీరింగ్ నిర్వహణ ఇఇలు కార్తీక్, రమేష్ బాబు ఉన్నారు.

## స్థాయీసంఘం ఆమోదం తర్వాతే పనులు

### గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి స్థాయీ సంఘం సమావేశంలో వివిధ అభివృద్ధి, పాలన పారమైన అనుమతులకు సంబంధించిన 11 అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం ప్రధాన కార్యాలయంలో స్థాయీసంఘం సమావేశం జరిగింది. సమావేశంలో 9 అంశాలు, 2 ఐటమ్‌లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అదనపు, జోనల్ కమిషనర్లు ఆయా విభాగాలకు సంబంధించిన టెండర్లు తదితర నిర్ణయాలన్నింటిని స్థాయీసంఘంలో ఆమోదం పొందిన తర్వాతే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో కమిషనర్ ఆర్‌వికర్ణన్, సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డాక్టర్ ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, బాతాజబీన్, మహాలక్ష్మి రామన్‌గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సిఎన్‌రెడ్డి, ఎండి బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్‌గౌడ్, బూరుగడ్డ పుష్ప, అదనపు కమిషనర్లు వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, ఎస్. పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రావు, సుభద్ర దేవి, అలివేలు మంగతాయారు, నళిని పద్మావతి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్‌పాటిల్, అనురాగ్‌జయంతి, అపూర్వ్ చౌహాన్, హేమంత్ బోర్కడే, ఎన్.రవికిరణ్, వెంకన్న పాల్గొన్నారు.



# వాడవాడలా ఘనంగా మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో మేడే ను పురస్కరించుకొని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కె.రామస్వామి హాజరై కార్మిక జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దప్పు శివయ్య,కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, గీత పని వరాల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయం ముందు...** మే డే సందర్భంగా ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయ ముందు ఎఐటియుసి జెండాను కార్మిక సంఘం నాయకులు మద్దిలేటి అధ్యక్షతన పాండురంగచారి ఎగురవేశారు. కొత్తపేట్ ఆటో స్టాండ్ వద్ద ఎఐటియుసి జెండాను ఆటో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శివా నాయక్, పాండు నాయక్, రాముడు, రాజు, కృష్ణ, నరసమ్మ, భాగ్యమ్మ,



ఇబ్రహీంపట్నం

అండాలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి పిలుపునిచాచరు. హయత్‌నగర్‌లోని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే ఉత్సవాల్లో ఎల్‌బి నగర్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి పాల్గొని మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి మండల కార్యదర్శి నాగరాజు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, రమావత్ సక్రు నాయక్, పార్టీ కార్యదర్శి శ్రీదేవి, మర్రి శోభన్, అరుణ్‌కుమార్ గౌడ్, సరిత, యమునా, అనిత, సుమతి, సౌజన్య, కవిత, రజిత, రామస్వామి పాల్గొన్నారు.

**భూపేష్‌గుప్తా నగర్‌లో....** మేడే కార్మికుల దినోత్సవాన్ని భూపేష్ గుప్తా నగర్‌లో ఘనంగా నిర్వహించారు. శాఖ కార్యదర్శి రాములు కార్మికుల జెండాను ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఫైమీద, రాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల మహిళా కార్యదర్శి కమల, సైదాబీ, విజయమ్మ, మురళి, రియాజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్‌లో...** సిపిఐ సరూర్ నగర్ డివిజన కార్యదర్శి జిల్లాల కృష్ణ ఆధ్వర్యంలో శంకర్ నగర్, భగత్ సింగ్ నగర్‌లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఎర్ర జెండా కార్మికులకు నిడగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, శ్యామలమ్మ, రమణమ్మ, సాలమ్మ, జోసెఫ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహ్మా విమర్శించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ఆర్టీసి బస్ స్టాండ్, చెర్వు కట్టపై సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.లక్ష్మయ్య, పి నీలమ్మ, నర్ల శ్రీశైలు,కమార్,నర్సింహ్మా పాల్గొన్నారు.



చేవెళ్ల మున్సిపాలిటీ



ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం

### అమరవీరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

**రంగారెడ్డి :** మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించి తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగారెడ్డి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. మే డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండల పరిధిలోని నాగారం, షాబాద్ మండలం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జంగయ్య పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.రామస్వామి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల,సిపిఐ మండల కార్యదర్శి నక్కలి జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కులకు రాజీలేని పోరాటాలు

బాలాపూర్ మండలంలో లెనిన్ నగర్ చౌరస్తాలో మేడే ఉత్సవాలు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పాల్గొని మేడే జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి,సిపిఐ జిల్లా సమితి



శేరిలింగంపల్లి

సభ్యులు శివ నాయక్,పిచ్చి రాజు,శంకరయ్య,బండ యాదమ్మ యాదవ్,చత్రు నాయక్,పాండు నాయక్,రేడ్యా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి :** కార్మిక హక్కుల రక్షణకు సిపిఐ పార్టీ ఎల్లపుడు పోరాడుతూనే ఉంటుందని శేరిలింగంపల్లి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఖానామెట్ ఇజ్జత్‌నగర్, ఇన్నిర్బిట్ మాల్, ఎన్‌టీఆర్ నగర్ , సిఆర్ ఫౌండేషన్, చందానగర్‌లలో సిపిఐ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విచ్చేసి ఎర్ర జెండాలను ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి చందు యాదవ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్య



తుర్కయంజాల్..

క్షులు కోన సుధాకర్, పాపిరెడ్డి కాలనీ కార్యదర్శి రాజు, శేరిలింగంపల్లి ఏఐటీయూసీ అధ్యక్షులు తుపాకుల రాములు, కొండల్, రఘు, నారయణ, వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి ధర్మతేజ, నితీష్ పాల్గొన్నారు.

### కార్మికులారా ఏకంకండి

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యాదయ్య

**తుర్కయంజాల్:** కార్మిక చట్టాల కోసం కార్మికులంతా ఏకం కావాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య కోరారు. గురువారం కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఎఐటియుసి తుర్కయంజాల్ మున్సిపాలిటి సమితి ఆధ్వర్యంలో తుర్కయాంజల్ కూడలిలో ఎర్పాటు చేసిన ఎఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు యాదగిరి మల్లేష్ ఆనంద్ రాఘవేందర్ చెక్క యాదగిరి, బిఓసి నాయకులు పిల్లి కృష్ణ, సుందరమ్మ, సురేషు, భాస్కర్ , రాములు, కోటియా నాయక్, జయపాల్ రెడ్డి పాల్గొన్నారు

**గండిపేట:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గండిపేట మండల్ నార్సింగ్ మున్సిపాలిటీలో బిల్డింగ్ కన్స్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ ల తో కలిసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి సిపిఐ కంట్రోల్ కమిషనర్ నెంబర్ పుస్తకాల నర్సింగరావు మైలార్ దేవుపల్లి చౌరస్తాలో గోరంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శంకరయ్య, సత్యం, మండల కార్యదర్శి స్వామి ,ఓబీసీ కార్యదర్శి బాబురావు, మండల నాయకులు ఎండి కాజాబాయ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎంఏ రియాజ్, ఆఫీస్ సెక్రటరీ సత్యం, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రకాష్, జాషువ, శంకర్, సురేష్, రాజు,మహేందర్, సంగీత, జేగన్, పెంటయ్య, సంతోష, లక్ష్మి, శ్యామలమ్మ పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:** కార్మికుల పక్షాన పోరాడేది ఎర్రజెండానేనని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య గౌడ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో సాగర్ రహాదారిపై కొహెడ క్రాస్ రోడ్డు అటో స్టాండ్ వద్ద మేడే దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బుగ్గరాములు,రవి,వెంకటేశ్,రాజు,భాస్కర్,జైపాల్ రెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్/కొందుర్గు:** షాద్‌నగర్ నియోజకవర్గంలో



గండిపేట



గురువారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 139వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ జెండాను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం. బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ఎగురవేశారు. కార్యక్రమాల్లో తెలంగాణ గ్రామ పంచాయితి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య, రవి, పద్మమ్మ, బచ్చన్న, మల్లేష్, జంగయ్య, కృష్ణయ్య, రాములు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, నాయకులు నర్సింలు, శివారెడ్డి, సత్యం, శ్రీను, నగేష్, పద్మారెడ్డి, స్రవంతి, రైతు సంఘం నాయకులు యాదయ్య, వీరేశం, కె జంగయ్య, రఫీ, నర్సింలు, వెంకటేష్ పాల్గొన్నారు.











హయత్‌నగర్‌లో...



భూపేష్‌గుప్తా నగర్‌లో...



ఎల్‌బి నగర్‌లో...

## క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యానికి సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించుకొంటూ వైద్యులను సంప్రదించటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు సూచించారు. రాచకొండ కమిషనరేట్,రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్‌లు సంయుక్తంగా గురువారం నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి 300 మందికి పైగా పోలీసు సిబ్బందికి వైద్య సేవలందించారు. డిసిపిలు పద్మజ, ప్రవీణ్ కుమార్, అరవింద్, ఉషా విశ్వనాథ్, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరి రాధిక, ఆర్కె ఎస్సీ ఛీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, వైద్యులు డా.కల్పన రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థికి ఎంబిబిఎస్ ఫీజు అందజేత



**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఎంబిబిఎస్ చదువుతున్న పేదింటి విద్యార్థినికి ఫీజు చెల్లించి ఓ డాక్టర్ అండగా నిలిచారు.ఎంబిబిఎస్ చదువుతున్న దళిత విద్యార్థిని చెంచల రాధిక ఈ ఏడాది ఫీజు లక్షలను హెచ్‌బి కాలనీ శ్రీ రామనూజ సేవా ట్రస్టు చైర్మన్ డాక్టర్ ధనంజయ అక్షయ తృతీయ సందర్భంగా వరంగల్ గీతాభవనం యాజ్ఞిక స్వామి వెంకటకృష్ణ అందజేశారు.లక్ష అందుకున్న విద్యార్థిని చెక్కు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎంతో ఎమోషనల్‌గా కృతజ్ఞతలు తెలిపింది. ధనంజయ మాట్లాడుతూ పేదింటి అమ్మాయి భవిష్యత్తులో తన లక్ష్యాన్ని సాధించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

## బిఎంఇయు అధ్యక్షుడిగా జె.ప్రకాశ్ ఎన్నిక

### అత్యవసరంగా సమావేశమైన బిఎంఇయు కార్యవర్గం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జిహెచ్ఎంసి గుర్తింపు ఎన్నికల్లో పలు సార్లు గెలుపు సాధించి, ఉద్యోగులు, కార్మికుల హక్కుల, ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేసిన దివంగత కార్మిక నేత శంకర్ మృతితో ఖాళీ అయిన భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడిగా సికిందరాబాద్ జోనల్ ప్రెసిడెంట్ జె.



ప్రకాశ్‌ను యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికుంది. జిహెచ్ఎంసి ప్రధా న కార్యాలయంలో బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించిన కార్యవర్గం ప్రకాశ్‌ను ఎన్నుకున్నట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి అష్రఫ్ ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు అష్రఫ్, శ్రీధర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలం పాటు జిహెచ్ఎంసి ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన దివంగత కార్మిక నేత శంకర్ ఆశయ సాధనకు యూనియన్‌లోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రకాశ్ మాట్లాడుతూ కార్మిక నేత శంకర్‌తో కలిసి పనిచేసిన చక్కటి అనుభవం తనకుందని, దాన్ని వినియోగించుకుని కార్మికులు, ఉద్యోగులకు తనవంత సేవ చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, ఉపాధ్యాక్షులు పెంటయ్య, జోనల్ అధ్యక్షులు నర్సింగ్, ఆకుల మోహన్ దాస్, అదనపు ప్రధాన కార్యదర్శి పాండు, కార్యదర్శి బాలేశ్ పాల్గొన్నా రు.



## జిహెచ్ఎంసిలో కారుణ్య నియామకాలు చేపట్టాలి : కె.బాలకృష్ణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జిహెచ్ఎంసిలో ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కె. బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు చాలి చాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నెలలు గడుస్తున్నా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాలు ఇవ్వకపోవటం చాలా బాధాకరమన్నారు. వెంటనే కారుణ్య నియమాకాలు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నాయకులు యాదగిరి, ప్రేమానందం, రాము, సుదర్శన్ పాల్గొన్నారు.

### అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న

## రాంకీ ఒప్పందాన్ని రద్దు చేయాల్సిందే

### జిహెచ్ఎంఇయు అధ్యక్షుడు ఊదరి గోపాల్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అనేక అవినీతి అక్రమాలతో కూడకున్న రాంకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (జిహెచ్ఎంఇయు) అధ్యక్షుడు ఊదరి గోపాల్ అన్నారు. మే డే పురస్కరించుకొని గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసి, కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ రాంకీ సంస్థ వేధింపులు తట్టుకోలేక జైల్ గార్డెన్ పార్కింగ్ యార్డులో వినోద్ అనే కార్మికుడు అత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. జిహెచ్ఎంసి చెత్త రవాణా విభాగాన్ని అనేక అక్రమాలతో కూడుకున్న ఒప్పందంతో రాంకీకి అప్పగించారన్నారు. రవాణా విభాగంలో వేలాది మంది డ్రైవర్లు, కార్మికులు ఉపాధి కోల్పోయి, రోడ్డున పడ్డారని గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీకి వందలాది కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని, జిహెచ్ఎంసి సిబ్బందితో తక్కువ ఖర్చుతో చేసే పనిని రాంకీకి ఎక్కువ మొత్తంలో చెల్లించి, పనులు చేయిస్తున్నారని విమర్శించారు. రాంకీ పనులు చేపట్టాక నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారిందన్నారు. గతంలో జిహెచ్ఎంసికి క్లీన్ అండ్ గ్రీన్ లాంటి అవార్డులు వచ్చాయన్నారు. వెంటనే ఈ ఒప్పందంపై సమగ్ర విచారణ జరిపించి, రాంకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని గోపాల్ డిమాండ్ చేశారు. ఎంటమలాజి, వెటర్నరీ, పారిశుద్ధ్య, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, రవాణా విభాగాల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అధికారులను వెంటనే వారి వారి మాతృసంస్థలకు పంపించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు ప్రతినెల ఒకటవ తేదీన వేతనాలు ఇవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.నర్సింగ్ రావు, నాయకులు కె.అమరేశ్వర్, బి.కన్నా, కె.శేఖర్, జి. నర్సింగ్ రావు, ఎం. కృష్ణ, సూర్యప్రకాష్, కిరణ్, కృష్ణ, ట్రాన్స్‌పోర్ట్ రవీందర్, సంజీవ, హనుమంతు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఏ తమ్మిడికుంట పరిశీలన

### అభివృద్ధి పనులను వివరించిన హైడ్రా అధికారులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**చెరువుల అభివృద్ధిలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనులు ఆగకుండా చూడాలని శేరిలింగంపల్లి ఎంఎల్ఏ అరెకపూడి గాంధీ హైడ్రా అధికారులకు సూచించారు. చెరువుల అభివృద్ధికి తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. హైడ్రా ఇంజినీర్లు మోహన్, నాగరాజు, ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌తో పాటు డిపిఆర్‌లు రూపొందించిన విమోస్ టెక్నోక్రాట్స్ కన్సల్టెంట్ యూనస్ తదితరులు గురువారం ఎంఎల్‌ను కలిసి తమ్మిడికుంట అభివృద్ధి పనులను వివరించారు. చెరువులో పూడిక తీత నుంచి ఇన్లెట్, ఔట్లెట్ల ఏర్పాటు, బండ్ నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు తెలిపారు. హైడ్రా అధికారుల తో కలిసి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు నీరు కలవకుండా.. చూడాలని.. వర్షాకాలంలో చెరువు నిండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చాలన్నారు.

## నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు

### కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత అధికారులను అదేశించారు. త్రాగునీరు, ఇందిర్మ ఇళ్లు, ఉపాధి హమి పనులు,రాజీవ్ యువవికాస్, ప్రథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయలు ,ఫించన్లు, తదితర అంశాలపై ఎంపీడిఓ ,ఎంపిఓ ,ఎపిఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తాగా నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి బోర్లు ,పైపులైన్లు మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజురు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రథమిక ఆరోగ్య కేంద్రలల్లో మరమ్మత్తుల పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఆరోగ్య ఉపకేంద్రాల్లో నీటి సరఫరా ,విద్యుత్ పనులు,చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపొందించేందుకు ఉపాధి హమీ పథకం కింద చెక్‌డ్యామ్‌లు ఫామ్స్ ఇంకుడు గుంతల నిర్మాణాలకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను అదేశించారు. మహిళ శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను నిర్దేశించాలని బంకుల ఏర్పాటుకు స్థలాలను నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలు,అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టలని తెలిపారు. కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైనింగ్ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ ,డిపిఓ జయసుద, హౌసింగ్ ఇఇకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

**నీట్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు**

నీట్ 2025 పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్షకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో 5కేంద్రాలను గుర్తించడం జరిగిందని,1193 మంది అభ్యర్తులు హజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్ర 5గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని పోలీసులను అదేశించారు.

విద్యుత్, సీసీటీవి కెమెరాలను అమర్చాలని తెలిపారు. అడ్మిట్ కార్డు పాస్పోట్‌సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకుడదని కలెక్టర్ సూచించారు. మెడికల్ సిబ్బందిని నియమించాలని అన్నారు.

ఎదైన సమాచరం కోసం 08416 235291 ఫోన్ ద్వారా శని ,అధివారం రోజుల్లో ఉదయం 8గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు తెలసుకోవాచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్‌య హర్షచౌదరి డిఈఓ రేణుకాదేవి, అర్‌డిఓ వాసుచంద్ర,డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు






**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం... మేడేను మేడ్చల్ జిల్లాలో గురువారం ఘనంగా జరుపుకొన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగురవేసారు. పలుచోట్ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు పోరాటాల ద్వారా సాధించుకొన్న కార్మిక హక్కులను పాలక వర్గాలు కాలరాస్తూ పెట్టుబడుదారుల ఆర్థిక ఎదుగలకు తోడ్పడుతున్నారంటూ ప్రసంగాల్లో దుయ్యబట్టారు. కార్మిక, కర్షకుల శ్రమను సామ్రాజ్యవాదులు, పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న పాలకులపై కార్మిక వర్గాలు పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని, దీనికి సిద్ధంగా ఉండాలంటూ పిలుపిచ్చారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారంటూ పాలకులను ఆక్షేపించారు.

**మల్లాపూర్‌లో...**మల్లాపూర్ డివిజన్ జనప్రియ బస్టాండ్ భాగ్యనగర్ డిసిఎం డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు





చేసిన ఎర్రజెండాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్ బోస్ ఎగరేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపదను కార్మికులకే దక్కాలన్నారు. ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి. దామోదర్‌రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. శంకర్‌రావు, సిపిఐ నేతలు నారా నర్సింహా, రాఘవేంద్రరావు, ఎఐటియుసి నేతలు శ్రీనివాస్, సుధాకర్, నర్సింహరావు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఎఐఎస్ఎఫ్ నేతలు మహేష్, అజీమ్, ఇంతియాజ్, కిరణ్, భాగ్యనగర్



డిసిఎం డైవర్స్, ఓనర్స్ అసోసియేషన్‌కు చెందిన మోహిన్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నాగోల్‌లో....**న్యూ నాగోల్‌లోని ఎస్వీ ద్యాంగే భవన్ ఎఐటియుసి కార్యాలయం వద్ద సిపిఐ ఎల్బీ నగర్ నియోజకవర్గం



కార్యదర్శి కామ్రేడ్ సామెడి శేఖర్‌రెడ్డి అరుణపతాకం ఎగురవేయగా సిపిఐ పార్టీ నేతలు బోయినపల్లి రాములుగౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ముడతల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్‌లో...**జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో జరిగిన మేడే కార్యక్రమాల్లో కాప్రా మండల సిపిఐ కార్యదర్శి దర్శనం యాదగిరి, మేడ్చల్ నియోజకవర్గం కార్యదర్శి తోటపల్లి శంకర్, గిరిజన సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల లత, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్, ఎఐటియుసి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య, మహిళా సమైక్య కాప్రా మండల అధ్యక్షుడు కోదాటి జయమ్మ, సిహెచ్ మాధవి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

**మౌలాలిలో...**మౌలాలి హౌజింగ్ బోర్డు కాలనీలోని తెలంగాణా భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన మేడే దినోత్సవ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నేతలు దామోదరరెడ్డి, శంకర్రావు,జిల్లా నేతలు నరసింహ, స్వామి దాసు, అడ్డ యూనియన్ అధ్యక్షుడు కె స్వామిదాస్, ఉపాధ్యక్షుడు జి.యాకోబు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

**యాప్రాల్‌లో...**అల్వాల్ మండల సమితి ఆధ్వర్యంలో



యాప్రాల్ నుండి సిపిఐ అరుణపతాకాలు ఎగురవేస్తూ హర్షపేట్, కౌకూర్, భరత్‌నగర్, మచ్చ బొల్లారం, ఆల్వాల్‌లు మీదుగా ర్యాలీ నిర్వహించి ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బహిరంగ సభలో పలువురు మాట్లాడుతూ కార్మిక చట్టాలు అమలు చేయటంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. ఎ.బాబు, వై.వెంకటేష్,జంగయ్య, నరేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో...**మల్కాజిగిరిలో సిపిఐ, ఎఐటియుసిల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బి.యాదగిరి, జిల్లా నాయకులు ఎస్.కె. అజీజ్, రాములు, ఎ.ఐవైఎఫ్‌కు చెందిన అబ్దుల్ గని, ఎండి యూసూఫ్, మహ్మద్ నవాబ్, మహిళా నేతలుహేమలత, సుమిత, వాసంతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడ్‌మెట్‌లో...**నేరేడ్‌మెట్ చౌరాస్తాలో కాకతీయనగర్ నిర్మల్ నగర్ లేబర్ అడ్డాలో, వినాయకనగర్ సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ,ఎఐటియుసిలు మేడే కార్యక్రమాలు నిర్వహించారు.

**బోడుప్పల్‌లో :** బోడుప్పల్, ఫీర్జాదిగూడ జంట కార్పొరేషన్‌లలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు



జెండాలు ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కె. ప్రమీ ల, సిహెచ్. మాధవి, దండు రమేష్, కె. మహాలక్ష్మి, లక్ష్మమ్మ, జి.నాగరాజు, శీను తదితరులు పాల్గొన్నారు.

**భారత ఆహారసంస్థ వద్ద వేడుకలు**

**చర్లపల్లిలో :** మేడేను పురస్కరించుకుని భారత ఆహార సంస్థ తెలంగాణ హమాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్, శ్రామిక యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎస్వి శివకుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు శంకర్‌రావు, దామోదర్‌రెడ్డి, టి మల్లయ్య, బొట్టు రమేష్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, నాయకులు మేకల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

**ఇసీఐఎల్‌లో**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) కంపెనీలో కార్మికులు, యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇసీఐఎల్ యూనియన్ జనరల్ సెక్రెటరీ జోషి,ట్రెజరర్ ప్రవీణ్, శ్రీధర్, రాజశేఖర్, బాల కృష్ణ, శ్రీధర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



**అల్వాల్‌లో**

అల్వాల్ మున్సిపల్ కార్యాలయం



ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా రవిచంద్రన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలని ఈనెల 20న జరిగే సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్కృతిక చైర్మన్ వెన్నెల, అణగారిన వర్గాల హక్కుల పోరాట సమితి నాయకుడు సిఎల్ యాదగిరి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, మేడ్చల్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు డిఎన్ శేఖర్, ప్రధాన కార్యదర్శి బిఐ శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి కే.కృష్ణ, మున్సిపల్ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి బి.నరేందర్, అల్వాల్ సర్కిల్ అధ్యక్షులు సయ్యద్ కౌసర్, కే శ్రీనివాస్ రావు ,సంగం కోశాధికారి జే.తిరుపతి, సిపిఐ అల్వాల్ పట్టణ కార్యదర్శులు, మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేశారు.

**దుండిగల్‌లో :**

మే డే సందర్భంగా కార్మికులు గండి మైసమ్మలో సిపిఐ జెండా ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బ కోటి ఆంజనేయులు, బిందారం ఎల్లయ్య, బిక్షపతి, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో :** ఎఐటియుసి ఆధ్వర్యంలో 139వ మేడే సందర్భంగా మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ, హెచ్పీసీఎల్, ఆసుపత్రివద్ద, భవన కార్మిక సంఘం వద్ద ఎఐటియుసి రాష్ట్ర




నాయకులు కల్లూరి జయచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి లోట్టి ఈశ్వర్, దళిత బహుజన పరిరక్షణ కమిటి వ్యవస్థాపకులు దాసరి యోబులు మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా కల్లూరి జయచంద్ర, లొట్టి ఈశ్వర్‌లు మాట్లాడుతూ ఐక్యమత్యంతతో పోరాడితేనే మన సమస్యలను సాధించుకోగలుతామని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు భాగాలుగా విభజించారని దినిని యావత్ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నామన్నారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20వ తేదీన దేశంలోని అన్ని కార్మిక సంఘాలు నిరసనలు జరుపుతున్నట్లు జయచంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రామ్ చందర్, సోమన్న,యాదవ్ సువర్ణ, కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజిగిరిలో:** మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద టిఎన్‌టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకార్మిక నేతలు పత్తి రాములు, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కులు కాపాడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయాలన్నారు.

**శామీర్‌పేటలో సిపిఐ జెండా ఆవిష్కరించిన సాయిలుగౌడ్**

గురువారం మేడే సందర్భంగా శామీర్‌పేట మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ వద్ద సిపిఐ 139వ మేడేను పురస్కరించు



కుని సిపిఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, మేధావులు వారి హక్కుల కోసం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహా, గ్రామ కార్యదర్శి భూమయ్య, సహయ కార్యదర్శి మరళీధర్ రాజు, స్థానికులు పాల్గొన్నారు. అలియాబాద్‌లో నిర్వహించిన మేడే వేడుకల్లో శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ పాల్గొని మే డే శుభాకాంక్షలు తెలిపారు.

**కన్నమ్మ అంత్యక్రియల్లో డిజి సాయిలు గౌడ్**

కాగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాతృమూర్తి పశ్య కన్నమ్మ స్వాతంత్ర్య సమరయోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత గురువారం మృతి చెందారు. దీంతో శామీర్‌పేట నుంచి మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో కలిసి సిపిఐ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు హుజురానగర్‌కు తరలివెళ్లారు. పశ్య కన్నమ్మ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. పశ్య పద్మకు తమ ప్రఘాడ సానుభూతిని తెలిపారు.



ఫోకస్

# వ్యవసాయం

## పశుగ్రాస విత్తనాల దిగుమతులపై పరిమితులు



జన్యుపరంగా మార్పు చెందిన (జీఎం) అల్ఫాల్ఫా (లూసర్న్) పశుగ్రాస విత్తనాలను దేశంలోకి ప్రవేశించకుండా పరిమితం చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పంటపై దిగుమతి సుంకాలను తగ్గించాలని భారతదేశాన్ని అమెరికా కోరుతోంది. అయితే భారత్ నుంచి ఎగుమతి అవుతున్న వస్తువులపై అమెరికా టారిఫ్‌ను పెంచేసిన నేపథ్యంలో, అల్ఫాల్ఫా పశుగ్రాస విత్తనాలపై సుంకాలు తగ్గించడం అసాధ్యంగా మారింది. కాగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు జీఎం విత్తనాలు లేదా వ్యవసాయ ఉత్పత్తుల అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది. పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ప్రకారం జన్యుపరంగా మార్పు చెందిన విత్తనాలు లేదా జంతువుల ప్రవేశాన్ని నియంత్రించే అధికారం భారత ప్రభుత్వానికి ఉంది. అమెరికా పశుగ్రాసం అల్ఫాల్ఫా శాస్త్రీయ నామం మెడికాగో సాటివా. అల్ఫాల్ఫా అనేదిఅరబిక్ పదం అల్ఫాస్ఫాసా నుండి వచ్చింది, దీని అర్థం ఉత్తమ మేత. ఇది విటమిన్లు (ఎ, సి, కె, బి విటమిన్లు), ఖనిజాలు (కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం), మొక్కల ఆధారిత ప్రోటీన్లు , ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో నిండిన అత్యంత పోషకమైన మొక్క . దీనిని పశుగ్రాసంగా విస్తృతంగా ఉపయోగిస్తారు. ఆరోగ్య ప్రయోజనాల కోసం మానవులు కూడా దీనిని వినియోగిస్తారు. ఇది పప్పుదినుసు మొక్క కావడంతో , వాతావరణం నుండి నత్రజనిని నేలలోకి స్థిరీకరించే సామర్థ్యం దీనికి ఉంది. అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద అల్ఫాల్ఫా ఉత్పత్తిదారు. ఇక్కడ దీనిని ఎక్కువగా వర్షాధార పరిస్థితులలో పండిస్తారు. ఇప్పుడు అమెరికా నుంచి దిగుమతయ్యే అల్ఫాల్ఫా విత్తనాలపై సుంకాలను తగ్గించాలన్న ప్రతిపాదనకు భారత్ ఎంతవరకూ సానుకూలంగా స్పందిస్తుందో చూడాలి.

# తగ్గుతున్న వ్యవసాయిక ఆదాయం



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ వ్యవసాయ ఆదాయం తగ్గుతున్నది. వ్యవసాయ రంగాన్ని వేధిస్తున్నది. గత కొన్ని దశాబ్దాలుగా భారతదేశంతో పాటు అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎదురవుతున్న ఒక ప్రధాన సమస్య ఇది. దీనికి సంబంధించిన ముఖ్య కారణాలు, ప్రభావాలు, పరిష్కార మార్గాలను సమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ ఆదాయం తగ్గడానికి ముఖ్య కారణాల్లో ఉత్పత్తి ఖర్చుల పెరుగుదల ప్రధానమైనది. ఎరువులు, విత్తనాలు, నీటి పంపకాలు, పనివారు ఖర్చులు ఎక్కువ కావడం. అప్పులు తీసుకుని వ్యవసాయం చేయడం వల్ల లాభం తగ్గిపోతున్నది. పంట ధరల అస్థిరత కూడా ఆదాయ క్షీణతకు కారణమవుతున్నది. మార్కెట్లో పంటలకు సరైన ధర రాకపోవడం. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) అందుబాటులో లేకపోవడం లేదా అమలులో లోపాలు వంటి సమస్యలు రైతులను వేధిస్తున్నాయి. వర్షాభావం, వరదలు, మిగతా ప్రకృతి విపత్తులు వంటి వాతావరణ మార్పులు పంట నష్టాన్ని పెంచుతున్నాయి. పంటలకు సోకుతున్న తెగుళ్లు..వ్యాధులు కూడా రైతు ఆదాయ క్షీణతకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న తెగుళ్లు, పురుగుమందులపై వ్యతిరేకత వల్ల దిగుబడి తగుతున్నది. రైతు ఆదాయాన్ని దెబ్బతీస్తున్న సమస్యల్లో చిన్న కమతాల అంశం కూడా ఉంది. రైతుల భూములు చిన్నవుగా ఉండడం వల్ల స్థిర ఆదాయం పొందలేకపోతున్నారు. మధ్యవర్తులు, దళారులు రైతుల ఆదాయాన్ని గండికొడుతున్నాయి. రైతులు నేరుగా మార్కెట్‌కి వెళ్లలేక, మధ్యవర్తులపై ఆధారపడడం వల్ల ఆదాయం తగ్గిపోతున్నది. ఫలితంగా రైతుల అప్పుల భారం పెరుగుతున్నది. కుటుంబాల జీవన ప్రమాణం తగ్గుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు, నిరుద్యోగిత పెరుగుతున్నది. కొన్ని సందర్భాల్లో రైతుల ఆత్మహత్యలకు దారితీస్తోంది. ఈ సమస్యకు పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. అందులో ముందుగా, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ప్రధానమైనది. సేంద్రీయ సాగు, మైక్రో ఇరిగేషన్ వంటి తక్కువ ఖర్చు విధానాలను ప్రోత్సహించాలి. పంటలకు సరైన ధర, న్యాయమైన ఎంఎస్‌పి అమలు, ఇ–నామ్ వంటి డిజిటల్ మార్కెట్లకు చేరువ చేయాలి. ఇన్సూరెన్స్,సబ్సిడీలను అందుబాటులోకి తేవాలి. పంట నష్టాలకు బీమా వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. పంటలకు విలువ జోడించేందుకు ప్రాసెసింగ్ యూనిట్లు, స్మార్ట్ గోదాములు మొదలైనవి అభివృద్ధి చెందితే, రైతు ఆదాయం పెరుగుతుంది. సాంకేతిక విద్యను రైతులకు అందించడం అత్యవసరం. వారికి ఎఐ, ఎల్‌ఒటి వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇప్పించాలి. స్థూలంగా చెప్పాలంటే, వ్యవసాయ ఆదాయం తగ్గుదల అనేది ఒక సంక్లిష్ట సమస్య. దీని పరిష్కారం కోసం ప్రభుత్వ మద్దతు, రైతుల అవగాహన, సాంకేతికత వినియోగం అన్నీ సమన్వయంగా అవసరం.

## ఆధునిక వ్యవసాయం నేటి అవసరం

'ఆధునిక వ్యవసాయం' అంటే పాత పద్ధతులకంటే మెరుగైన, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా సాగు చేసే వ్యవసాయాన్ని ఉద్దేశిస్తారు. అత్యాధునిక సాంకేతిక విజ్ఞానంట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వ్యవస్థల అభివృద్ధికి తోడ్పడుతాయి. ఎక్కువ దిగుబడి, రోగనిరోధకత కలిగిన వి. జెనెటిక్ మోడిఫైడ్ పంటల వినియోగం కూడా ఆధునిక వ్యవసాయ విధానాల్లో ప్రధానమైనది. ఆర్గానిక్, సస్టైనబుల్ పద్ధతులను కూడా అవలంభించడం ఆధునిక వ్యవసాయంలో భాగమైంది. భూమి పాడవకుండా, పర్యావరణ హితమైన విధానాలతో సాగు చేయడం ఈ విధానాల్లో సాధ్యమవుతుంది.డిజిటల్ వ్యవసాయం ఇటీవల కాలంలో విస్తృతమవుతున్నది. డ్రోన్లు, శాటిలైట్ పిక్చర్లు, మొబైల్ యాప్స్ ద్వారా పంట పరిస్థితిని మానిటరింగ్ చేస్తున్నారు. ఫెర్టిగేషన్, హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి ఆధునిక సాగు సాంకేతికతలతో బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయి. దిగుబడిలో పెరుగుదల నీటి, ఎరువుల వినియోగంలో తగ్గింపు, శ్రమ ఆదా వంటి అంశాలు కూడా ఆధునిక వ్యవసాయంలో కీలకమైనవి. మార్కెట్‌కు వేగంగా ఫలితాలు అందించడం ఓ చిన్న ఉదాహరణ. పూర్వంలో రైతులు వర్షానికే ఆధారపడి సాగు చేసేవారు. ఇప్పుడు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అవసరమైనన్ని నీటి బొట్లు మాత్రమే ఇవ్వడం వల్ల నీటి వృథా తగ్గింది. పంటలు మెరుగ్గా పెరుగుతున్నాయి.



## భూసార పరిరక్షణలో కృత్రిమ మేధస్సు..



ఇటీవల కాలంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ ఎఐ) అన్ని రంగాల్లోనూ ప్రధాన పాత్ర పోషిస్తోంది. వ్యవసాయ రంగానికి సంబంధించి, భూసార పరిశీలన, పునరుత్పత్తి, వ్యవసాయ వ్యవస్థల పరిరక్షణకు ఎఐ ఆధారిత పద్ధతులు ఒక నవీన మార్గాన్ని అందిస్తున్నాయి. ఎఐ ఆధారిత సెన్సార్లు, ఉపగ్రహ చిత్రాల ద్వారా భూమి నాణ్యత, తేమ స్థాయి, ఎరువుల అవసరం మొదలైన వివరాలను సులభంగా విశ్లేషించవచ్చు. ఉదాహరణకు డ్రోన్ లేదా జిఐఎస్ పద్ధతులతో భూమి లోపల జీవసారం స్థాయిని గుర్తించగలగడం. అదే విధంగా ఎఐ మోడళ్లను ఉపయోగించి భవిష్యత్తులో ఎక్కడ భూసార క్షయం జరగొచ్చో ముందుగానే అంచనా వేయవచ్చు. ముందస్తుగా నియంత్రణ చర్యలు చేపట్టడం సాధ్యమవుతుంది. ఎఐ వాడటం వల్ల రైతులు ఎక్కడ ఎన్ని ఎరువులు, నీరు వాడాలో ఖచ్చితంగా నిర్ణయించగలుగుతారు. ఇది భూమిని అధికంగా వినియోగించకుండా పరిరక్షిస్తుంది. ఎఐ సాంకేతికత భూమి పై ఒత్తిడిని తగ్గిస్తుంది. భూసార నష్టం నివారిస్తుంది. ఎఐ ఆధారిత భూగర్భ పటాలు తయారు చేసి, ఏఏ ప్రదేశాల్లో నేల బలహీనంగా ఉందో గుర్తించవచ్చు. భవిష్యత్తులో పంటల ప్రణాళికకు ఎఐ సహకరిస్తుంది. రిమోటు సెన్సింగ్, డేటా విశ్లేషణ, రిమోటు సెన్సింగ్‌తో కూడిన ఇమేజ్ ప్రాసెసింగ్ ద్వారా వాస్తవిక భూసార స్థితిని నిరంతరం ట్రాక్ చేయవచ్చు. ఉదాహరణకు గూగుల్ ఎర్త్, సెంటినల్ శాటిలైట్ ఇమేజరీ ఆధారంగా భూసార క్షయాన్ని గుర్తించడం తదితరాలు. నిపుణుల సలహాల ఆటోమేషన్ ఎఐ చాట్బాట్లు లేదా మొబైల్ యాప్స్ రైతులకు వ్యక్తిగత సలహాలు ఇస్తున్నాయి. పంటల కోసం సరైన భూమి ఎంపిక, ఎరువుల మోతాదులు మొదలైన అంశాలపై వివరాలను అందిస్తున్నాయి. ఎఐ వ్యవసాయ రంగాన్ని 'ప్రతిస్పందనాత్మకంగా' మారస్తుంది. భూమి మార్పులకు వేగంగా స్పందించే వ్యవస్థగా మారుతుందది. ఇది భూసార పరిరక్షణలో ఎఐ సాంకేతికతను ఒక విప్లవాత్మక మార్పుగా చెప్పవచ్చు.

## వాణిజ్య పంటలతో అధిక లాభాలు..



సాంప్రదాయ సేద్యంతో పోలిస్తే, వాణిజ్య పంటలకు అత్యధిక డిమాండ్ ఉంది. వాణిజ్య పంటలు అనేవి ప్రధానంగా మార్కెట్‌లో అమ్మేందుకు, లాభం కోసం పండించే పంటలు. ఇవి రైతుల ఆర్థిక ఆదాయాన్ని పెంచడం కోసం సాగు చేస్తారు. తినడానికి మాత్రమే కాకుండా పరిశ్రమలకు ముడి పదార్థాలుగా కూడా ఇవి ఉపయోగపడతాయి. పత్తి (Cotton), జౌళి (Jute), చెరకు (Sugarcane), పొగాకు (Tobacco), కాఫీ (Coffee), టీ (Tea), మిర్చి (Chilli), నూనె గింజలు (Oilseeds — సన్ఫ్లవర్, గ్రౌనట్, సోయాబీన్ మొదలైనవి), మసాలా పంటలు (Spices/ మిరియాలు, ఏలకులు మొదలైనవి) వంటివి ప్రధాన వాణిజ్య పంటలు. వాణిజ్య పంటలు మార్కెట్ అవసరాల ఆధారంగా సాగు చేయబడతాయి. వీటి సాగుకు అధిక పెట్టుబడి అవసరం. ఎక్కువ మొత్తంలో నీరు, ఎరువులు అవసరపడవచ్చు. విదేశీ మారకం సంపాదనకు సహాయపడతాయి.

# క్రీడ

## రాజస్థాన్‌పై ముంబై ఘన విజయం



ఐపిఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్ వేదికగా గురువారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్ లో సమష్టిగా చెలరేగిన ముంబై ఇండియన్స్ 100 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో ముంబై టాప్ 4 బ్యాటర్లు చెలరేగగా.. బౌలింగ్‌లో కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, బుమ్రా రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్(38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61), రోహిత్ శర్మ(36 బంతుల్లో 9 ఫోర్లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. సూర్యకుమార్ యాదవ్(23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48 నాటౌట్), హార్దిక్ పాండ్యా(23 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 48 నాటౌట్) మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో మహీష్ తీక్షణ, రియాన్ పరాగ్ చెరో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. జోఫ్రా ఆర్చర్(27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 30) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో కర్ణ్ శర్మ(3/19), ట్రెంట్ బౌల్ట్(3/28) మూడేసి వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా(2/15) రెండు వికెట్లు పడగొట్టాడు. దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా తలో వికెట్ తీసారు. 12 ఏళ్ల సుదర్ఘీ నిరీక్షణ తర్వాత జైపూర్ గడ్డపై ముంబై ఇండియన్స్ విజయం సాధించింది. 218 పరుగుల భారీ లక్ష్యచేధనలో రాజస్థాన్ రాయల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ(0), యశస్వి జైస్వాల్(13) తీవ్రంగా నిరాపరిచారు. తొలి ఓవర్‌లోనే వైభవ్ సూర్యవంశీ చెత్త షాట్‌తో వికెట్ పారేసుకోగా.. యశస్వి జైస్వాల్‌ను బౌల్ట్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నితీష్ రాణా(9)ను బౌల్ట్ పెవిలియన్ చేర్చగా.. రియాన్ పరాగ్(16) బుమ్రా ఔట్ చేశాడు. షిమ్రాన్ హెట్‌మైర్(0)ను సూర్య స్టన్నింగ్ క్యాచ్ సాయంతో బుమ్రా డకౌట్ చేసి రాజస్థాన్ రాయల్స్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు. పవర్ ప్లేలోనే 5 వికెట్లు కోల్పోవడం రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించింది. టాప్5 బ్యాటర్లు ఏ ఈ ఇద్దరూ ఆచితూచి ఆడినా మ్యాచ్ ఆఖరి వరకు సాగేది. వైభవ్ సూర్యవంశీ వైఫల్యం రాజస్థాన్ రాయల్స్ కొంపముంచింది. ఇంపాక్ట్ ప్లే యర్ శుభమ్ దూబే(15) కూడా రాజస్థాన్ రాయల్స్‌ను గట్టెక్కించలేకపోయారు. జోఫ్రా ఆర్చర్ (30) పోరాడినా.. మహీష తీక్షణ(2), కుమార్ కార్తీకేయ(2) వరుసగా పెవిలియన్ చేరారు. జోఫ్రా ఆర్చర్‌ను బౌల్ట్ ఔట్ చేసి ముంబై విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## క్రికెట్‌లో ఏజ్ ఫ్రాడ్ విజేందర్ సింగ్ ట్వీట్ వివాదం

14 ఏళ్ల వయస్సులోనే 35 బంతుల్లోనే శతకం బాది అతిపిన్న వయస్సులోనే సెంచరీ చేసిన భారతీయ ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ రికార్డును సాధించాడు. అనంతరం అతడి వయస్సుపై చాలా మంది కామెంట్లు చేశారు. అతడి 14 కంటే ఎక్కువగానే ఉంటుందని.. కానీ తక్కువగా చూపిస్తున్నాడని విమర్శలు గుప్పించారు. తాజాగా క్రికెటర్లు తక్కువ వయస్సును చూపి ఆడుతున్నారని భారత మాజీ బాక్సర్ విజేందర్ సింగ్ చేసిన ట్వీట్ వివాదం అవుతోంది. ఆయన ఐపిఎల్ స్టార్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి టార్గెట్ చేసి ఉంటారని నెటిజన్లు భావిస్తున్నారు. ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ బీహార్ కుర్రాడు 35 బంతుల్లో సెంచరీ కొట్టి రికార్డులకెక్కాడు. తాజాగా బాక్సర్ విజేందర్ సింగ్ తన ట్వీట్‌లో క్రికెటర్లను విమర్శించాడు. కొంత మంది క్రికెటర్లు వయస్సు తక్కువ చెప్పి ఆడుతున్నారని తన ట్వీట్‌లో వ్యాఖ్యాన్నించాడు.

## మహిళల టీ–20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదల




మహిళల టీ20 ప్రపంచ కప్ తేదీలను ఐసిసి ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లు ఒకదానితో ఒకటి తలపడతాయి. మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచ కప్ ఫైనల్ జులై 5న లండన్‌లోని లారడ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 33 మ్యాచ్‌లు ఉంటాయి. ఇది 24 రోజుల పాటు కొనసాగుతుంది. ఈ సారి 12 జట్లు పాల్గొంటాయి. 2026లో ఇంగ్లాండ్‌లో జరగనున్నమహిళల టీ20 ప్రపంచ కప్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. మే 1న లారడ్స్‌లో జరిగిన కార్యక్రమంలో వేదికలు, తేదీలను ప్రకటించారు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, సౌతాంప్టన్‌లోని హాంప్‌షైర్ బౌల్, లీడ్స్‌లోని హెడింగ్లీ, మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్, బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్ కూడా ఈ టోర్నమెంట్‌కు వేదికలుగా ఉంటాయి. భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, ఇంగ్లాండ్ ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రపంచ కప్‌లో తమ స్థానాన్ని నిర్ధారించుకున్నాయి. మిగిలిన జట్లను వచ్చే ఏడాది జరిగే క్వాలిఫయర్స్ నుంచి ఎంపిక చేస్తారు. ఐసిసి చైర్మన్ జైషా మాట్లాడుతూ.. 'వేదిక నిర్ధారణ ఒక ముఖ్యమైన క్షణం. మనం 2026 ఐసిసి మహిళల టీ20 ప్రపంచకప్ వైపు అడుగులు వేస్తున్నాం. ఈ టోర్నమెంట్ ప్రపంచంలోని అత్యుత్తమ కీడాకారిణులను ఒక చోట చేర్చుతుంది. ఇది నైపుణ్యం, క్రీడాస్ఫూర్తికి ఒక వేడుక అవుతుంది.' అని అన్నారు. యూకేలో అన్ని జట్లకు ఎల్లప్పుడూ అపారమైన మద్దతు లభించిందని ఆయన చెప్పుకొచ్చారు. గతంలో కూడా మనం దీనిని చూశామన్నారు. 2017లో లారడ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్ ఒక చిరస్మరణీయ క్షణమని గుర్తు చేసుకున్నారు. మహిళా క్రికెట్ అభివృద్ధిలో ఇది ఒక మైలురాయి అని అన్నారు. ఫైనల్ కు లారడ్స్ కంటే మెరుగైన ప్రదేశం మరొకటి ఉండదని తాను భావిస్తున్నానన్నారు. 2017 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మహిళల క్రికెట్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లిందని జైషా అన్నారు.

### ఫార్మాట్ ఇలా..

12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. ఒక్కొక్క గ్రూపులో ఆరు జట్లు ఉంటాయి. దీని తర్వాత నాకౌట్ దశ, ఫైనల్ ఉంటుంది. న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్లు. గత ఏడాది అక్టోబర్‌లో దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో లారా వోల్వార్డ్ట్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికాను 32 పరుగుల తేడాతో ఓడించారు. భారతదేశం ఇంకా ఈ టైటిల్ గెలవలేదు. 2020లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ ఫైనల్ ఆడింది.



## ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు సాలిడ్ ప్రాజెక్టులు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే మెగాస్టార్‌కి ఈ మధ్య కాలంలో పలు అరుదైన గౌరవాలు కూడా వరించిన సంగతి తెలిసిందే. అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎంటర్‌టైన్‌మెంట్ రంగం పరంగా వేవ్స్ అంటూ స్టార్ట్ చేసి ఇండియన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ని అత్యాధునిక సదుపాయాలతో గ్లోబల్ లెవెల్లో పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఈ మధ్యలో టెలివిజన్ యాడ్స్ కూడా వస్తుండగా ఈ వేవ్స్ సమిట్ నేడు ముంబై జాస్మిన్ హాల్‌లో అట్టహాసంగా నేడు జరిగింది. అయితే ఈ ఈవెంట్ కోసం దేశ వ్యాప్తంగా అనేకమంది బిగ్ స్టార్స్ కూడా వచ్చారు. ఇలా మెగాస్టార్ చిరంజీవి కూడా హాజరు కాగా తనతో పాటుగా సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే మోహన్ లాల్ ఇంకా బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్‌లు కూడా వచ్చారు. ఇలా ఈ అందరి బిగ్ స్టార్స్ సమాహారం కలిసిన కొన్ని రేర్ పిక్స్ సోషల్ మీడియాలో సినీ వర్గాల్లో వైరల్‌గా మారాయి. మరి చిరు మిడిల్‌లో కనిపిస్తూ ఈ ఇతర బిగ్ స్టార్స్ అంతా కనిపించడం ఇపుడు బ్యూటిఫుల్ మూమెంట్‌గా మారింది.


## తారక్ పుట్టినరోజు ఎన్‌టిఆర్, నీల్.. సినిమా టైటిల్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్‌టిఆర్ హీరోగా ఇపుడు చేస్తున్న అవైటెడ్ చిత్రాల్లో దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో చేస్తున్న భారీ చిత్రం అందరికీ తెలిసిందే. ఎన్‌టిఆర్ కెరీర్‌లో 31వ సినిమాగా ప్లాన్ చేసిన ఈ ప్రాజెక్టుపై ఎనలేని అంచనాలు ఉన్నాయి. అయితే ఈ చిత్రం నుంచి మేకర్స్ రీసెంట్ గానే రెండు సాలిడ్ అప్డేట్స్ కూడా ఇచ్చేసారు. సినిమా తాలూకా కొత్త రిలీజ్ డేట్ అలానే గ్లింప్స్ రిలీజ్‌లని ఖరారు చేశారు. అయితే సినిమాకి డ్రాగన్ అనే టైటిల్ ని లాక్ చేసినట్టుగా ఎప్పుడు నుంచో రూమర్స్ ఉన్నాయి. మరి ఈ టైటిల్ సహా గ్లింప్స్ ఇంకా క్రేజీ మాస్ పోస్టర్స్ అన్నీ కూడా తారక్ పుట్టినరోజు కానుక గానే బయటకి రానున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. మరి టైటిల్ డ్రాగన్ అనే ఉంటుందా లేక మరో టైటిల్ పెడతారా అనేది వేచి చూడాల్సిందే.

# రీల్

## హాలీవుడ్ స్టైల్‌లో 'హిట్ 3'

నాచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3: ది థర్డ్ కేస్' సినిమా గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రైమ్ థ్రిల్లర్ సినిమా రిలీజైన తొలి రోజు నుంచే సూపర్ టాక్ తెచ్చుకుంది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా, నాని కెరీర్‌లో మరో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచేలా కనిపిస్తోంది. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించగా, మిక్కీ జెమేయర్ సంగీతం సినిమాకు బూస్ట్ ఇచ్చింది. యాక్షన్, సస్పెన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ సినిమా యూత్, ఎన్‌ఆర్‌ఐ ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజ్‌లో మూడో సినిమాగా వచ్చిన 'హిట్ 3' బంపర్ ఓపెనింగ్స్ సాధించింది. పలుచోట్ల బుకింగ్స్ ఆలస్యమైనా, ఇప్పుడు ఫాస్ట్ ఫిల్లింగ్‌తో జోరు చూపిస్తోంది. సినిమాలో నాని పవర్‌ఫుల్ ఆఫీసర్ రోల్, ట్రైలర్‌లో చూపించిన థ్రిల్లింగ్ సీన్స్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. ఈ సినిమా యంగ్ జనరేషన్‌కు కనెక్ట్ అయ్యేలా ఉందని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. సినిమా హైలైట్ ఏం టంటే, దీని హాలీవుడ్ స్టైల్ బ్యాక్‌డ్రాప్. సినిమా విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు హాలీవుడ్ రేంజ్‌లో ఉన్నాయని టాక్ వచ్చింది. ఈ స్టైలిష్ అప్రోచ్ యూత్, ఎన్‌ఆర్‌ఐ ఆడియన్స్‌కు బాగా నచ్చింది. యూఎస్‌లో సినిమా ఓపెనింగ్స్ సూపర్ పాజిటివ్ టాక్‌తో మొదలయ్యాయి. నెక్ట్స్ జనరేషన్ యూత్‌కు సినిమా ఫుల్ కిక్ ఇచ్చిందని సోషల్ మీడియాలో రివ్యూస్ వస్తున్నాయి. నాని ఈ సినిమాతో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేశాడని అంటున్నారు. సినిమాలో నాని నటన, స్టైలిష్ లుక్‌తో అదరగొట్టాడు. హాలీవుడ్ లెవెల్ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు ప్లస్ అయ్యాయి. యాక్షన్ ఎపిసోడ్స్‌లో సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్, క్యామియోలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. యుఎస్‌లో ఈ సినిమా నెక్ట్స్ జనరేషన్ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయింది. ఫస్ట్ డే షోస్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు, సోషల్ మీడియాలో పాజిటివ్ రివ్యూస్ సినిమా సక్సెస్‌ను సూచిస్తున్నాయి. ఈ టాక్ కొనసాగితే, సినిమా వీకెండ్ కలెక్షన్స్ భారీగా ఉంటాయని ట్రేడ్ అంచనా. 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద బంపర్ ఓపెనింగ్స్ సాధించడంతో నాని ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇక ఫ్యామిలీ ఆడియన్స్‌కు ఏ స్థాయిలో రీచ్ అవుతుంది అనేది చూడాలి. కానీ యూత్, మాస్ ఆడియన్స్‌ను రీచ్ చేస్తూ సినిమా కలెక్షన్స్ రాబట్టే అవకాశం ఉంది. సినిమా కంటెంట్ బలంగా ఉండటంతో ఈ లక్ష్యం సాధ్యమేనని నాని టీమ్ ధీమాగా ఉంది. మొత్తంగా, 'హిట్ 3' హాలీవుడ్ స్టైల్‌తో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సృష్టించింది. నాని ట్రెండ్ సెట్టింగ్ పెర్ఫార్మెన్స్, సినిమా స్టైలిష్ మేకింగ్ యూత్, ఎన్‌ఆర్‌ఐలను ఆకట్టుకుంటోంది. యుఎస్‌లో సూపర్ ఓపెనింగ్స్, ఇండియాలో పాజిటివ్ టాక్‌తో సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్ళడం పక్కా అని అంటున్నాడు. మరి ఈ వీకెండ్‌లో సినిమా ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.





# స్థానికం REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## కార్మికులకు అండ ఎర్రజెండా



**ప్రజాపక్షం/అనంతగిరి:** కార్మికులకు అండ ఎర్రజెండా అని సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక అనంతగిరి మండలంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణలు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ, అనుబంధ సంఘాల జెండాలను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని అన్నారు. కేంద్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మికవ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. అంతకు ముందు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



## నర్సరీ మొక్కలు ఫలవర్ధకంగా ఉండాలి

### పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన

**ప్రజాపక్షం/చిట్యాల:** ఉపాధి హామీ పథకంలో భాగంగా పెంచుతున్న నర్సరీ మొక్కలు ఫలవర్ధకంగా ఉండాలని, మొక్కలు రైతులకు, ఇంటి యజమానులకు ఉపయోగపడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి పనులతో పాటు, ఉపాధి హామీ పథకం పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట పొలాలలో పొలం గట్లపై వేసుకునేందుకు వీలుగా, ఇండ్లలో పెరట్లో పెంచుకునే మొక్కలను పంపిణీ చేసే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వేతనం గిట్టుబాటు అయ్యే విధంగా పనులు చేపట్టాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో చేపట్టిన ఉపాధి పనుల పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. పెద్దకాపర్తి గుట్ట మీద కందకం తవ్వే పనులను చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారితో ఆమె ముచ్చటించారు. వేతన వివరాలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఎక్కువ వేతనం వచ్చే విధంగా పనులు ఇవ్వాలని, పనులు గుర్తింపు సమయంలోనే అలాంటి పనులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్‌కుమార్, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, జడ్పీ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, స్థానిక ఎంపిడిఓ జయలక్ష్మి తదితరులున్నారు.

## ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** కొనుగోలు చేసిన తర్వాత ధాన్యాన్ని వెంటనే మిల్లులకి తరలించాలని ఐకెపి సిబ్బందిని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఆదేశించారు. గురువారం ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చివ్వెంల మండలం ఎర్రసూర్యతండా, వట్టిఖమ్మం పహాడ్ కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరబోసిన ధాన్యం తేమశాతం, ప్రతిరోజు పరిశీలించి సకాలంలో ధాన్యాన్ని కాంటావేసి మిల్లులకు తరలించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఇప్పటి వరకు ఎర్రసూర్య తండా నుండి 6798 క్వింటాలు, వట్టి ఖమ్మంపహాడ్ 6960 క్వింటాళ్లు ఇప్పటి వరకు ధాన్యం మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ఎక్కువ మొత్తంలో టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకన్న, సెంటర్ ఇన్‌ఛార్జిలు జ్యోతి, శిరీష, రైతులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఓల్డ్ చౌరస్తా సిమెంట్ రోడ్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి సిసిఎస్ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుబడి వీరిని విచారించగా వీరి ఇద్దరితో పాటు ధర్మాడి దుర్గా ప్రసాద్ కలిసి వన్ టౌన్,టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు నేరాలు చేసినట్లు ఒప్పుకున్నట్లు వారు తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన ధర్మాడి దుర్గా ప్రసాద్ పరారీలో ఉన్నాడని పాసిల సత్యనారాయణ గాడిముగ్గ గ్రామము, తడల రేవు మండలము కాకినాడ,కామడి శ్రీనివాసు 2024 అక్టోబర్ నెలలో ఈ ముగ్గురు దొంగలు కాకినాడ నుండి నల్లగొండ కు రైలులో వచ్చి పట్టణములోని అల్కాపురి కాలనీలో తాళము వేసి ఉన్న పాలం జనార్దన్ రెడ్డి ఇంట్లో తాళము పగులగొట్టి ఇంట్లో ఉన్న 2 బంగాలు చైన్‌లు 1,తులాల బంగారం, నగదు 40 వేలు దొంగిలించుకొని పారిపోయారని తెలిపారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నమ్మదగిన సమాచారముతో నిందితులను పట్టుకున్న సి సిఎ స్ ఇన్స్పెక్టర్ బి. డానియల్ కుమార్. శివ కుమార్, సిబ్బంది విష్ణు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి,జె. గోపాల్ రావు,హెడ్ కానిస్టేబుల్, శివ రామ కృష్ణ, శ్రీకాంత్, అంజద్, గాంధీ లను డిఎస్పి అభినందించారు.

## హామీల అమలుపై దృష్టిపెట్టండి

### మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మాజీ సిఎం కెసిఆర్‌పై చిల్లర మాటలు మాని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని, సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్‌ను విమర్శించి మాట్లాడేవారు బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఓ చెంపపెట్టు అని అన్నారు. కెసిఆర్ నోట రేవంత్‌రెడ్డి మాట రాలేదనే అక్కసుతోనే అక్రమాలకు పాల్పడ్డారని, రాష్ట్రాన్ని దివాళా తీయించారని మాట్లాడటం సరికాదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణపై మాట్లాడే అర్హత ఆయనకు లేదన్నారు. కాంగ్రెస్ అంటే రేవంత్ ఒక్కడేనన్న భ్రమలో ఉన్నాడని, రేవంత్‌కు కాంగ్రెస్‌పార్టీ కన్నా వ్యక్తిగత ప్రచారమే ఎక్కువ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వడం ప్రేమతో కాదని, భయంతోనని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సొంత ఎమ్మెల్యేల పేర్లు కూడా మర్చిపోయారని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఇక ఏమీ గుర్తుంటాయని అన్నారు. ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్సే విలనని వ్యాఖ్యనించారు. ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో 359 మంది ఉద్యమకారులను కాల్చిచంపిన పాపం కాంగ్రెస్‌దేనని అన్నారు.

# కార్మిక చట్టాల జోలికొస్తే ప్రభుత్వాలు పతనం

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితాలతో చెలగాటం : వాడవాడలా మే డే దినోత్సవ వేడుకలలో వక్తలు



**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, కార్మిక చట్టాల జోలికొస్తే ప్రభుత్వాలు పతనం కాక తప్పదని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం 139వ మేడేను ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి జెండా దిమ్మెలను ఆవిష్కరించి గవర్నమెంట్ ఆసుపత్రి నుండి బైకు ర్యాలీ, కార్మిక ర్యాలీ బయలుదేరి రంగా థియేటర్ చౌరస్తా నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈనెల 20న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ లతీఫ్, బత్తిని హనుమంతరావు, పైడిమర్రి వెంకటనారాయణ, పోతురాజు సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, ఏఐటియుసి నాయకులు శ్రీనివాస్, వెంకటరెడ్డి, విద్యాచారి, షేక్ సైదా, కర్ల కాంతారావు, వెంకన్న, నయీంఖాన్, రాజశేఖర్, మాతంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రపంచ కార్మికుల హక్కుల పరిరక్షణే ఐటీయూసీ ధ్యేయమని ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాలను జడ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసేందుకు యత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి జెట్టి ప్రసాద్,ముడుసు పాపారావు,బండి భాస్కర్, పాలడుగు రాజు,బొప్పన రాజు,భానుమత్ సైదులు,పండగ వెంకన్న,జక్కుల మల్లయ్య,బెల్లంకొండ రామ్మూర్తి,చక్రాల వెంకటేశ్వర్లు,వీరేశం, బాలాజీ,పంకజ్,ప్రదీప్,మంగల్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం:** కార్మికులు, ప్రజలు, కర్షకులు, శ్రామికులు అనేక పోరాటాల ద్వారా హక్కులను సాధించుకున్న రోజున మేడేను ఘనంగా జరుపుకున్నారని ఎఐటియుసి యూనియన్ అధ్యక్షులు దాసు బ్రహ్మం అన్నారు. గురువారం మేడే సందర్భంగా సిపిఐ, టిప్పర్ డ్రైవర్స్, హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎఐటియుసి జెండాను ఆవిష్కరించి అనంతరం గ్రామంలో బైకుర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు కారంగుల కొండ, గంజి కుమారస్వామి, లింగస్వామి, నర్సింహరావు, చిత్తలూరి నర్సింహరావు, వీరబాబు, బ్రహ్మయ్య, రాజశేఖర్‌రెడ్డి, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, కంపసాటి వెంకటేశ్వర్లు, నాగరాజు, భాష్యం యాదగిరి, శ్రీను, కొండ, ప్రసాద్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** కార్మికుల పక్షాన నిరంతరం సిపిఐ, దాని అనుబంధ సంఘాలు పోరాడుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. గురువారం మేడే సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో, ఎఐటియుసి, మిల్లర్స్ వర్కర్స్ యూనియన్, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ ల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, జక్కుల చంద్రశేఖర్, గుండగాని శ్రీను, మన్సూర్, దేశగాని శ్రీను, సాలె రవి, మధు, ఉపేందర్‌రెడ్డి, శివనాయక్, భవన నిర్మాణ సంఘం నాయకులు, హమాలీ వర్కర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పెట్టుబడిదారి వ్యవస్థను అంతం చేసి శ్రమదోపిడి నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్న కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ధరించే రోజు మేడే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దూళిపాళ ధనుంజయనాయుడు, సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యరద్శి కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 20న దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు నిర్ణయించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నాయిని మాధవ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు మూడావత్ మంగ్యానాయక్, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆదిరాల శ్రీను, పెయింటింగ్ వర్సర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రపంచ కార్మిక 139వ మేడే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ మిల్లు హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, మార్కెట్,సెంట్రింగ్,ఆటో, చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనులు ఎగరవేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సురిగి చలపతి, మాజీ జడ్పిటిసి గోసుకొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్ ,ఎండి జానీ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు



,చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మే డేను పురస్కరించుకొని గురువారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ,గుండ్రపల్లి ఎక్స్ రోడ్ వద్ద జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య పార్టీ అరుణపతాకాలను ఎగురవేశారు. అనంతరం గుండ్రపల్లి చౌరస్తాలో ఉన్న అమరజీవి,చండూరు మాజీ వైస్ ఎంపిపి మందడి నర్సింహ్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు , మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు , దోటి వెంకన్న, బండమీది వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** ఏఐటియుసి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. గద్వాల పట్టణంలో కార్మికుల అడ్డాల దగ్గర వివిధ సెంట్రల్లలో మేడే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండను ఎగరవేసి చికాగో కార్మికుల త్యాగాలను స్మృతులను గుర్తు చేసుకొని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. ఆంనేయులు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీపీఐ జిల్లా నాయకులు రంగన్న, ఖాసీం, బసన్న ,శ్రీధర్ రావు, నారాయణ, రాజు, బండి నరసింహులు, ధర్మన్న, ప్రభుదాస్, తిమ్మప్ప, భీమన్న, వెంకటేష్ ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మస్తాన్, కర్రెప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ సుందరీమణులకు కట్టుదిట్టమైన భద్రత

**ప్రజాపక్షం/నందికొండ:** మే 10 నుంచి 31 వరకు హైదరాబాదులో జరిగే అంతర్జాతీయ సుందరీమణుల పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటికి సంబంధించి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారని ఇన్స్పెక్టర్ జనరల్ వి సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా ఆయన మంగళవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ తో కలిసి బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12న సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు మూడు గంటలపాటు బుద్ధపూర్ణిమకు సంబంధించి జరిగే కార్యక్రమంలో ఆసియా లోని 30 బౌద్ధ దేశాలకు చెందిన సుందరిమణులు 30 నుంచి 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి బుద్దవనానికి రావడం జరుగుతుందని. ముందు వారు విజయ్ విహార్ కు చేరుకొని అక్కడ నుండి బుద్ధవనం చేరుకుంటారని అక్కడ మహా స్తూపం వద్ద ధ్యానం చేసిన తర్వాత బుద్ధ మంక్స్ తో కలిసి స్పిరిచువల్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తర్వాత జాతకవనం వద్ద చివరి కార్యక్రమంగా డిన్నర్,ఆడియో విజువల్స్ తో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. ఇది గ్లోబల్ ఈవెంట్ కావడం తోపోలీసు శాఖ బృహత్తర బాధ్యతలు తమపై వేసుకుని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ కు 153 కిలోమీటర్ల దూరం ఉందని వారు హైదరాబా



దులో బయలుదేరిన దగ్గర నుంచి నాగార్జునసాగర్ చేరుకుని మళ్లీ తిరిగి హైదరాబాద్ బయలుదేరే వరకు ఎటువంటి అవాంతరాలు అవాంఛనీయ సంఘటనలు,జరగకుండా 1200 నుంచి 1500 మంది పోలీసులతో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, దేవరకొండ ఏసీపి మౌనిక మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజులు పూర్తి కట్టుదిట్టమైన రూట్ బందోబస్తును వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బయట వ్యక్తులకు ఎటువంటి ప్రవేశం లేదని గుర్తింపు పొందిన అధికారులకు మాత్రమే అనుమతి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్సై సంపత్ గౌడ్ ఆర్ ఐ దండు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పార్ధి గ్యాంగ్ నిందితులకు 18 నెలల జైలు

**ప్రజాపక్షం/నల్లగొండ :** వాంటెడ్ క్రిమినల్స్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పార్ధి గ్యాంగ్ నిందితులకు 18 నెలల జైలు విధించడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులకు క్రైమ్ 108,379 ఐపిసి ప్రకారం జెఎఫ్‌సియం కోర్టు 18 నెలల కఠిన కారాగార శిక్ష ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు జరిమానా చెల్లించాలని , జరిమానా చెల్లించని పక్షంలో ఐ పిసి సెక్షన్ 379 అర్ డబ్ల్యూ 34 ప్రకారం శిక్షార్హమైన నేరానికి ఒక నెల పాటు సాధారణ కారాగార జైలు శిక్ష జరిమాన జిల్లా విధించినట్లు తెలిపారు.నిందితులు గత కొన్ని నెలల క్రితం తెలంగాణ రాష్ట్రం లో నల్లగొండజిల్లా లోని చిట్యాల, నార్కెట్ పల్లి, కట్టంగూర్ మండలాలు, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ లలో సంగారెడ్డి జిల్లాలోయ యన్ 65 పై వాహనములు ఆపిలేబే పై పండుకున్న వారిని రాళ్ళతో కొట్టి, వారి వద్ద నుండి బంగారం, డబ్బులు దొంగలించుకుంటూ పట్టుబడి 2024 మే18న కట్టంగుర్ పి ఎస్ పరిధి లో అశోక్ పవార్,మహారాష్ట్ర రాష్ట్రం చెందిన పార్ధి సభ్యులు మరి కొందరు పైన కేసు నమోదు చేసి నిందితుల పైన సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించగా నేడు దోషులుగా నిర్ధారించి శిక్ష విధించడం జరిగిందని తెలిపారు.ఈ పార్ధి గ్యాంగ్ ముఠా మొత్తం కలిసి నల్లగొండ, హైదరాబాద్, సైబరాబాద్ రాచకొండ ఏరియా లలో మొత్తం 32 కేసులలో నేరం అంగీకరించారని.వీరి పైన ఇంకా కొన్ని కేసులలో జైలు శిక్ష విధిస్తున్నట్లు తెలిపారు.

ఈ కేసును త్వరిత గతిన ఛేదించి సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులు నార్కట్ పల్లి సిఐ కె. నాగరాజు, అప్పటి ఎస్ఐ డి సైదాబాబు, చిట్యాల్ పోలీస్ ప్రస్తుత ఎస్ఐ ఎన్ ధర్మ, ఎ ముత్తిలింగం కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ పి నరేందర్, ఎన్.మల్లికార్జులను జిల్లా ఎస్పి అభినందించారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కలెక్టర్

### ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన 5 మందికి సైకిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/యాదాద్రి :** రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 98.09 శాతం సాధించిన ధీరజ్ కుమార్, అదే కళాశాలలో ఇంటర్ సిఈసిలో 91.60 శాతం శ్రేష్ఠ, ఒకేషనల్ కోర్స్ ఎంఎల్‌టిలో 98.80 శాతం సాధించిన నందిని, వలిగొండ ఎస్‌వి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసిలో 96.59 శాతం సాధించిన గంజి సరస్వతి, యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ హెచ్‌ఈసిలో 93.40 శాతం సాధించిన అభిలాషలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు వారి తల్లిదండ్రులతో సహా శాలువాలు కప్పి మెమెంటోలను అందించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాల కళాశాల ప్రిన్సిపల్స్‌తో జిల్లా కలెక్టర్ హనుమంతరావు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ఎస్సీ షెడ్యూల్ కులాల శాఖ అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి తనిఖీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లు అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా 8 మంది డాక్టర్లు గైర్హాజరైనట్లు గుర్తించారు. ముందస్తు సమాచారం లేకుండా ఆసుపత్రిలో డాక్టర్లు దుమ్మా కొట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పేషెంట్ వార్డుకు వెళ్లి రోగులతో మాట్లాడి మౌలిక వసతులు, వైద్య సేవలపై ఆరా తీశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందచేస్తానన్నారు. ఆసుపత్రిలోని వివిధ అంశాలపై సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ చర్చించారు.

# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్



## 'జడ్చర్ల' ఎస్ఎస్‌సి టాపర్-2 అనన్యకు కలెక్టర్ సన్మానం



ప్రజాపక్షం/జడ్చర్ల:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ బాదేపల్లి విద్యార్థిని అనన్య మండల స్థాయిలో 563 మార్కులతో మండల స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించినందుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తమ కార్యాలయంలో సన్మానించారు. భవిష్యత్తులో అనుకున్నటువంటి లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడి చదవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. పాఠశాలలో 500కు పైగా మార్కులు తెచ్చుకున్న 16 మంది విద్యార్థులను కూడా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు ఎమ్.చంద్రకళ, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ప్రజాపక్షం/ఊర్కొండ : నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపికచేయు ప్రక్రియలోభాగంగా జగబోయినపల్లి, రాచాలపల్లి, బొమ్మరాసిపల్లి, ముచర్లపల్లి, గుండ్లగుంటపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల జనాభా ప్రాతిపదికన గుర్తించడం జరిగింది. ఈగ్రామాల్లో ఎంపిఓ లక్ష్మణ్, మహేందర్, ఏఈపిఇఆర్ , ఇందిర, కుమారి, సాయిరూప, హరికృష్ణ, శ్రీనివాసులు, బాలస్వామి, మహేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆయాగ్రామాల ఇందిరమ్మ కమిటిసభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ పుష్పలతకు సన్మానం



ప్రజాపక్షం/ జడ్చర్ల : డాక్టర్॥ బూర్గుల రామకృష్ణా రావు కళాశాలలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న వి. పుష్పలత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "ఉమ్మడి పాలమూరు జిల్లా దళిత సాహిత్యం జీన చిత్రణ" అనే అంశం పై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం ఆధ్వర్యంలో పిహెచ్. డి. పూర్తిచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్॥ సుకన్య , వైస్ ప్రిన్సిపాల్ నర్మద, కళాశాల బృందం పుష్పలతను అభినందించారు. జడ్చర్లలో జన్మించి జడ్పిహెచ్ఎస్ జడ్చర్ల అందు పాఠశాల విద్యను, బూర్గుల రామకృష్ణా రావు డిగ్రీ కళాశాలలో డిగ్రీని పూర్తి చేశారు. 2002 డిఎస్‌సిలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా, 2012 లో జూనియర్ లెక్చరర్ గా, 2016 నుండి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తూ, 2024 నుండి బూర్గుల రామకృష్ణా రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ ఇదే కళాశాలలో చదివి ఇక్కడే అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నందుకు, డాక్టరేట్ పట్టాను ఇదే కళాశాలలో ఉన్నప్పుడు రావడం పట్ల ప్రిన్సిపాల్ సంతోష్ వ్యక్తం చేశారు. అధ్యాపకులు శ్రీనివాసులు, సులేమాన్, రాఘవేంద్ర రెడ్డి, సతీష్ రెడ్డి, నర్సింలు, వెంకటయ్య, సురయ , జబీన్, ప్రవీణ్ కుమార్, మాధురి, సదా శివయ్య, నరసింహ రావు మొదలగువారు సన్మానించి అభినందనలు తెలిపారు.

## కులగణనపై నిర్ణయం చరిత్రాత్మకం

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి: భారతదేశ సామాజిక న్యాయాన్ని, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పేర్కొన్నారు.గురువారం మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకుల గణన సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలను గుర్తించేందుకు, వారికి అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు మార్గదర్శకంగా నిలుస్తుంది. అభివృద్ధి అనేది కేవలం ఆర్థికంగా కాక, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైంది. అని తెలిపారు. శాంతికుమార్ మాట్లాడుతూ 1881 నుండి 1931 వరకు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతి జనగణనలో కుల గణన నిర్వహించి సమాజ నిర్మాణాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేసిందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మాకుల బాలరాజు మాజీ కౌన్సిలర్ చెన్న వీరయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబి రాజు, నాగరాజు, పిల్లి సూర్యనారాయణ, కౌకుంట్ల ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్, మంగలి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు పత్రం ఇవ్వాలి

### మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ప్రతినిధి: వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోలు సంబంధించి ఆన్లైన్ ప్రోక్యుర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం(ఓపీఎమ్ఎస్) లో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అప్పాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. సరైన తేమ శాతం, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు పంపించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుకు కొనుగోలు వివరాలతో కూడిన కొనుగోలు పత్రం అందచేయాలని అన్నారు. కొనుగోలు తర్వాత మిల్లుకపంపే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రం లో రైతులతో మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లు కు రవాణా చేయుటకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా సహకార అధికారి శంకరా చారి, సహకార అడిట్ అధికారి టైటస్ పాల్. మహబూబ్‌నగర్ రూరల్ తహశీల్దార్ సుందరా చారి ఉన్నారు.

## ముమ్మరంగా 'భూభారతి' దరఖాస్తుల పరిశీలన

### నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రజాపక్షం/నారాయణపేట: భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జిల్లాలోని మద్దూరు మండలంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ను త్వరగా పూర్తి చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. భూ భారతి పైలెట్రా వెన్యూ ప్రాజెక్టు మద్దూరు మండలంలోని గ్రామాలలో సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనపైఆరాదీశారు. కోస్గి, మద్దూరు మండలాల తహసిల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ అధికారుల బృందాన్ని సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు వచ్చాయని ప్రశ్నిం చారు. మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. సదస్సులలో వచ్చిన విరాసత్, హద్దుల సమస్యలు, అసైన్డ్, పేరు మార్పిడి, అన్నదమ్ముల భాగ పరిష్కారం లాంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అధికారుల బృందం కొత్త చట్టం ద్వారా తీసు కోవాల్సిన చర్యలపై కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసిల్దార్ అనిల్ కుమార్, డిటీ వాసు దేవరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో రైతుఖాతాలో డబ్బులు

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి



ప్రజాపక్షం/బిజినేపల్లి : ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్మడంద్వారా సకాలంలో రైతుఖాతాలో డబ్బులు పడతాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక సహకారసంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలు పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ఐకెపి, పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలకు విక్రయించినట్లయితే మద్దతుధరతోపాటు క్వింటాల్‌కు అదనంగాబోనస్ రూ.500 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. దళారులకు విక్రయిస్తే తూకాల్లో, చెల్లింపుల్లో మోసపోవద్దని అన్నారు. వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తే సకాలంలో నగదుచెల్లించకపోవడంతో పాటు తూకాల్లో మోసంచేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి, పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి ప్రభుత్వం ఇచ్చే లబ్ధిపొందాలని సూచించారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్‌బాలరాజుగౌడ్ మాట్లాడుతూ దళారులకు ధాన్యాన్ని అమ్మితే సకాలంలో డబ్బులు ఇవ్వకుండా మోసంచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన పిఏసిఎస్, ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని కోరారు. ఏవో నీతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, పిఏసిఎస్ డైరెక్టర్ నవీన్‌రెడ్డి, మాజీసర్పంచ్ ఆవంతిశంకర్ పాల్గొన్నారు.

# పనులే ప్రామాణికంగా ముందుకు సాగండి

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం



ప్రజాపక్షం/హైదరాబాద్:ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా షానవాజ్ ఖాసిం నాంపల్లిలోని ఆభ్కారీ భవన్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. అబ్కారీ భవన్కు తొలిసారిగా డైరెక్టర్‌గా వచ్చిన షానవాజ్ ఖాసిం కు ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి జాయింట్ కమిషనర్ కెఎబి శాస్త్రీ, నాలుగురు ఎస్‌టిఎఫ్ టీమ్లు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆయన మాట్లాడుతూ..పనులే ప్రామాణికంగా ముందుకు సాగాలని పిలునునిచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పని తీరు.. ప్రజలకు ప్రామాణికంగా షానవాజ్ ఖాసిం అన్నారు. తెలంగాణను 'డ్రగ్ ఫ్రీ' రాష్ట్రంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రాపిక్ పదార్థాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైవ్ కొనసాగించాలన్నారు. శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అనుసరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. శిక్షా రేటును పెంచి, నేరస్థులలో భయాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా స్వేదనం చేసిన మద్యం (గుడుంబా) నేరాలు రాష్ట్రంలోని కొన్ని చోట్ల కొనసాగుతున్నాయని, వాటిని నిర్మూలించడంపై దృష్టి పెట్టాలన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) ప్రభుత్వ ఆదాయాన్ని ప్రత్యక్షంగా గండి కొడుతుందిని, కొన్నిసార్లు ఇలాంటి మద్యం ప్రజారోగ్య సమస్యలకు కూడా దారి తీయవచ్చు అన్నారు.ఎన్‌డిపిఎల్‌ను పూర్తిగా నిరోధించాలన్నారు. కల్లును కల్తీ చేయుటకు ఉపయోగించే ముడి కల్తీ పదార్థాల వినియోగాన్ని ఉక్కుపాదంతో అణచి వేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న టోల్ ఫ్రీ నంబర్ (18004252523) తో పాటు, ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి ఆటోమేటెడ్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, ఫిర్యాదులను ప్రతిరోజూ వ్యక్తిగతంగా సమీక్షించడం జరుగుతుందన్నారు.

## 30 పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాపక్షం/ నారాయణపేట: ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు అధికారులు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు , ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారి పై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన అదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## 'ఆర్‌టిఐ కమిషనర్ల లిస్టును పునఃపరిశీలించాలి'

ప్రజాపక్షం / ఖైరతాబాద్ : రాష్ట్ర సమాచార కమిషనర్ల ఎంపిక లిస్టును పునఃపరిశీలించి, అందులో రాజకీయ నేపథ్యం ఉన్న వారిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం – 2005 (సమాచార హక్కు సాధన స్రవంతి) రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవులపల్లి కార్తీక్ రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా పూర్తిస్థాయిలో లేని సెలెక్షన్ కమిటీ అనర్హులను ఆర్‌టిఐ కమిషనర్లుగా ఈ నెల 5న నియమించిందని తెలిపారు.


# ఆనాటి పోరాటాల ఫలితమే నేటి మేడే ఉత్సవాలు



ప్రజాపక్షం/జడ్చర్ల: మున్సిపాలిటీలలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు కార్మికులు ఎంతగానో శ్రమిస్తారని, వారి శ్రమతోనే ప్రజలందరికి ఆనందం, ఆరోగ్యం సమకూరుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుద్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఆయన కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఎయంసి చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పల, మున్సిపల్ కమిషనర్, ఎయంసి వైస్‌చైర్మన్ రాజుగౌడ్, కౌన్సిలర్లు , ఎయంసి డైరెక్టర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు,మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ : స్థానిక మున్సిపాలిటీ నుండి అంబేద్కర్ చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపాలిటీ దగ్గర ఉన్న టియుసిఐ జెండాను టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్ ఆవిష్కరించారు. టియుసిఐ జిల్లా అధ్యక్షులు యస్. కిరణ్, టియుసిఐ జిల్లా కోశాధికారి కొలిమి రాములు మాట్లాడారు.ఆశన్న, నరసింహ, సుజాత పాల్గొన్నారు.



నారాయణపేట్ : ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీల దగ్గర ఆ గ్రామం సీనియర్ మెట్ ఆర్. నర్సిములు సెల్రబేషన్‌జరుపుకున్నరు. ఉపాధి కూలీలు మట్లాడుతూ మాకు రోజుకు వేతనం 600 రూ చేస్తే బాగుటుంది. ప్రభుత్వానికి విన్నవించారు. సీనియర్ మెట్ ఆర్. నర్సిములు, కూలీలు పాల్గొన్నారు.



కల్వకుర్తి : మేడేస్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదామని కల్వకుర్తి నియోజకవర్గ సిపిఐ ఇంచార్జీ పరుషరాములు అన్నారు. పట్టణంలోని మహబూబ్‌నగర్‌చౌరస్తాలో సిపిఐజెండాను పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పులిజాల పరుషరాములు ఆవిష్కరించారు. సిపిఐ తాలుకా నాయకులు గడ్డం శ్రీనివాసులు, నేరటిరాజు, బీసమైబు, శివుడు, పోలేప్రశాంత్, నర్సింహ్మ, మోహన్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ఆనాటి పోరాట ఫలితమే ఈనాడుమేడే ఉత్సవాలు అని సిపిఐరాష్ట్రసమితి



సభ్యులు వార్లవెంకటయ్య అన్నారు. గురువారం తాడూరు మండలకేంద్రంలో ఎఐటియూసి మండలసమితి ఆధ్వర్యంలోమేడే జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడారు. ఈనెల 2న జరిగే భారతజాతీయ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐమండల కార్యదర్శి కుతుబుద్దీన్, సిపిఐమండల సహాయ కార్యదర్శి వెంకటస్వామి,తాడూరు ఏఐటియూసి గ్రామ నాయకులు గొర్లసత్యం, బాలరాజు, ఎల్లయ్య, పెద్దకుర్మయ్య, కురుమూర్తి పాల్గొన్నారు.


మహబూబ్ నగర్ ప్రతినిధి: కార్మికుల సంక్షేమం తెలంగాణ ప్రగతి ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తుందని మహబూబ్ నగర్ మున్సిపల్



సిట్టింగ్ చైర్ పర్సన్ ఆనంద్ గౌడ్ అన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మెడికల్‌కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో గురువారం మమబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో వైద్య ఉద్యోగులు, పారి



శుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ఎర్రచీరలు,ఎర్రచొక్కాలు,రెడ్ క్యాప్స్ ధరించి ఏఐటీయూసీ ఎర్రజెండాలు చేబోని డప్పు దరువులతో మహిళా కార్మికుల కోలాట నృత్యాలతో ఆటపాటలతో ఎర్ర దండై కథం తొక్కారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ డప్పు కొట్టి కార్మికుల మహాప్రదర్శన ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రముఖ సామాజిక గాయని శ్యామల పాడిన మేడే ఆటపాటలు కార్మికుల నృత్యాలతో మేడే సంబరాలు దద్దరిల్లాయి. అనంతరం తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్॥ సంపత్ కుమార్ సింగ్ ప్రారంభించారు.ఆనంద్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి మాట్లాడారు.తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు కోటేశ్వర్ రెడ్డి, బ్రాంచ్ అధ్యక్షులు వెంకటేష్, కిషోర్, భాస్కర్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, కామేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌బ్రాంచ్ నేతలు బి. చెన్నయ్య , జే.నరసింహ,దేవానంద్,బాలకోటి,అంజి, మన్యం, యాదయ్య, నరేష్, రామకృష్ణ, యాదగిరి, ప్రకాష్, శంకర్, అంజిలయ్య, లోకేష్, తిరుపతి, ఖాదర్, సతీష్,నాగరాజు, పాండునాయక్, పద్మ, సత్యమ్మ, వరలక్ష్మి చ ఇందిరా, లక్ష్మి, శ్రావణి, నాగమ్మ, లక్ష్మమ్మ, అరుణ, నాగమణి, సవిత, శిరీష్, నాగమ్మ, లక్ష్మి , మల్లమ్మ, ఎల్లమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ ప్రతినిధి: కార్మికుల జీవితాలకు గొడ్డలి పెట్టులా మారిన నాలుగు లేబర్ కోర్టులపై కార్మికులు రాజులేని పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పిలుపునిచ్చారు. గురువారం 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ కార్మికుల ర్యాలీ నిర్వహించి ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గాయని శ్యామల, మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు సాయి ప్రకాష్, విజయం మోహన్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్చ తిరుపతి, రవికుమార్, లక్ష్మమ్మ బాలమణి కిష్టమ్మసువర్ణలక్ష్మి మాధవి, హభూదేవి అంజమ్మ, బుజ్జమ్మ, యాదమ్మ, సత్యమ్మ, భగ్యలక్ష్మి , సావిత్రమ్మ మంజుల నరసమ్మ బాల్ కోటి, చెన్నయ్య, అంజి, యాదయ్య, నరసింహ, రంగన్న, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : నల్లమలలో మేడే దినోత్సవం ఘనంగానిర్వహించారు.అమ్రాబాద్,పదర, వంకేశ్వరం, అచ్చంపేట, ఉప్పునుంతల, లింగాల తదితరప్రాంతాలలో ఎఐటియూసి ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. అమ్రాబాద్‌లో చంద్రయ్య, వంకేశ్వరంలో గోపాల్, పదరలో ప్రేమ్‌కుమార్ ఆవిష్కరించారు. లింగాల మండలం అంబటిపల్లిలో ప్రముఖ సాంఘికవాది ప్రొఫెసర్ ఖాసీంతండ్రి ఉస్సేన్ జెండావిష్కరణ చేశారు. అచ్చంపేటసిపిఐ నియోజకర్గపు కార్యదర్శి గోపాల్ జెండావిష్కరణ చేశారు.




బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో అంతర్జాతీయ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సిఐటియు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలోగ్రామపెద్దలు గోవిందు, నాగరాజు, శేఖర్,మల్లేష్, శ్రీశైలం, సాయిమోహన్‌కృష్ణ, రామేశ్వరమ్మ, అంగన్‌వాడి టీచర్లు రజియాబేగం,విజయలక్ష్మి , శశికళ, ప్రభావతమ్మ,పద్మ, మహబూబ్ అమీర్ పాల్గొన్నారు.

వెల్దండ : మండలకేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను వెల్దండ సెక్షన్‌లీడర్ బంగారి అధ్యక్షతన నిర్వహించారు. వెల్దండ మండలకేంద్రంలో యూనియన్ కార్మికులు భారీ ర్యాలీ తీశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా ముఖ్యఅతిథిగా 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు



రాంచందర్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, సబ్‌డివిజన్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, వెల్దండ సెక్షన్ కార్మికులు విక్రమ్‌రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య, శ్రీను, సాంబశివుడు, మాధవులు, లక్ష్మణ్, వెంకటపతి, రవీందర్, సాంబశివుడు, మల్లేష్, యాదగిరి, నాగేష్, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, అంజయ్య ఉన్నారు.

వీపనగండ్ల: సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల , గోపాల్ దిన్నే గ్రామాలలో మేడే సందర్భంగా సిపిఎం జెండాలను మండల కార్యదర్శి డి. బాల్‌రెడ్డి , సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య ఎగరవేయడం జరిగింది.



పాన్‌గల్ లో ....

కార్మిక చట్టాలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని కాపాడుకునేందుకు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు , సిపిఐ నేత శ్రీరాం పిలుపునిచ్చారు. పాన్‌గల్ మండలం కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, వెంగలాయిపల్లిలలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. మండల కార్యదర్శి పెంటయ్య, మండల నాయకులు భీష్మచారి, నాగమ్మ, దేవమ్మ, కురుమయ్య, శంకరమ్మ, బాలస్వామి, బాలయ్య, కురుమయ్య, నర్సింహ, శివరాములు, ఆజయ్ , రామచంద్రయ్య, రాజు, రాములుతో బాటు జిల్లా నాయకులు గోవిందమ్మ, రాజు, పద్మ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో .....

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను సన్మానించారు. కమిషనర్ , కార్యాలయసిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ , మాజీ కౌన్సిలర్లు, లైట్, హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# ‘మేడే’ స్ఫూర్తితో పోరాటాలు

**ప్రపంచ కార్మిక దినోత్సవంలో కార్మిక నాయకుల పిలుపు**
**ఘనంగా మేడే ఉత్సవాలు**
**వాడవాడలా ఎగిరిన ఎర్రజెండా**



ఖమ్మం..

**ప్రజాపక్షం/ఖమ్మం :** మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కామంచికల్‌లో మేడేను పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం సిపిఐ, ఎఐటియుసి కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మేడే సభలో హేమంత రావు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మిక హక్కుల సాధన జరిగిందని హేమంతరావు తెలిపారు. కాశెం మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉసికల రవి, సీతారాములు, బొప్పి గాంధీ, షాహీన్, నర్సింహారావు, వేములపల్లి రాధాకృష్ణ, నువ్వుల మోహన్‌రావు, మీరా, దాసరి అశోక్, సురేష్, శారద, బొప్పి నాగేశ్వరరావు, గుండ్ల భరత్, శంకర్ పాల్గొన్నారు.

**చర్లపల్లి :** కార్మికులకు వేతనం రూ.20 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల వివిఎస్ బోస్ అన్నారు. మేడేను పురస్కరించుకుని చర్లపల్లి పారిశ్రామికవాడలోని హెచ్‌పి గ్యాస్,ఇండియన్ గ్యాస్ లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులను,పెద్ద చర్లపల్లి చౌరస్తాలో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్శనం కృష్ణ, ఎల్ నవీన్, కె రాము, విఠల్, పోచ్చయ్య గౌడ్, కరుణాకర్‌రెడ్డి, శివరాములు, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, తూర్పాటి యాదగిరి పాల్గొన్నారు.

**మంచిర్యాల :** కార్మికవర్గాన్ని బానిసలుగా చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం గా పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎఐటియుసి జెండాను మేకల దాసు, సిపిఐ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, మిట్టపల్లి శ్రీనివాస్, తిరుమల, అరుణ, అటుకాపురం రాయమల్లు, మధు, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్:** మేడే కార్మికుల శ్రమకు చరిత్రగా నిలుస్తుందని సిపిఐ రాష్ట కార్యదర్శి వర్గసభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మ అన్నారు. జిల్లాకేంద్రంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శివశంకర్, ఆనంద్‌జి, వార్ల వెంకటయ్య, మర్యాద వెంకటయ్య, బిజ్జ శ్రీనివాస్, బండి లక్ష్మిపతి, శ్రీను, గోపిచారి, కొత్తరామస్వామి, వెంకటస్వామి, శివకృష్ణ, బాలపీరు, లక్ష్మయ్య, సర్దార్, భీమయ్య పాల్గొన్నారు.

**జగిత్యాల :** కార్మికులకు మెరుగైన జీవనం సాగాలంటే కనీస వేతనం అమలు కావాలని ఎఐటియుసి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం అన్నారు. మేడే సందర్భంగా జగిత్యాల జిల్లా బీట్ బజార్ ఎఐటియుసి కార్యాలయంలో జగిత్యాల టౌన్ ఇంచార్జి వెన్న మహేష్‌తో కలిసి కార్మిక జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎన్నం రాజగంగు, ముసిపట్ల లక్ష్మీ నారాయణ, అంకం అనసూర్య, గుడిసెల రాధా, సత్తెక్క, పొన్నం రాజమల్లయ్య, మాడిశెట్టి కిరణ్, అల్తాఫ్, వెంకట్, రజాక్, చందు, సాజిత్, మోయిజ్, నారాయణ, అప్సర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**శంకరపట్నం :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సంధర్భంగా కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని సిపిఐ కార్యాలయంలో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్క్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రేగుల కుమార్, ఉపాధ్యక్షులు కన్నం సదానందం, మేకల పరమేష్, మూర్తుల శ్రీనివాస్, బొజ్జ కొమురయ్య, కన్నయ్య, బొజ్జ ఐలయ్య, ఆరెపల్లి తిరుపతి పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** మేడే సంబురాలు ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కార్మికులు, సిపిఐ శ్రేణులు ర్యాలీ లో పాల్గొన్నారు. సిపిఐ జిల్లాకార్యాలయం వద్ద కార్మిక జండాను జిల్లా కార్యిదర్శి బి.విజయసారధి ఎగురవేశారు. ఈ సందర్భంగా పెరుగు కుమార్, రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగిన సభలో విజయసారధి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి.అజయ్‌సారథిరెడ్డి, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి , కట్లోజు పాండురంగాచారి, వీరవెల్లి రవి, ఎండి ఫాతిమా, వెలుగు శ్రావణ్, మంద శంకర్,ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, కొండమీది రవి, రాము, వంకాయలపాటి చిరంజీవి, ఎండి మహమూద్, రాము, దస్తగిరి, ఫాతిమా, కిషన్ తోట రాజకుమారి, చీర లక్ష్మి నరసమ్మ, మాలోతు రవీందర్ పాల్గొన్నారు.

**నిర్మల్/అదిలాబాద్ :** మేడే సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి కార్మిక జండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి అరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంట రాములు డిహెచ్పిఎల్ జిల్లా అధ్యక్షుడు కమలే రందాస్, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు కండెల గణేష్, పెద్ద నరసింహులు, తాజుద్దీన్, దత్తు, ఆశన్న పాల్గొన్నారు.

**నల్లగొండ :** మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం పోరాటాలుచేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా నల్లగొండలో పలు సెంటర్లలో ఎఐటియుసి జెండాలు ఎగురవేసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డిఇఒ కార్యాలయం వద్ద జరిగిన జెండా ఆవిష్కరన అనంతరం జరిగిన సభలో దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ మే 20 సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేవిఎస్ రెడ్డి పాణెం వెంకటరావు, కోశాధికారి దోనకొండ వెంకన్న, డివిజన్ కార్యదర్శి విశ్వనాధులు లెనిన్, గుండె రవి, కార్యదర్శి రెవల్లి యాదయ్య, ఎండీ జానీ,, జినరేందర్, నరసింహ, వెంకన్న యాదయ్య, యూసుఫ్, రాజు, వెంకటయ్య మల్లయ్య, జానయ్యా వెంకటయ్య, నందం పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి :** మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లను రద్దుకు పోరాడాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య అన్నారు. నగరంలోని ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా జెండాలను ఆవిష్కరించుకుని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి ఎఐటియుసి కార్యాలయం రైల్వేస్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకలు భూమయ్య, నర్సింగరావు, చక్రపాణి, హన్మాండ్లు, రాధాకుమార్, స్వరూప, స్వప్న, సాయన్న, పరశురాం, దేవేందర్, మోహన్, గంగాధర్, ఇమ్రాన్‌అలీ, ఫిరోజ్, సురేష్ కార్మికులు పాల్గొన్నారు.

**వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవనంలో మేడే ను పురస్కరించుకొని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కార్మిక జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, రూరల్ మండలం కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, ఎల్ల దేవరాజు, మున్సిపల్ నాయకులు పందుల మల్లేశం, నర్సయ్య, కె.వి.అనసూయ, పెంట గట్టవ్వ, పెంట భూమవ్వ, వాల్మీకి ఊర్మిల, సైకిల్ పుష్పలత, పెంట రాజవ్వ, పెంట నరేష్, పెంట మల్లేషం పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** పోరాడితే పోయేదేమి లేదు, బానిస సంకెళ్లు తప్పా అని ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు బోయిని ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి శంకరప పాల్గొన్నారు.

**అనంతగిరి :** కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలు చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు అన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో ఎఐటియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ, డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి సైదా, పోలంపల్లి రాఘవులు, ఎస్‌కె బాబు, భూక్య కోటేశ్వరరావు, గుగులోతు శ్రీనివాస్, నాగులు, సుధాకర్, రాంబాబు, సైదా, నాగేశ్వరరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్షం భవనంలో మేడే కార్మిక దినోత్సవాన్ని దంతాల రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ జెండాను బెజవాడ వెంకటేశ్వర్లు, ఎఐటియుసి జెండాను చామల అశోక్‌కుమార్ ఎగురవేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, పున్నం రమేష్, నరేష్, నాగరాజు, ఏసు, వెంకటేశ్వర్లు, దేశగాని హేమలత, హరి, ఎండి పాషా పాల్గొన్నారు.

**వికారాబాద్ :** మేడే సందర్భంగా ఎఐ టియుసి ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపల్ కా ర్యాలయం ఎదుట, పెన్నా సిమెంటు ఫ్యాక్టరీ వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ కార్మిక జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రవీందర్, పాండు, గోపాల్‌రెడ్డి, అజయ్ రామ్, రాజేందర్, విజయ్, మొత్తప్ప, కార్మికులు గోపాల్, నర్సింలు అశోక్, వంశికృష్ణ, జంగయ్య, దాస్తప్ప, ఇస్మాయిల్, లక్ష్మణ్, రాజు తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం :** మేడే కార్మికుల హక్కుల గుర్తింపునకు చిహ్నమని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ అన్నారు. అమరజీవి పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సుర్వి నరసింహ, ముత్యాల అంజయ్య, తోకల రామ్‌రెడ్డి, దుబ్బాక సంజీవ, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, వీరమల్ల యాదయ్య, మొగుదాల సత్తయ్య, ఎస్‌నరేష్, గడ్డం యాదయ్య, పల్లె సీతారాంరెడ్డి, కొప్పు సుధాకర్ పాల్గొన్నారు.

**జనగామ :** జిల్లా కేంద్రంలో మేడే ఉత్సవాలను ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. మోటె శ్రీశైలం, గుండెల్లి రాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాజారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, చామకూర యాకూబ్, శ్రీశైలం, నగేష్, రాజు, యాకయ్య, ఐలయ్య, వీరస్వామి, సిద్దులు, తిరుమలేష్ పాల్గొన్నారు.

**పెద్దపల్లి :** హక్కులు సాధించుకోవాలంటే పోరాటాలు తప్పనిసరి అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. జిల్లా కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, డిటి రావు, మల్లేష్, రవి, రామ్ చందర్, లెనిన్, కార్మికులు పాల్గొన్నారు.



మహబూబాబాద్



మేడ్చల్ జిల్లా వల్లపల్లి...



జనగాం...



సూర్యాపేట...



పెద్దపల్లి...



వికారాబాద్..




మంచిర్యాల...



యాదాద్రి..



వేములవాడ...



మునగాల...



నల్లగొండ...



నిజామాబాద్...



జగిత్యాల...



నాగర్‌కర్నూల్..



సంగారెడ్డి..



కరీంనగర్..



నిర్మల్...

## భూభారతి చట్టం అమలు

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో భూసమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గతనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏ మాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందు కోసం మండల స్థాయిలో తహసీల్దార్,డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండుబృందాలను ఏర్పాటు చేసింది. భూభారతి చట్టం రైతులకు అర్ధమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకుని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తి చేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు వివిధ మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఒక ప్రత్యేక ఫార్మాట్‌లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకుగాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యా యి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూసమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28జిల్లాల్లో జిల్లాకు ఒకమండలాన్ని పైలట్‌గా తీసుకుని 28 మండలాల్లో పూర్తి స్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**మార్పునకు నాంది : మంత్రి పొంగులేటి**

తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పునకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం. ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం. చట్టం తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.









Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com